సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 16 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 26
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం ద్వాదశి తె.5.09 వరకు, హస్త తె.3.34, వర్జ్యం ఉ.10.58 నుంచి 12.40 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.54 నుంచి 4.40 వరకు

## గత ఆరు దశాబ్దాల పాటు
# గాలిలో గిరిజనం

- దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ వారిని పట్టించుకోలే
- ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి
- కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం
- దేశ ప్రథమ పౌరురాలు నుంచి కేంద్ర మంత్రులు, గవర్నర్లుగా ఆదివాసీలే
- గిరిపుత్రుల మెరుగైన జీవనానికి ఎన్‌డిఏ సర్కారు ఎంతో చేస్తోంది
- జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకల్లో పాల్గొన్న మోడీ




వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు. 'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం.

## శ్రీ సిటీకి 6 వేల
# ఎకరాలు భూములిస్తాం

### అభివృద్ధికి మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- రాయలసీమలో కియా కార్లు, స్పేస్, డ్రోన్ సిటీలు... ఇప్పుడు రేమాండ్స్
- రేమాండ్ ప్రాజెక్టులకు శంకుస్థాపన, శ్రీసిటీలో కంపెనీల ప్రారంభోత్సవ సదస్సులో ముఖ్యమంత్రి
- రూ.1201 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసే రేమాండ్ ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన
- శ్రీసిటీలో 5 కంపెనీలను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- శ్రీసిటీలో ఏర్పాటు చేసే 12 కంపెనీలతో సీఎం సమక్షంలో ఎంఓయూలు కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం




శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అలాగే శ్రీసిటీని అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజైన శనివారం నాడు ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భాగస్వామ్య సదస్సు నుంచి రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అలాగే శ్రీసిటీలోని ఏర్పాటైన 5 కంపెనీలను ప్రారంభించారు. దీంతోపాటే... శ్రీసిటీలో కంపెనీలను ఏర్పాటు చేసేందుకు వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకునే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."భారత దేశంలో అత్యుత్తమ పారిశ్రామిక టౌన్ షిప్ శ్రీసిటి. శ్రీసిటి నుంచే డైకెన్, ఇసుజూ, క్యాడ్బరీ లాంటి ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. వివిధ దేశాలకు చెందిన పరిశ్రమలు ఈ శ్రీసిటీ పారిశ్రామిక టౌన్ షిప్ కు రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు చెందిన హెల్త్ కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ డివైసెస్ కంపెనీలకు రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులిచ్చాం.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బీజేపీది రిగ్గింగ్
# విజయం




### ఎన్‌డీఏ విజయంపై ఇండియా కూటమి నేతల రియాక్షన్

బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ కూటమి డబుల్ సెంచరీతో తిరుగులేని విజయాన్ని సాధించింది. 202 సీట్లు తన ఖాతాలో వేసుకోగా మహాగఠ్?బంధన్ 35 స్థానాలకే పరిమితం అయ్యింది. ఈ ఫలితాలపై ఇండియా కూటమి సభ్యులు స్పందించారు. ఘోర ఓటమి తర్వాత రాష్ట్రీయ జనతా దళ్(ఆర్‌జేడీ) తొలిసారి స్పందించింది. ఎన్నికల్లో రిగ్గింగ్ అని ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు.

## విశాఖ భాగస్వామ్య
# సదస్సులో అమరావతి

- సస్టైనబుల్ సిటీస్ - ఫ్రం విజన్ టు ఇన్వెస్ట్‌మెంట్స్ అంశంపై మంత్రి ప్రసంగం
- దేశ విదేశాల నుంచి హాజరైన పెట్టుబడిదారులకు అమరావతి విశేషాల విశ్లేషణ
- అమరావతి ద్వారా రాజధాని నిర్మాణం మాత్రమే కాదు
- భవిష్యత్తు తరాలకు స్థిరమైన వారసత్వాన్ని నిర్మిస్తున్నామన్న మంత్రి




అమరావతి రాజధానిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ సిటీగా నిర్మిస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అమరావతి నిర్మా ణం ద్వారా భవిష్యత్తు తరాలకు స్థిరమైన రాజ ధానిని అందిస్తున్నామన్నారు. విశాఖలో జరుగు తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్లీనరీ సెషన్‌లో స్థిరమైన నగరాలు - ఫ్రం విజన్ టు ఇన్వెస్ట్మెంట్స్ అనే అంశంపై మంత్రి నారాయణ ప్రసంగించారు...అమరావతి ప్రజా రాజధానిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను దేశవిదేశాల పారిశ్రామికవేత్తలకు మంత్రి నారాయణ వివరించారు...అటు అమరావతిపై నిపుణులతో పాటు పెట్టుబడిదారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## ప్లానెట్ కిల్లర్స్
# బాగుంది

- సమాజ ద్రోహులు వారంతా
- వారిపై చర్యలు తప్పకుండా ఉంటాయి
- శేషాచల అడవుల నాశనం గురించి కూలంకషంగా వివరించారు
- డిప్యూటీ సీఎం పవన్ కాల్యాణ్




జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్లానెట్ కిల్లర్స్ డాక్యుమెంటరీపై ప్రశంసలు కురిపించారు. అడవిలో జరుగుతున్న దురాగతాలను ఈ డాక్యుమెంటరీ సమగ్రంగా వివరించిందని పేర్కొన్నారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్లానెట్ కిల్లర్స్ డాక్యుమెంటరీపై ప్రశంసలు కురిపి ంచారు. అడవిలో జరుగుతున్న దురాగతాలను ఈ డాక్యుమెంటరీ సమగ్రంగా వివరించిందని పేర్కొన్నారు. శేషాచలం అడవిని ఎలా నాశనం చేశారో అసాధారణంగా వివరించిందని, ఎర్రచందనం చెట్లను నరికి, అక్రమంగా రవాణా చేయడాన్ని ఎత్తి చూపిందని పేర్కొన్నారు.

## అంతా ఇంతే!




ఏర్పాట్లను కూడా ఏఐతో చేయిద్దాం సార్

## గ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో
# సహకారం అందించండి

- స్వదేశీ సైబర్ సెక్యూరిటీ నిపుణులను మేమే తయారు చేస్తాం
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమి జుర్గెన్స్‌తో మంత్రి లోకేష్ భేటీ

వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరక్టర్ జెరెమీ జుర్గెన్స్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2070 నాటికి భారత్ నెట్-జీరో ఉద్గారాలు సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరం రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో బలమైన గ్రీన్ ఎనర్జీ వ్యవస్థను నిర్మించడం అత్యవసరం. ఆంధ్రప్రదేశ్ లో మేము మార్పుకోసం ఎదురుచూడటం లేదు. మార్పును తెచ్చే క్రమంలో మేం ముందు వరుసలో ఉన్నాః మా రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. భారతదేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30% ఆంధ్రప్రదేశ్ లోనే సాధించాలన్నది మా ధ్యేయం.




## ఇంధన రంగంలో సైబర్
# రక్షణ అత్యవసరం

- ఏఐ ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించే చర్యలు
- ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు
- ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ వ్యవస్థలను తీర్చిదిద్దుతాం
- తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తున్నాం : మంత్రి నారా లోకేష్




ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి... ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది.



"సాగరాల మీద సవారీ చేయాలంటే,
అలలను మిత్రులుగా చేసుకోవాలి."
- శ్రీశ్రీ



"సాహిత్యం మనిషిని మనిషిగా
మార్చే మహత్తర సాధనం."
- విశ్వనాథ సత్యనారాయణ



"దేశమంటే మట్టికాదోయ్,
దేశమంటే మనుషులోయ్."
- గురజాడ అప్పారావు

## శ్రీ సిటీకి 6 వేల ఎకరాలు భూములిస్తాం...

# అభివృద్ధికి మోడల్‌గా తీర్చిదిద్దుతాం

- రాయలసీమలో కియా కార్లు, స్పేస్, డ్రోన్ సిటీలు... ఇప్పుడు రేమాండ్స్
- రేమాండ్ ప్రాజెక్టులకు శంకుస్థాపన, శ్రీసిటీలో కంపెనీల ప్రారంభోత్సవ సదస్సులో ముఖ్యమంత్రి
- రూ.1201 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేసే రేమాండ్ ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన
- శ్రీసిటీలో 5 కంపెనీలను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- శ్రీసిటీలో ఏర్పాటు చేసే 12 కంపెనీలతో సీఎం సమక్షంలో ఎంఓయూలు కుదర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమిని కేటాయించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అలాగే శ్రీసిటీని అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజైన శనివారం నాడు ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భాగస్వామ్య సదస్సు నుంచి రేమాండ్ ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అలాగే శ్రీసిటీలోని ఏర్పాటైన 5 కంపెనీలను ప్రారంభించారు. దీంతోపాటే... శ్రీసిటీలో కంపెనీలను ఏర్పాటు చేసేందుకు వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకునే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."భారత దేశంలో అత్యుత్తమ పారిశ్రామిక టౌన్ షిప్ శ్రీసిటి. శ్రీసిటి నుంచే డైకెన్, ఇసుజూ, క్యాడ్బరీ లాంటి ప్రముఖ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రపంచానికి అందిస్తున్నాయి. వివిధ దేశాలకు చెందిన పరిశ్రమలు ఈ శ్రీసిటీ పారిశ్రామిక టౌన్ షిప్ కు రావాలి. ఇప్పటికే బెల్జియం, జపాన్, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు చెందిన హెల్త్ కేర్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, మెడికల్ డివైసెస్ కంపెనీలకు రూ.8.87 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులిచ్చాం. గడచిన రెండు రోజులుగా రూ.13 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయి. మొత్తంగా గడచిన 18 నెలల్లోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. త్వరలోనే శ్రీసిటీకి 6 వేల ఎకరాల భూమిని అందుబాటులోకి తెస్తాం. 50 దేశాలకు పైగా కంపెనీలు శ్రీసిటీ నుంచి పనిచేస్తాయి. 1.50 లక్షల మంది ఉద్యోగాలతో శ్రీ సిటీ అభివృద్ధి మోడల్ గా మారుతుంది. శ్రీసిటీ సమీపంలోనే ఎయిర్ స్ట్రిప్ నిర్మించే దిశగా ఆలోచన చేస్తున్నాం. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శ్రీ సిటీ తరహా మోడల్స్ మరిన్ని రావాల్సి ఉంది. ఒక సంస్థ తయారు చేసిన ఉత్పత్తులు మరో సంస్థకు ముడిసరుకుగా మారతాయి. దీంతో ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం దేశంలోనే తొలిసారిగా ఏపీ ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తోంది. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు భారీ ప్రణాళికలు వేస్తున్నాం. 2028 నాటికి శ్రీ సిటీని ఓ బెస్ట్ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తాం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుంటాం**

"రాయలసీమలో ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయి. 2014-2019 మధ్యకాలంలోనే కియా కార్ల ఫ్యాక్టరీని తెచ్చాం. ఇక రాయలసీమ ప్రాంతంలోనే డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఏరోస్పేస్, డిఫెన్సు కారిడార్లు వస్తున్నాయి. ఇప్పుడు అనంతపురం జిల్లాకు రేమాండ్స్ సంస్థ వచ్చింది.. పెట్టుబడులు పెడుతోంది. కియా దగ్గర్లోనే రేమాండ్స్ సంస్థ ఆటో కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంటును రేమాండ్స్ ఏర్పాటు చేయబోతోంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న లక్ష్యాన్ని వచ్చే 3-4 ఏళ్లలోనే చేరుకుంటాం. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. 2027 నాటికి ప్రస్తుతం శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను ప్రారంభిస్తామని రేమాండ్ హామీ ఇచ్చింది. మొత్తంగా రూ.1201 కోట్ల పెట్టుబడులతో మూడు వేర్వేరు పరిశ్రమల్ని ద్వారా 6500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వస్తాయి. విమానాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా వాటి ఉత్పత్తి కూడా మరింత పెరగాలి. రేమాండ్ గ్రూప్ ఏరోస్పేస్, రక్షణ అవసరాలను తీర్చేలా ఉత్పత్తులు తయారు చేయటం అభినందనీయం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో అనుమతులు వేగంగా వస్తున్నాయి... పాలసీలు బాగున్నాయి**

రేమాండ్ సంస్థకు చెందిన మూడు కంపెనీల శంకుస్థానల కార్యక్రమంలో పాల్గొన్న రేమాండ్స్ గ్రూప్ గౌతమ్ మైనీ మాట్లాడుతూ... ఏపీలో పరిశ్రమలకు వేగంగా అనుమతులు వస్తున్నాయని అన్నారు. అలాగే వివిధ పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పాలసీలు బాగున్నాయని గౌతమ్ మైనీ కితాబిచ్చారు. ఏపీ అభివృద్ధిలో భాగంగా తాము ఏరోస్పేస్, డిఫెన్స్ సెక్టార్ రంగాల్లో అడుగు పెట్టామన్నారు. తాము 25 ఏళ్ల నుంచి ఎయిరో స్పేస్ రంగంలో ఉన్నామని.. డిఫెన్స్ రంగంలో కూడా బలోపేతం అయ్యేలా తమ గ్రూప్ ప్రణాళికాబద్దంగా పని చేస్తుందని గౌతమ్ వివరించారు. భాగస్వామ్య సదస్సు వేదికగా జరిగిన ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సీఎస్ కె.విజయానంద్, రేమాండ్స్ గ్రూప్ కార్పోరేట్ డెవలప్మెంట్ హెడ్ జతిన్ ఖన్నా, శ్రీసిటీ ఎండీ రవిసానారెడ్డి, సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రేమాండ్స్ గ్రూప్ పెట్టుబడులు... శ్రీ సిటీలో మరిన్ని కంపెనీలకు ఎంఓయూలు**

రేమాండ్స్ గ్రూప్ రాష్ట్రంలో రూ.1201 కోట్ల పెట్టుబడితో మూడు ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. సిల్వర్ స్పార్క్ అపారెల్ పార్క్, జేకే మైనీ గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్, జేకే మైనీ గ్లోబల్ ప్రెసిషన్ లిమిటెడ్ యూనిట్లకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే ఈ సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. రాప్తాడులో రూ.497 కోట్ల వ్యయంతో సిల్వర్ స్పార్క్ అప్పారెల్ మాన్యుఫాక్చరింగ్ పార్క్, గుడిపల్లిలో రూ.441 కోట్లతో ఆటో కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్, టెకులోదు వద్ద రూ.262 కోట్లతో ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ ను రేమాండ్ గ్రూప్ ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమల ఏర్పాటు ద్వారా 6500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కలగనుంది. ఇక శ్రీసిటీలో మొత్తంగా 12 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2320 కోట్ల విలువైన పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. శ్రీసిటీలో ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా ఉత్పత్తుల ప్రాజెక్టుల ఏర్పాటుకు ఈ ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా 12,365 మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశముంది.

## ప్లానెట్ కిల్లర్స్ బాగుంది : పవన్ కల్యాణ్

- సమాజ ద్రోహులు వారంతా
- వారిపై చర్యలు తప్పకుండా ఉంటాయి
- శేషాచల అడవుల నాశనం గురించి కూలంకషంగా వివరించారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్లానెట్ కిల్లర్స్ డాక్యుమెంటరీపై ప్రశంసలు కురిపించారు. అడవిలో జరుగుతున్న దురాగతాలను ఈ డాక్యుమెంటరీ సమగ్రంగా వివరించిందని పేర్కొన్నారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్లానెట్ కిల్లర్స్ డాక్యుమెంటరీపై ప్రశంసలు కురిపించారు. అడవిలో జరుగుతున్న దురాగతాలను ఈ డాక్యుమెంటరీ సమగ్రంగా వివరించిందని పేర్కొన్నారు. శేషాచలం అడవిని ఎలా నాశనం చేశారో అసాధారణంగా వివరించిందని, ఎర్రచందనం చెట్లను నరికి, అక్రమంగా రవాణా చేయడాన్ని ఎత్తి చూపిందని పేర్కొన్నారు .'ఎర్రచందనం మాఫియా వెనుక ఉన్న అంతర్జాతీయ కింగ్‌పిన్‌లను, జరిగిన క్రూరమైన హింసను, ఈ ప్రక్రియలో మనం కోల్పోయిన అటవీ అమరవీరులను ఈ డాక్యుమెంటరీ బహిర్గతం చేసింది. రాజకీయ ముసుగులు వేసుకుని ఎర్రచందనం నెట్‌వర్క్‌లో దాక్కున్న నేరస్థులు సమాజానికి అత్యంత ప్రమాదకరమైనవారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలి' అని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్మగ్లర్లతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన కొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం అక్రమ రవాణాను తమ రాజకీయ కెరీర్‌కు ఇంధనంగా మార్చుకున్నారని పవన్ కల్యాణ్ విమర్శించారు ఈ వాస్తవాలను ధైర్యంగా వెలుగులోకి తెచ్చి, శేషాచలం అడవిలో జరిగిన క్రూరమైన విధ్వంసాన్ని చూపించినందుకు డాక్యుమెంటరీ రూపకర్తలకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీకాకుళం ఎయిర్ పోర్టు

# నిర్మాణానికి రంగం సిద్ధం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉత్తరాంధ్రకు మరో ఎయిర్ పోర్టు రానుంది. శ్రీకాకుళంలో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు సంబంధించి ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మధ్య ఈమేరకు అవగాహనా ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో అధికారులు ఎంఓయూ పత్రాలు మార్చుకున్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఎయిర్ పోర్ట్ రాకతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో కనెక్టివిటీ పెరుగుతుందని, అలాగే పర్యాటక రంగానికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని సీఎం అన్నారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోంది. మౌలిక వసతులు, రెగ్యులేటరీ అనుమతులపై ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఏపీ ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కలిసి పనిచేయనున్నాయి.

## విశాఖ భాగస్వామ్య సదస్సులో అమరావతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధానిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ సిటీగా నిర్మిస్తున్నామని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అమరావతి నిర్మాణం ద్వారా భవిష్యత్తు తరాలకు స్థిరమైన రాజధానిని అందిస్తున్నామన్నారు. విశాఖలో జరుగుతున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్లీనరీ సెషన్‌లో స్థిరమైన నగరాలు - ఫ్రం విజన్ టు ఇన్వెస్ట్మెంట్స్ అనే అంశంపై మంత్రి నారాయణ ప్రసంగించారు...అమరావతి ప్రజా రాజధానిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను దేశవిదేశాల పారిశ్రామికవేత్తలకు మంత్రి నారాయణ వివరించారు...అటు అమరావతిపై నిపుణులతో పాటు పెట్టుబడిదారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.సదస్సులో మంత్రి నారాయణ అమరావతిపై ఇంకా ఏమన్నారంటే అమరావతి ప్రజా రాజధాని 217 చ. కి.మీ.విస్తీర్ణంతో దేశంలోని రాజధాని నగరాల్లో ప్రత్యేకంగా నిలుస్తుంది - దేశంలోని అతిపెద్ద ల్యాండ్ పూలింగ్ పథకంలో స్వచ్ఛందంగా పాల్గొన్న 29,000 కంటే ఎక్కువ మంది రైతుల నుంచి అమరావతి జన్మించిందన్నారు. అఖండ మద్దతు నుండి జన్మించింది. అమరావతిని ఆర్థికంగా, శక్తివంతమైన, పర్యావరణపరంగా స్థిరమైన,రాబోయే తరాలకు అవకాశాలను సృష్టించేలా నిర్మిస్తున్నామన్నారు. 2050 వ సంవత్సరం నాటికి 3.5మిలియన్ల జనాభాతో 35బిలియన్ డాలర్ల జీడీపీ తో 1.5 మిలియన్ల ఉపాధి అవకాశాలు కల్పించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం.సింగపూర్ ప్రభుత్వం ఇచ్చిన మాస్టర్ ప్లాన్ తో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అమరావతి నిర్మాణం జరుగుతుందని మంత్రి అన్నారు...సుమారు 90 కిమీ పొడవైన ఇన్నర్ రింగ్ రోడ్డు,190 కిమీల మేర ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే అనుమతి వచ్చింది.. దేశంలోనే రద్దీగా ఉండే విజయవాడ రైల్వే స్టేషన్ కేవలం 10 కిమీల మేర ఉండగా....కొత్తగా నిర్మిస్తున్న హైదరాబాద్ - నంబూరు రైల్వే లైన్ కేపిటల్ సిటీని ఆనుకుని వెళ్తుందన్నారు..గన్నవరం ఎయిర్ పోర్ట్ తో పాటు కొత్తగా మరో అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు మచిలీపట్నం పోర్టు కనెక్టవిటీ అమరావతికి ఉంది..30 శాతం బ్లూ -గ్రీన్ రాజధానిగా 7 సహజమైన ద్వీపాలు,21 కి మీ నదీ తీరం అమరావతిని అత్యంత అనుకూల వాతావరణం ఉన్న రాజధానిగా మారుస్తాయన్నారు. అమరావతిని నివాసయోగ్యమైన ప్రజా కేంద్రిత రాజధానిగా నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. 5-10-15 నిమిషాల నివాసయోగ్యంగా ప్రణాళికా బద్ధంగా నిర్మాణం జరుగుతుందన్నారు.

# గ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సహకారం అందించండి

- స్వదేశీ సైబర్ సెక్యూరిటీ నిపుణులను మేమే తయారు చేస్తాం
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమి జుర్గెన్స్‌తో మంత్రి లోకేష్ భేటీ




విశాఖపట్నం: వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరక్టర్ జెరెమీ జుర్గెన్స్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2070 నాటికి భారత్ నెట్-జీరో ఉద్గారాలు సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరం రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో బలమైన గ్రీన్ ఎనర్జీ వ్యవస్థను నిర్మించడం అత్యవసరం. ఆంధ్రప్రదేశ్ లో మేము మార్పుకోసం ఎదురుచూడటం లేదు. మార్పును తెచ్చే క్రమంలో మేం ముందు వరుసలో ఉన్నాః మా రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. భారతదేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30% ఆంధ్రప్రదేశ్ లోనే సాధించాలన్నది మా ధ్యేయం. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు. విద్యుత్ భద్రత, ఆర్థిక పోటీ, పర్యావరణ సంరక్షణకు మేం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం. మా లక్ష్యసాధనకు మీ వంతు సహకారం అందించండి. ఈరోజు ప్రపంచం పరస్పరం అనుసంధానమైన నేపథ్యంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలకం. అక్టోబర్ 2023 నుండి సెప్టంబర్ 2024 వరకు, భారతదేశంలో 369 మిలియన్లకి పైగా సైబర్‌సెక్యూరిటీ ఘటనలు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2033 నాటికి సైబర్‌దాడులు సుమారు %వి%1 ట్రిలియన్ నష్టాలను కలిగించనుందని అంచనా. ఇవి చాలా ఆందోళనకరమైన అంశం. ఇవి కీలకమైన మౌలిక సదుపాయాలకు అడ్డంకులు సృష్టించి, ఆర్థిక అభివృద్ధి ప్రతిబంధకంగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ ఐటి హబ్ గా అభివృద్ధి చెందుతోంది. మా రాష్ట్రంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ రంగాలు వేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయి. ఈ ప్రయాణం సజావుగా సాగాలంటే బలమైన సైబర్ సెక్యూరిటీ అవసరం. ఇదే సమయంలో, మాకు ఒక అనుకూల అంశం కూడా ఉంది. మా విద్యార్థుల 70% స్టీమ్ కార్యక్రమాల్లో చేరారు. ఇది స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారు చేసుకునేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల ప్రొఫెషనల్ సైబర్ నిపుణుల లోటును తీర్చే అవకాశం మాకు ఉంది. చమురు- సహజ వాయువు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్ సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకారాన్ని అందించండి. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వేదిక అభివృద్ధి చేసిన "స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్" ను ప్రయోగాత్మకంగా అమలు చేసి సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ పూల్ ను ప్రోత్సహించండి. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవిల్యూషన్ లో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. సి4 ఐఆర్ ఆంధ్రప్రదేశ్ విజయానికి సహకారమే ప్రాణం. ఆర్థికంగా మాత్రమే కాక మేధోపరంగా, కార్యపరంగా కూడా ఈ ప్రయాణంలో సంస్థాపక భాగస్వాములుగా మాతో చేరండి. హరిత, సురక్షిత, సుసంపన్నమైన భవిష్యత్తు రూపకల్పనలో భాగస్వాములు కండి. ఆంధ్రప్రదేశ్ ధైర్యంగా, ధృఢంగా ముందుకు సాగుతోంది. మేము ఒక బలమైన ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నాం. ప్రభుత్వం పరిశ్రమ, విద్యాసంస్థలు, ప్రపంచ నిపుణులతో అనుసంధానించి సరికొత్త ఆవిష్కరణలకు ఇది దోహదం చేస్తుందని లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా జెరెమి జుర్గెన్స్ మాట్లాడుతూ... అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు "మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లిన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ " కార్యక్రమం పెట్టుబడులను ఆవిష్కరించి, ఆర్థిక నమూనాలను అభివృద్ధి చేయడంలో మా సెంటర్ తోడ్పాటు నందిస్తుంది. అలాగే "ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం", సి4ఐఆర్‌మలేషియా వంటి విజయవంతమైన నమూనాల స్ఫూర్తితో, ప్రజల్లో అవగాహన పెంపొందించడాన్ని, యువతలో ఇంధన సాంకేతికతలపై నైపుణ్యాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా ఉంచుతుంది. సైబర్ సెక్యూరిటీపై మా సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని జెరెమి జుర్గెన్స్ చెప్పారు.

లిగ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సహకారం అందించండిలి లిస్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను మేమే తయారు చేస్తాంలి లివరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమి జుర్గెన్స్ తో మంత్రి లోకేష్ భేటీలి విశాఖపట్నం: వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరక్టర్ జెరెమీ జుర్గెన్స్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2070 నాటికి భారత్ నెట్-జీరో ఉద్గారాలు సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరం రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో బలమైన గ్రీన్ ఎనర్జీ వ్యవస్థను నిర్మించడం అత్యవసరం. ఆంధ్రప్రదేశ్ లో మేము మార్పుకోసం ఎదురుచూడటం లేదు. మార్పును తెచ్చే క్రమంలో మేం ముందు వరుసలో ఉన్నాః మా రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పునరుత్పాదక ఇంధన రంగంలో $115 బిలియన్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. భారతదేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30% ఆంధ్రప్రదేశ్ లోనే సాధించాలన్నది మా ధ్యేయం. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదు. విద్యుత్ భద్రత, ఆర్థిక పోటీ, పర్యావరణ సంరక్షణకు మేం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం. మా లక్ష్యసాధనకు మీ వంతు సహకారం అందించండి. ఈరోజు ప్రపంచం పరస్పరం అనుసంధానమైన నేపథ్యంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలకం. అక్టోబర్ 2023 నుండి సెప్టంబర్ 2024 వరకు, భారతదేశంలో 369 మిలియన్లకి పైగా సైబర్‌సెక్యూరిటీ ఘటనలు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2033 నాటికి సైబర్‌దాడులు సుమారు %వి%1 ట్రిలియన్ నష్టాలను కలిగించనుందని అంచనా. ఇవి చాలా ఆందోళనకరమైన అంశం. ఇవి కీలకమైన మౌలిక సదుపాయాలకు అడ్డంకులు సృష్టించి, ఆర్థిక అభివృద్ధి ప్రతిబంధకంగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ ఐటి హబ్ గా అభివృద్ధి చెందుతోంది. మా రాష్ట్రంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ రంగాలు వేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయి. ఈ ప్రయాణం సజావుగా సాగాలంటే బలమైన సైబర్ సెక్యూరిటీ అవసరం. ఇదే సమయంలో, మాకు ఒక అనుకూల అంశం కూడా ఉంది. మా విద్యార్థుల 70 కార్యక్రమాల్లో చేరారు. ఇది స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారు చేసుకునేందుకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల ప్రొఫెషనల్ సైబర్ నిపుణుల లోటును తీర్చే అవకాశం మాకు ఉంది. చమురు- సహజ వాయువు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్ సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకారాన్ని అందించండి. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వేదిక అభివృద్ధి చేసిన "స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్" ను ప్రయోగాత్మకంగా అమలు చేసి సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ పూల్ ను ప్రోత్సహించండి. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవిల్యూషన్ (C4IR) లో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. %జ4×=% ఆంధ్రప్రదేశ్ విజయానికి సహకారమే ప్రాణం. ఆర్థికంగా మాత్రమే కాక మేధోపరంగా, కార్యపరంగా కూడా ఈ ప్రయాణంలో సంస్థాపక భాగస్వాములుగా మాతో చేరండి. హరిత, సురక్షిత, సుసంపన్నమైన భవిష్యత్తు రూపకల్పనలో భాగస్వాములు కండి. ఆంధ్రప్రదేశ్ ధైర్యంగా, ధృఢంగా ముందుకు సాగుతోంది. మేము ఒక బలమైన ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నాం. ప్రభుత్వం పరిశ్రమ, విద్యాసంస్థలు, ప్రపంచ నిపుణులతో అనుసంధానించి సరికొత్త ఆవిష్కరణలకు ఇది దోహదం చేస్తుందని లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా జెరెమి జుర్గెన్స్ మాట్లాడుతూ... అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు "మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లిన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ (MICEE)" కార్యక్రమం పెట్టుబడులను ఆవిష్కరించి, ఆర్థిక నమూనాలను అభివృద్ధి చేయడంలో మా సెంటర్ తోడ్పాటు నందిస్తుంది. అలాగే "ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం", %జ4×=% మలేషియా వంటి విజయవంతమైన నమూనాల స్ఫూర్తితో, ప్రజల్లో అవగాహన పెంపొందించడాన్ని, యువతలో ఇంధన సాంకేతికతలపై నైపుణ్యాన్ని పెంపొందించడాన్ని లక్ష్యంగా ఉంచుతుంది. సైబర్ సెక్యూరిటీపై మా సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని జెరెమి జుర్గెన్స్ చెప్పారు.

# ఇంధన రంగంలో సైబర్ రక్షణ అత్యవసరం

- ఏఐ ద్వారా విద్యుత్ పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించే చర్యలు
- ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు
- ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ వ్యవస్థలను తీర్చిదిద్దుతాం
- సెంటర్ ఫర్ ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్- ఏర్పాటుపై ఎంఓయూ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో రాష్ట్రం కీలక ఒప్పందం
- తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా పని చేస్తున్నాం : మంత్రి నారా లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంధన భద్రత కోసం మెరుగైన రక్షణ విధానాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదే సమయంలో టెక్నాలజీని వినియోగించి... ప్రజలకు లబ్ది కలిగేలా విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు ఉండాలని అభిప్రాయపడ్డారు. శనివారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా ఇంధన భద్రత, విద్యుత్ రంగంలో అధునాతన టెక్నాలజీ వినియోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో ఒప్పందం కుదుర్చుకుంది. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఏర్పాటుపై వరల్డ్ ఎకనమిక ఫోరంతో ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. సీఎం చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...'ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు వరల్డ్ ఎకనమిక ఫోరం ముందుకు రావడం సంతోషం. ప్రపంచం అంతా గ్రీన్ ఎనర్జీ వినియోగం గురించే ఆలోచన చేస్తోంది. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఏపీలో ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగాం. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలి. అప్పుడే ఇంధన రంగంలో సుస్థిరత సాధ్యం అవుతుంది. వ్యవసాయం, వాణిజ్యం, పరిశ్రమలు, గృహాలు ఇలా అన్నిటికీ ఇలా ప్రతి రంగానికీ విద్యుత్ అవసరమే. ఈ మేరకు విద్యుత్ డిమాండ్ ను తట్టుకునేందుకు... మరింత విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా ప్రజలకు లాభాలు కల్గించేలా...మరింత మేలు జరిగేలా...ఎక్కడికక్కడే విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా విధానాలను కూడా తయారు చేసుకుంటున్నాం. ట్రాన్స్ మిషన్ నష్టాలను కూడా గణనీయంగా తగ్గించుకునేందుకు చర్యలు చేపట్టాం. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రజలకు ప్రయోజనాలు కలిగేలా వ్యవస్థలు ఉండాలి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ఏపీలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా చేపట్టాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**డేటా సెంటర్లకు విద్యుత్ తక్కువ ఖర్చులో ఇవ్వగలగాలి: నారా లోకేష్**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..."ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా దూసుకువెళ్తోంది. 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలని ఆలోచన చేశాం. ఇప్పుడది సాకారం అయ్యింది. ఇలాంటి డేటా సెంటర్లు వినియోగించే విద్యుత్ తయారు చేయటం ఓ సవాలు. అలాగే తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశం. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే ఖర్చులు పెరిగిపోతాయి. అందుకే ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేసిన సీఎం చంద్రబాబు వాటిని నిజం చేస్తున్నారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పనిచేస్తుంది. సీఎం ఆలోచన చేస్తే దానిని తక్షణం అమలు చేయాలని ఆదేశిస్తారు. అందుకే మంత్రులుగా మేమూ... అధికారులు అంతా వాటిని సాకారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని లోకేష్ చెప్పారు.

**గ్రీన్‌ఎనర్జీలో ఏపీకి భారీగా పెట్టుబడులు : మంత్రి గొట్టిపాటి**

ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ...



టెక్నాలజీ కోసం మాత్రమే కాకుండా... ఇంధన వ్యవస్థల రక్షణ కోసం %జజుజ=జ% ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ 160 గిగావాట్ల గ్రీన్ విద్యుత్ ఉత్పత్తి దిశగా భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ఈ సమయంలో విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని మంత్రి గొట్టిపాటి అభిప్రాయపడ్డారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎండీ జేరేమీ జర్గన్స్ మాట్లాడుతూ... ఏఐ ట్రాన్సిషన్ సమయంలో ఇంధన వ్యవస్థల భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన భద్రత విషయంలో భారత్‌లో వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయని... ఇలాంటి సమయంలో వ్యవస్థల రక్షణ అత్యంత కీలకమైన అంశమని వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరమవుతాయని జేరేమీ సూచించారు.



"వెదల్పు కలిగి
వినయముగలవాడే విద్య కలిగి
వెలుగొందగును."
వేమన



"రామ భక్తి సమానము
ఎవ్వరైనా నిలువగలదా?"
త్యాగరాజు



"అంతరంగ శుద్ధి కోసమే
అంతా హరినామమే."
అన్నమాచార్య

# ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామికండి



●ఎల్జీ కెమ్ ప్రతినిధులను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● సీఐఐ సదస్సు రెండో రోజు వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం భేటీ ●క్రూయిజ్ టూరిజం, బొబ్బిలి కోటల అభివృద్ధిపైనా చర్చ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రముఖ సంస్థల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. ముందుగా ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ లేదంటే మూలపేటల్లో ఎల్జీ కెమ్ నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని సీఎం ఈ సందర్భంగా ప్రతిపాదించారు. జేఎస్డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్కు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్... ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని వివరించిన సీఎం... అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వామి కావాలని యున్జోకోను కోరారు.

**అట్మాస్ఫియర్ కోర్ :** ప్రముఖ గ్లోబల్ హాస్పిటాలిటీ గ్రూప్ అట్మాస్ఫియర్ కోర్ దక్షిణాసియా ఎండీ సౌవగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హెూటల్ పోర్ట్ఫోలియో విస్తరణ అంశాలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్ఫియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్ఫియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. గండికోటలో అడ్వంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు యోచించాలని, అదేవిధంగా బొబ్బిలి-విజయనగరం కోటలను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై అభిప్రాయం చెప్పాలని సీఎం కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్ఫియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి వ్యక్తం చేశారు.

**ఇఫ్కో చైర్మన్తో భేటీ :** ఇఫ్కో చైర్మన్ దిలీప్ ననూభాయ్ సంఘానీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమై గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై చర్చించారు. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు మేలు చేకూరే విధంగా ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.



**కోర్డెలియా క్రూయిజెస్ :** పర్యాటక రంగంలో ప్రముఖ సంస్థ కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని ఆ సంస్థ ప్రెసిడెంట్, సీఈవో జుర్గెన్ బైలామ్ను సీఎం కోరారు. విశాఖ భీమునిపట్నం పోర్టుల నుంచి క్రూయిజ్ టూరిజం సేవలు అందించడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకంగా క్రూయిజ్ టెర్మినల్ సౌకర్యాలు, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్పై కోర్డెలియా క్రూయిజెస్ ఆసక్తి కనబరిచింది.

## ఏపీ పెట్టుబడులు సముచితమైన నిర్ణయం

గోవా షిప్‌యార్డ్స్ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేష్‌తో మంత్రి లోకేష్ భేటీ



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ లో రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ షిప్ బిల్డింగ్ రిపేర్ కాంప్లెక్స్ ఏర్పాటుకు గోవా షిప్ యార్డ్స్ సంస్థను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. 1057 కి.మీ.ల సువిశాల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడం సరైన నిర్ణయమని పేర్కొన్నారు.సంస్థ ప్రాజెక్ట్స్ హెడ్ ఆదికేష్ మంత్రి లోకేష్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆదికేష్ వాసుదేవన్ మాట్లాడుతూ... తాము నిర్మించబోయే షిప్ బిల్డింగ్ కాంప్లెక్స్ ద్వారా 20వేలమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. గోవా షిప్యార్డ్ లిమిటెడ్ భారతదేశంలోని ప్రముఖమైన, అత్యంత ఆధునిక రక్షణ షిప్యార్డ్లలో ఒకటిగా ఉందని చెప్పారు. ఇది దేశానికి కీలకమైన వ్యూహాత్మకస్థానంగా ఉంది. ప్రధానంగా భారత నావికాదళం, భారత తీర రక్షక దళానికి సేవలు అందిస్తున్నామని తెలిపారు. తాము అధునాతన సాంకేతికతతో కూడిన యుద్ధనౌకల రూపకల్పన చేసి తయారు చేస్తున్నామని అన్నారు. వాణిజ్య నౌకలకు లైఫ్ సైకిల్ సపోర్ట్, పునర్నిర్మాణం, అప్ గ్రేడ్, మరమ్మతు కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడుల వెల్లువ

●30వ విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.17,973 కోట్ల విలువైన 104 ఎంవోయూలు .. తద్వారా 97,876 మందికి ఉపాధి
●16 నెలల్లో దాదాపు 30 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించాం
● విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సాంకేతికం, విశ్వాసం, వాణిజ్యం లక్ష్యంగా రెండు రోజులపాటు విశాఖపట్నంలో జరిగిన 30వ సీఐఐ సమ్మిట్ లో భాగంగా పర్యాటక రంగంలో రూ.17,973 కోట్ల విలువైన 104 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తద్వారా రాష్ట్రంలో 10,690 రూమ్స్ ఏర్పాటు అవుతాయన్నారు. ప్రత్యక్షంగా 34,406, పరోక్షంగా 63,470 మొత్తంగా 97,876 మందికి పర్యాటక, అతిథ్య రంగాల్లో ఉపాధి లభిస్తుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సమ్మిట్ లో చేసుకున్న దాదాపు రూ.6,500 కోట్ల విలువైన ఎంవోయూలలో థీమ్ పార్కులు, మెరీనాలు, ఫిల్మ్ సిటీలు, వెల్ నెస్ సెంటర్లు, రోడ్డు పక్కన సౌకర్యాలు, క్రూయిజ్లు, అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్ వంటి అంశాలపై దృష్టిసారిస్తామన్నారు. తొలిసారిగా రూ.1,860 కోట్ల విలువైన పర్యాటక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల () ఎంవోయూలపై సంతకాలు చేసినట్లు తద్వారా 12,500 ఉద్యోగాలు వస్తాయని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పారిశ్రామికవేత్తల భారీ స్పందనతో పర్యాటక రంగంలో నూతనోత్తేజం వచ్చిందన్నారు. రెండవ రోజు సమ్మిట్ లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తన అధ్యక్షతన పర్యాటక పెట్టుబడిదారులతో జరిగిన ప్యానల్ సెషన్ లో పెట్టుబడులపై చర్చించారు. ఆ తర్వాత ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటకశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండి ఆమ్రపాలి కాటలతో కలిసి ఇన్వెస్టర్లతో ఎంవోయూ లను ఎక్స్చేంజ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్వెస్టర్లను ఉద్దేశించి మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్రంలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.ఏపీ పర్యాటక రంగంలో అపార అవకాశాలు..తీర ప్రాంత సౌందర్యం ఏపీ ప్రధాన ఆస్తి: మంత్రి కందుల దుర్గేష్ ఏపీలో 1053 కి.మీల విశాలమైన సముద్రతీరం ఉందని, తీర ప్రాంత సౌందర్యం ఏపీ ప్రధాన ఆస్తి అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ క్రమంలో బీచ్ కార్యకలాపాలకు, క్రూయిజ్ టూరిజం అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో 3 కీలకమైన కోస్టల్ సర్క్యూట్ లను అభివృద్ధి చేయనున్నామన్నారు. పర్యావరణ స్వచ్ఛత, పర్యాటకుల భద్రతే లక్ష్యంగా విశాఖలోని రుషికొండ లాంటి బ్లూఫ్లాగ్ బీచ్ తరహాలో మరిన్ని బీచ్ ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీచ్ ప్రత్యేక వాతావరణాన్ని ఉపయోగించుకొని సెయిలింగ్,మెరైన్ స్పోర్ట్స్ వృద్ధి చేస్తామన్నారు. వెల్ నెస్, ఆయుర్వేద రిట్రీట్ లు, అడ్వెంచర్ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. మెరైన్, క్రూయిజ్ టూరిజంకు బాటలు వేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త ఓడరేవులు అందుబాటులోకి వస్తుండటంతో తీరం వెంబడి క్రూయిజ్ కార్యకలాపాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. లగ్జరీ యాటింగ్ కు ఏపీని కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇది జాతీయ స్థాయిలోనే కాదు ఆగ్నేయాసియాతో అనుసంధానం చేస్తుందన్నారు. అదే విధంగా తిరుమల పవిత్ర కొండలను మొదలుకొని అమరావతి, తొట్ల కొండ లాంటి ప్రాచీన బౌద్ధ క్షేత్రాల వరకు అధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక వారసత్వానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.మైస్ క్యాపిటల్ ఆఫ్ ది సౌత్ గా విశాఖపట్నం: మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయంగా రాకపోకలకు వీలుగా రాష్ట్రంలో విమానాశ్రయాలు నెలకొల్పుతుండటంతో మీటింగ్స్,ఇన్సెంటివ్స్,కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్స్ (మైస్) క్యాపిటల్ ఆఫ్ ది సౌత్ గా విశాఖను తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ క్రమంలో లాజిస్టిక్ హబ్ గా విశాఖ నిలవనుందన్నారు. అదే విధంగా కన్వెన్షన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్లు వృద్ధి చేసి ప్రపంచస్థాయి కన్వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లు అభివృద్ధి చేస్తామన్నారు. తద్వారా పర్యాటక, అతిథ్య రంగాలకు స్థిరమైన ఆదాయం వస్తుందని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఐటీ, ఏఐ డేటా సెంటర్లు విశాఖలో ఏర్పాటు కావడంతో మైస్ పర్యాటకం కోసం స్థిరమైన పర్యావరణ వ్యవస్థకు శ్రీకారం చుడుతున్నట్టు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. పర్యాటక ప్రధాన కేంద్రమైన విశాఖ సన్ రైజ్ సిటీ గా తీర్చిదిద్దుతామన్నారు.

**ఇన్వెస్టర్లకు త్వరితగతిన అనుమతులు జారీ:** మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర వేగవంతమైన, సమ్మిళిత అభివృద్ధికి పర్యాటకం కీలకమని, గేమ్ ఛేంజర్ లాంటిదని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇది గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హెూదా ఇవ్వడంతో ఊతం





వచ్చిందని, నూతన పర్యాటక పాలసీ 2024-2029 పెట్టుబడిదారులను ఆకర్షించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ క్రమంలో పెట్టుబడిదారుల కేంద్రీకృత విధానాల ద్వారా ఇన్వెస్టర్లకు విద్యుత్ సబ్సిడీ, ప్రాజెక్టుకు అవసరమైన భూ కేటాయింపులు, ఉపాధి ఆధారిత ప్రోత్సాహం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అవకాశాలు కల్పించామని ఈ నేపథ్యంలో భారీ ఎత్తున ఇన్వెస్టర్లు పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. గడిచిన 15 నెలల కాలంలో దాదాపు రూ.12,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించినట్లు తెలిపారు. సమ్మిట్ లో భాగంగా మరో రూ.17,973 కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని మొత్తంగా దాదాపు రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించినట్లు మంత్రి వివరించారు. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు త్వరితగతిన అనుమతులు జారీ చేయడంతో పాటు ప్రాజెక్టుల అమలు వేగవంతం చేస్తున్నామన్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనేలా జవాబుదారీతనంతో టూరిజం టీమ్ పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వాటర్ స్పోర్ట్స్, రిసార్ట్ లు, హెూమ్ స్టేలు, అడ్వెంచర్, కోస్టల్, క్రూయిజ్ టూరిజం, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ తదితర విభిన్న పర్యాటక ప్రక్రియలను పరిచయం చేసి పర్యాటకులకు మధురానుభూతులు కల్పించనున్నామన్నారు. 2047 నాటికి ఏపీని అగ్రగామిగా నిలిపి ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.పెట్టుబడులకు,పర్యాటకులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ మ్యాప్ పై నిలబెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిఐఐ సమ్మిట్ విజయవంతం కావడం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు.

## సతీష్‌ది ముమ్మాటికీ హత్యే

● ఆ మరణంపై అనేక అనుమానాలు ఉన్నాయి ● హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే యత్నం ● టీడీపీ తరుపున సతీష్ కుటుంబానికి సానుభూతి ● పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సతీష్ కుమార్ మరణంపై అనుమానాలున్నాయి ఇది ముమ్మాటికి హత్యే అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ పరకామణీ దొంగతనం కేసులో ఫిర్యాదిగా ఉన్నారు. వెంకటేశ్వర స్వామి సొమ్ము దొంగిలిస్తున్న ఉద్యోగి రవికుమార్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఆ కేసు దర్యాప్తును ఎలా నీరుగార్చారు, రాజీ చేసిన అంశాలను ప్రస్తావించడం లేదన్నారు. సతీష్ కుమార్ మరణించిన వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో 'పోలీసుల వేధింపులు సహించలేక సతీష్ బలవన్మరణం (ఆత్మహత్య) చేసుకున్నారు' అని పోస్ట్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి కూడా ఇదే విధంగా మాట్లాడటంపై, 'గుమ్మడికాయ దొంగలు భుజాలు తడుముకున్నట్లుగా' ఉందని విమర్శించారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఈ సంఘటన వెనుక వైసీపీ ముఖ్య నాయకులపైనే వేళ్లు చూపిస్తున్నాయని అన్నారు. పరాకమణీ కేసులో ఈ పెద్దలకు సంబంధం లేకపోతే వెంటనే ఎందుకు స్పందించి బలవన్మరణమని పోస్ట్ పెట్టారని ప్రశ్నించారు. ఈ ట్విట్టర్ ఖాతాను ఎవరు ఆపరేట్ చేస్తున్నారు. ఎవరు పెట్టమంటే ఈ పోస్ట్ పెట్టారు జగన్, భూమన, సజ్జల, వైవీ సుబ్బారెడ్డిలలో ఎవరు?) అనే దానిపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సతీష్ కుమార్ సీఐడీ విచారణకు రెండోసారి వస్తుండగానే హత్యకు గురికావడం పెద్ద సంచలనం అని అన్నారు. ఇది పక్కా పథకం ప్రకారం జరిగిందని పరాకమణీ కేసులో తమపై వేళ్లు చూపబడుతున్న ముద్దాయిలందరూ కుట్రపన్ని సతీష్‌ను హత్య చేశారని ఆరోపించారు. దీనిపై తక్షణమే దర్యాప్తు జరపాలని అనంతపురం ఎస్పీ జగదీష్ గారిని కోరారు. అంతేకాక ఈ కేసు దర్యాప్తు చేసిన అధికారులైన సీఐ జగన్మోహన్ రెడ్డి, సీఐ చంద్రశేఖర్, ఎస్.ఐ. లక్ష్మీరెడ్డిల ప్రాణాలకు ముప్పు ఉందని వారు డీజీపీకి భద్రత కోరుతూ లేఖ రాయాలని హెచ్చరించారు. ముఖ్యంగా, దొంగతనం కేసులో ముద్దాయిగా ఉన్న రవికుమార్ ప్రాణాలకు కూడా తీవ్రమైన ముప్పు ఉందని ఎందుకంటే అతను నోరు తెరిస్తే పరకామణి దోపిడీ సొమ్ము ఎవరికి చేరిందో మొత్తం బయటపడుతుందన్నారు. రవికుమార్, అలాగే అప్రూవర్‌గా మారే అవకాశం ఉన్న ధర్మారెడ్డి ప్రాణాలను కూడా పోలీసులు కాపాడాలని సీఐడీ చీఫ్ రవిశంకర్ గారిని కోరారు. సతీష్ కుమార్ ది ముమ్మాటికీ హత్యే అని పునరుద్ఘాటిస్తూ నిందితులు ఎంతటి పెద్దవారైనా త్వరగా పట్టుకోవాలని శిక్షించాలని డిమాండ్ చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగినప్పుడు, మొదట్లో కొంతమంది నాయకులు, వర్గాలు ఆ మరణాన్ని సహజ మరణంగా లేదా గుండెపోటు,కిందపడటం వల్ల జరిగిన ప్రమాదంగా, లేదా ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నించారు.. తర్వాత 'నారా సుర రక్త చరిత్ర' అని సాక్షి పత్రికలో తప్పుడు రాతలు రాశారు. అంతకుముందు పరిటాల రవి హత్య కేసులో మొద్దు శీను, డాక్టర్ సాంబశివరావు, మద్దిలచెరువు సూరి, గోవర్ధన్ రెడ్డి, ఓం ప్రకాష్, అజీజ్ రెడ్డి వీళ్లందరు కూడా పరిటాల రవి హత్య కేసు తర్వాత హత్య గావించబడిన వారే. తర్వాత వివేకనందరెడ్డి హత్య కేసులో కనుమూరి శ్రీనివాసరెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగధార రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్ రెడ్డి, వాచ్ మెన్ రంగన్న వీరందరూ కూడా హత్య గావించబడ్డారు. సాక్షులు నిర్భయంగా కోర్టులలో వాస్తవాలను వెల్లడించే వాతావరణాన్ని కల్పించడం కోసం పోలీసులు చర్యలు తీసుకోవాలి. పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని, సాక్షులకు తగిన భద్రత కల్పించాలని కోరారు. ఈ హత్య ఒక పెద్ద కుట్ర అని, బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. టీడీపీ తరపున సతీష్ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ డిపార్టుమెంట్ తరపున అతనికి రావాల్సిన రాయితీలు అందిస్తామన్నారు. ఈ హత్యకు కారకులైన వారు ఎంతటి పెద్దవారైన వదిలిపెట్టబోమన్నారు.

# క్వాంటం టెక్నాలజీ రంగంలో దేశాన్ని నడిపించే సామర్థ్యం



విశాఖపట్నం: క్వాంటం టెక్నాలజీ రంగంలో దేశాన్ని ముందుండి నడిపించే సామర్థ్యం ఏపీకి ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. క్వాంటం కంప్యూటింగ్ పై అంశంపై సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రాంగంణలో జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ

● క్వాంటం మిషన్, యాక్షన్ ప్లాన్, రోడ్ మ్యాప్ రూపొందించిన రాష్ట్రాలలో ఏపీ ఒకటి ● కలలు కనడం మాత్రమే కాదు.. వాటిని సాకారం కూడా చేస్తాం ● క్వాంటం కంప్యూటింగ్‌పై సదస్సులో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ● ఆంధ్రప్రదేశ్ క్వాంటం కంప్యూటింగ్ పాలసీ(2025-30)ని విడుదల చేసిన మంత్రి

సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. క్వాంటం కంప్యూటింగ్ అంశంపై కీలక ప్రసంగం ఇవ్వడానికి నేను సరైన వ్యక్తిని కాదనిపిస్తోంది. ఈ రంగంపై నాకు చాలా పరిమితమైన అవగాహన మాత్రమే ఉంది. నేను ఇప్పటికీ నేర్చుకుంటున్నాను. ఇంత గొప్ప ప్యానల్ సమక్షంలో ఉండటం నాకు గర్వకారణంగా ఉంది. ఏదైనా అమలు చేయాలంటే ముందు ఒక కల ఉండాలి. ఆంధ్రప్రదేశ్ లో మనం కేవలం కలలు మాత్రమే కాదు.. వాటిని సాకారం కూడా చేస్తాం. అందుకే భారతదేశ విజన్ ను సాకారం చేసేలా క్వాంటం మిషన్, యాక్షన్ ప్లాన్, రోడ్ మ్యాప్ రూపొందించిన తొలి రాష్ట్రాలలో ఒకటిగా నిలిచాం. అమరావతిలో మొత్తం క్వాంటం వ్యాలీకి నాలుగు ముఖ్యమైన పునాదులు రూపొందించడం జరిగింది. మొదటిది అసలైన క్వాంటమ్ కంప్యూటర్ ను ఏర్పాటుచేయడం, దానికి సంబంధించిన వినియోగ సందర్భాలు, పరిశోధనలను అభివృద్ధి చేయడం.. రెండోది దానికి సంబంధించిన సాఫ్ట్ వేర్ అభివృద్ధి, మూడోది ప్రతిభావంతమైన ఎకోసిస్టమ్ ను నిర్మించడం, నాలుగోది అత్యంత ప్రతిష్టాత్మకమైన హార్డ్ వేర్ మాన్యుఫ్యాక్చరింగ్. క్వాంటం టెక్నాలజీ రంగంలో దేశాన్ని ముందుండి నడిపించే సామర్థ్యం ఏపీకి ఉంది. సీఎం చంద్రబాబు గారు క్వాంటమ్ మిషన్ గురించి, క్వాంటం కంప్యూటర్ తీసుకురావాలని చెప్పినరోజు నేను చాట్ జీపీటీకి వెళ్లి క్వాంటమ్ మిషన్, క్వాంటమ్ కంప్యూటర్ అంటే ఏమిటని వెతికాను. ఇప్పుడు పూర్తిస్థాయి మిషన్ ను నిర్మించే స్థాయికి వచ్చామని చెప్పారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ క్వాంటం కంప్యూటింగ్ పాలసీ(2025-30)ని మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. నారా లోకేష్ సమక్షంలో క్వాంటం టెక్నాలజీ రంగంలో 23 సంస్థలతో ఈ సందర్భంగా ఎంవోయూలు కుదుర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఇండియా స్ట్రాటజిక్ ఇనీషియేటివ్స్ అండ్ అకాడ్ కాయిన్ హెడ్ సీవీ శ్రీధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, ప్రైమస్ పార్టనర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో-ఫౌండర్, సీఈవో దేవరూప్ ధర్, డైరెక్టర్ అండ్ సీటీవో అమిత్ సింగి, క్యూఎన్ యూ ల్యాబ్స్ ఛైర్మన్, కో-ఫౌండర్ శ్రీనివాసరావు ఆలూరి, క్వాంట్రల్ ఓఎక్స్ కో-ఫౌండర్, సీఈవో విశాల్ ఛత్ర, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్ మెంట్ సెంటర్ పార్టనర్ ఎస్ డీఈ-మేనేజర్ గణేష్ శ్రీనివాసన్, పాస్కల్ సీఈవో రాబర్ట్ మారో తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం లక్ష్యం

●లక్ష మంది మహిళలను వ్యాపారవేత్తలు
● మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖపట్టణం సీఐఐ సమ్మిట్‌లో లింగ సమానత్వ స్పందన: సమగ్ర భవిష్యత్ ను నిర్మిస్తున్నాం అనే అంశంపై చర్చా గోష్టిలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం సాయంత్రం పాల్గొని మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయంటే అందుకు ముఖ్యమంత్రి పై ఉన్న నమ్మకమేనన్నారు. ఆయన లీడర్ షిప్ లో పనిచేస్తున్నాం కాభట్టే మాకు ఎంతో గౌరవం ఉందన్నారు. లక్ష ఎకరాల్లో కాఫీ పంట పండిస్తున్నారని, కాఫీని ప్యాక్ చేయడం వల్ల మహిళలకు ఆదాయం వస్తుందని, అది మహిళలకు ముఖ్యమంత్రి అందిస్తున్న ఆదాయ మార్గమన్నారు. విశాఖకు గూగుల్ సంస్థ వస్తుందంటే పక్క రాష్ట్రాలు ఎంతో ఇబ్బంది పడ్డాయని అయినా ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ లు ఎంతో పట్టుదలగా వ్యవహరించి రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. గతంలో రాష్ట్రం పేరు చెపితే పరుగెత్తిన సంస్థలు ఇప్పుడు రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయని అందుకు ముఖ్యమంత్రి పాలనే కారణం అని కొనియాడారు. భవిష్యత్ తరాలు బాగుండాలని వారి అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి కంకణబద్ధులై పనిచేస్తున్నారన్నారు.

# ఎర్ర చందనం రక్షణకు సంకల్పం తీసుకుందాం

●అమూల్యమైన సంపదను భావి తరాలకు అందించాలి ●గత ప్రభుత్వ హయాంలో వన సంపదనూ వదల్లేదు... లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికేశారు ● అక్రమ రవాణా నిరోధానికి డ్రోన్లతో పహారా ● ఎర్ర చందనం ద్వారా వచ్చే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం వనాల అభివృద్ధి, సంరక్షణకు కేటాయింపు ● ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక టాస్క్ ఫోర్సుకు జీవం ● పోలీసు-అటవీ శాఖల సమన్వయం ప్రధానం ●ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధంపై అటవీ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి 'ఎర్రచందనం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద. పర్యావరణపరంగానూ, ఆధ్యాత్మికంగానూ, ఆర్థికంగానూ దీనికి ఉన్న ప్రాధాన్యం అపారమైంది. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలి. ఎర్ర చందనం విక్రయాల ద్వారా సమకూరే ఆదాయంలో నిర్దేశిత శాతం ఎర్ర చందనం విత్తనాలు జల్లడం, ఎర్ర చందనం వనాలు అభివృద్ధి, సంరక్షణకు కేటాయించే ఆలోచన చేస్తున్నాము' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగ కూడా అక్రమంగా బయటకు వెళ్లకూడదనీ, దీని కోసం ఓ పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. వ్యవస్థలన్నీ సమన్వయంతో పని చేస్తే అక్రమార్కుల ఆటకట్టించడం అసాధ్యం కాదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొన్న కింగ్ పిన్స్ ను చట్టం ముందు నిలపడానికి ప్రత్యేక బృందాలను పోలీసు-అటవీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెట్లను నరకడానికి వస్తున్న కూలీలు, మేస్త్రీలు, సూపర్ వైజర్లు, గోదాము కీపర్లు వంటి కిందిస్థాయి వారిని గుర్తించి, వారికి చట్టంపై అవగాహన కల్పించి కౌన్సిలింగ్ చేసి, ఇతర ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. పవన్ కళ్యాణ్ శనివారం మధ్యాహ్నం అటవీశాఖ ఉన్నతాధికారులతో ఎర్ర చందనం పరిరక్షణ, అక్రమ రవాణా నిరోధానికి ఉన్న మార్గాలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా పనవ్ కళ్యాణ్ మాట్లాడుతూ... "2015లో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లోనే దీని కోసం ప్రత్యేకంగా ఆలోచించి రెడ్ సాండర్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. కార్యకలాపాలను విస్తృతం చేశారు. ఐజీ స్థాయి అధికారిని టాస్క్ ఫోర్స్ కు నియమించి, అటవీ-పోలీసు అధికారులతో ప్రత్యేకంగా దళం ఏర్పాటు చేయించి ముందుకు వెళ్లారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత టాస్క్ ఫోర్సును ఓ పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేశారు. తత్ఫలితంగా అక్రమ రవాణాకు ద్వారాలు తెరిచినట్లయింది. ఫలితంగానే 2019-24 మధ్య లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికి అక్రమంగా తరలించారు. నేను ఇటీవల సందర్శించిన తిరుపతిలోని 8 గోదాముల్లో 2,63,267 ఎర్రచందనం దుంగలున్నాయి. కేవలం పట్టుబడిన దుంగలను బట్టి చూస్తేనే సుమారు 2 లక్షల చెట్లు నరికినట్లు అర్థమవుతోంది. మరి



అక్రమ మార్గాల్లో ఎన్ని లక్షల చెట్లను నరికివేశారో ఊహకు అందటం లేదు.ఎర్రచందనం అనేది పర్యావరణహితమైన చెట్టు. అత్యంత పటిష్టంగా శేషాచలం అడవుల్లో మాత్రమే పెరిగే అరుదైన వృక్షం. ఇక నుంచి ఎర్రచందనం ఒక్క దుంగ కూడా బయటకుపోకుండా చేయాలి. దీనికి మన ముందున్న దారులన్నీ వినియోగించుకుందాం. మళ్లీ టాస్క్ ఫోర్సుకు జీవం పోసి, అక్రమ రవాణా నిరోధించే ప్రణాళికపై ముఖ్యమంత్రి తో మాట్లాడుతాను. స్మగ్లర్లపై పెట్టిన కేసుల్లోనూ న్యాయస్థానాల నుంచి వేగంగా తీర్పులు రావడం శుభసూచకం.

## స్థిరత్వమే భారత శక్తి!

ప్రపంచ దేశాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశం మాత్రం తన రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ నిలబడింది. ఈ స్థిరత్వానికి అతి ముఖ్యమైన పునాది భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కావడం. మూడు దశాబ్దాల రాజకీయ అస్థిరత తర్వాత, ఇటీవల కాలంలో దేశ ప్రజలు బలమైన, స్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ఈ స్థిరత్వానికి ప్రధాన కారణం. మెజారిటీ ప్రభుత్వాలు విధానాలను స్థిరంగా అమలు చేయడానికి, దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించడానికి అవకాశం ఇస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల పంపిణీ ఉన్నప్పటికీ, బలమైన కేంద్ర ప్రభుత్వం దేశ సమగ్రతను, పాలనా స్థిరత్వాన్ని కాపాడుతోంది. రాజకీయ జోక్యం లేకుండా పనిచేసే స్వతంత్ర న్యాయ వ్యవస్థ పౌరుల హక్కులను, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ చట్ట పాలనను నిలబెడుతోంది. విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు ఉన్నప్పటికీ, రాజ్యాంగం కల్పించిన లౌకిక, ప్రజాస్వామ్య లక్షణాలు దేశ ప్రజలందరినీ ఏకతాటిపై నడిపిస్తున్నాయి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం ఇప్పుడు ప్రధాన ధృవంగా ఎదుగుతోంది. 1990ల ప్రారంభంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, ఆ తర్వాత వివిధ ప్రభుత్వాలు అమలు చేసిన మార్కెట్ ఆధారిత విధానాలు దీనికి తోడ్పడ్డాయి. కరోనా వంటి సంక్షోభాల తర్వాత కూడా, భారత్ 7 శాతానికి పైగా వృద్ధిరేటుతో వేగంగా పుంజుకుంది. ఐటీ, సాఫ్ట్వేర్ సేవలు వంటి వాటి ఎగుమతిలో భారత్ ముందంజలో ఉంది, అలాగే నైపుణ్యం కలిగిన యువ శ్రామిక శక్తి కారణంగా ఈ సేవారంగం మరింత బలోపేతమవుతోంది. జీఎస్టీ వంటి ఏకీకృత పన్ను విధానాలు, మౌలిక సదుపాయాల (రోడ్లు, విమానాశ్రయాలు) అభివృద్ధికి భారీగా పెట్టుబడులు పెట్టడం వల్ల దేశంలో వ్యాపార వాతావరణం మెరుగుపడుతోంది. యూపీఐ వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసి, పారదర్శకతను పెంచాయి. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశీయ తయారీని ప్రోత్సహించడం, అంతర్జాతీయ సంస్థలను భారత్లో పెట్టుబడులు పెట్టేలా ఆకర్షించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టమవుతోంది.

భారతదేశం తన చుట్టూ ఉన్న అనేక పొరుగు దేశాలలో రాజకీయ అనిశ్చితి, తీవ్రమైన ఆర్థిక సంక్షోభాలు, అంతర్గత ఘర్షణలు వంటి పరిస్థితులను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ, గతంతో పోలిస్తే, ఈ అస్థిరత ప్రభావం భారతదేశం యొక్క మొత్తం స్థిరత్వంపై తక్కువగా ఉంది. దీనికి ప్రధాన కారణం, భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండటం. సుదృఢమైన దేశీయ మార్కెట్, పెరుగుతున్న విదేశీ మారక ద్రవ్య నిల్వలు మరియు బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ కారణంగా, శ్రీలంక లేదా పాకిస్తాన్లో జరిగే ఆర్థిక సంక్షోభాల తరహా ప్రభావాన్ని భారత ఆర్థిక వ్యవస్థ తట్టుకోగలుగుతోంది. దేశీయ ఆర్థిక పటిష్టత, జీ-20 వంటి ప్రపంచ వేదికలపై భారత ప్రభావం పెరగడం, అంతర్జాతీయ ఆర్థిక భాగస్వామ్యాలు స్థిరంగా ఉండటం వల్ల, పొరుగు దేశాల సంక్షోభాల నుండి వచ్చే ప్రతికూల ఆర్థిక పర్యవసానాలను భారత్ సమర్థవంతంగా దూరం చేసుకోగలుగుతోంది.

రాజకీయ, ఆర్థిక స్థిరత్వంతో పాటు, భద్రత, సామాజిక రంగాల్లో కూడా భారతదేశం స్థిరత్వాన్ని సాధించడానికి కృషి చేస్తోంది. పొరుగు దేశాల నుండి ఎదురయ్యే ఉగ్రవాదం, సరిహద్దు వివాదాల విషయంలో భారత్ ఇకపై మౌనంగా ఉండటం లేదుబీ సర్జికల్ స్ట్రైక్లు వంటి కఠిన చర్యల ద్వారా దేశ భద్రతను కాపాడుతోంది. స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతను మెరుగుపరచడం, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడం ద్వారా సామాజిక స్థిరత్వాన్ని పెంచుతున్నారు. పేదరికం నుంచి బయటపడిన కోట్లాది మంది ప్రజలు మధ్యతరగతిగా మారడం, వారి కొనుగోలు శక్తి పెరగడం కూడా ఆర్థిక చక్రానికి బలం చేకూరుస్తోంది. ముగింపులో, భారతదేశం తన ప్రజాస్వామ్య విలువలు, యువ జనాభా, విధానపరమైన స్థిరత్వం మరియు నిరంతర ఆర్థిక సంస్కరణల కలయికతో ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన, స్థిరమైన దేశంగా నిలబడగలుగుతోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు, భాగస్వామ్య దేశాలకు నమ్మకాన్ని, స్థిరత్వాన్ని అందిస్తోంది.

భారతదేశం కేవలం అంతర్గతంగానే కాకుండా, అంతర్జాతీయ వేదికపై కూడా స్థిరమైన, పటిష్టమైన వైఖరిని అవలంబిస్తోంది. భారతదేశం తన విదేశాంగ విధానంలో 'ముందుగా పొరుగు దేశాలు' అనే సిద్ధాంతాన్ని అనుసరిస్తూ, ప్రాంతీయ స్థిరత్వానికి కట్టుబడి ఉంది. అలాగే, క్వాడ్ వంటి కూటముల్లో క్రియాశీలకంగా పాల్గొనడం ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్వేచ్ఛాయుత వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ వ్యూహాత్మక స్థిరత్వం కారణంగానే, ప్రపంచంలోని ప్రధాన శక్తులు (అమెరికా, యూరప్, రష్యా వంటివి) భారతదేశంతో బలమైన మరియు దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి ఆసక్తి చూపుతున్నాయి. సరిహద్దు సవాళ్లు ఉన్నప్పటికీ, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తూ, అంతర్జాతీయ నియమాలను గౌరవించే ఒక బాధ్యతాయుతమైన శక్తిగా భారత్ నిలబడుతోంది. ఈ స్థిరమైన విదేశాంగ విధానం, ప్రపంచంలో భారత్కు ఒక విశ్వసనీయమైన ఆర్థిక, వ్యూహాత్మక భాగస్వామిగా స్థానాన్ని కల్పించింది.

దేశ స్థిరత్వాన్ని పెంచడంలో సాంకేతిక రంగం గణనీయమైన పాత్ర పోషిస్తోంది. డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, పౌరులు మరియు వ్యాపారాల మధ్య వ్యవహారాలు పారదర్శకంగా, వేగంగా మారుతున్నాయి. ఆధార్, యూపీఐ వంటి వ్యవస్థలు ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన డిజిటల్ ప్లాట్ఫామ్లలో ఒకటిగా నిలిచాయి. ఇవి ఆర్థిక చేరికను పెంచడం ద్వారా సామాజిక-ఆర్థిక అసమానతలను తగ్గించడానికి తోడ్పడుతున్నాయి. అలాగే, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో సాధిస్తున్న స్థిరమైన విజయాలు (చంద్రయాన్, ఆదిత్య ఎల్1 వంటివి) దేశీయ శాస్త్ర సాంకేతిక సామర్థ్యానికి, నైపుణ్యానికి నిదర్శనం. ఈ సాంకేతిక పురోగతి, విద్య, ఆరోగ్యం మరియు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత స్థిరంగా అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఈ విధంగా, సాంకేతికత ద్వారా సాధించిన పారదర్శకత, సామర్థ్యం దేశంలో పాలనా స్థిరత్వానికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతున్నాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరంలో భారత వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా లేదా 6.5-7 శాతం మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఈ వృద్ధి రేటు, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ను ఒకటిగా నిలబెడుతోంది. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం, బ్యాంకింగ్ మరియు ఆర్థిక రంగం అద్భుతమైన పనితీరును కనబరచడం, మరియు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రెమిటెన్స్ (120 బిలియన్ డాలర్లు) గ్రహీతగా భారత్ నిలబడటం వంటి అంశాలు దేశ ఆర్థిక స్థిరత్వానికి, పటిష్టతకు నిదర్శనం.

స్థూలంగా చూస్తే, భారతదేశం యొక్క స్థిరత్వం అనేది కేవలం రాజకీయ నాయకత్వంపై మాత్రమే ఆధారపడలేదు. బలమైన ప్రజాస్వామ్య సంస్థలు, వృద్ధి చెందుతున్న యువ ఆర్థిక వ్యవస్థ, నిరంతర సాంకేతిక ఆవిష్కరణలు మరియు సమతుల్య అంతర్జాతీయ సంబంధాలు కలిసికట్టుగా దేశాన్ని ముందుండి నడిపిస్తున్నాయి. ఈ బహుముఖ స్థిరత్వ విధానం కారణంగానే, ప్రపంచంలోని ఏ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశం కంటే కూడా భారత్ భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి, ప్రపంచ శక్తిగా ఎదగడానికి స్థిరమైన మార్గంలో పయనిస్తోంది.

# ఐదు రాష్ట్రాల ఎన్నికలు .. జాతీయ సవాల్!



- ఎన్డిఏ శ్రేణులలో మరింత విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని నింపిన బీహార్
- ఇకపై భౌగోళిక, రాజకీయాల ప్రాతిపదికన బీజేపీ ప్రతిచోటా వేర్వేరు వ్యూహాల అమలు
- ప్రతి రాష్ట్రంలోనూ పార్టీ తన బలాన్ని, నిర్మాణాన్ని పెంచుకునే దిశగా అడుగులు
- బీజేపీ సమర్థవంతమైన పాలన అందిస్తేనే ఫలితాలందుతాయంటున్న నేతలు
- విపక్ష కూటమికి కనీస ఓట్లు అందకుండా ఉండేలా ప్రచారాలకు నిర్ణయం

తేజస్విని
హైదరాబాద్

2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయం, 2026లో జరగబోయే అసోం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులలో మరింత విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని నింపింది. బీహార్లో ప్రాంతీయ సవాళ్లు ఉన్నా స్థిరమైన పనితీరు కనబరచడం వల్ల, బీజేపీ తన జాతీయ అజెండాను, ప్రధాని నరేంద్ర మోదీ యొక్క అభివృద్ధి దార్శనికతను ఈ ఐదు రాష్ట్రాల్లో కూడా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సిద్ధమవుతోంది. ఈ రాష్ట్రాలు భౌగోళికంగా, రాజకీయంగా విభిన్నమైనవి కాబట్టి, బీజేపీ ప్రతిచోటా వేర్వేరు వ్యూహాలను అమలు చేయనుంది. ఇక్కడ ముఖ్యంగా సంస్థాగత బలాన్ని పెంచడం, స్థానిక నాయకులను ప్రోత్సహించడం, మరియు సామాజిక వర్గాలను ఏకీకృతం చేయడం వంటి అంశాలపై దృష్టి పెడుతుంది. బీహార్లో చూపిన స్థిరత్వం, జాతీయ నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ఈ రాష్ట్రాల్లో కూడా ఓట్లుగా మార్చుకోవాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి రాష్ట్రంలోనూ పార్టీ తన బలాన్ని, నిర్మాణాన్ని పెంచుకోవడానికి, స్థానిక సమస్యలను జాతీయ అభివృద్ధి అజెండాతో ముడిపెట్టడానికి కృషి చేయనుంది.

**అస్సాం** అస్సాంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ నేతృత్వంలోని బీజేపీ కూటమి అధికారంలో ఉంది. 2026 ఎన్నికల కోసం బీజేపీ సమర్థవంతమైన పాలన, వరద నియంత్రణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెడుతుంది. అలాగే, అక్రమ వలసలు మరియు పౌరసత్వ చట్టం (సిటిజెన్షిప్ యాక్ట్) అమలు వంటి అంశాలపై కఠిన వైఖరిని కొనసాగించడం ద్వారా ఓటర్లను ఆకర్షించాలని చూస్తోంది. ఈ రాష్ట్రంలో బీజేపీకి బలంగా పుంజుకొని తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

బీజేపీకి ఇక్కడ ప్రధాన పోటీ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) కూటమి నుంచి ఉంది. కాంగ్రెస్ స్థానిక నాయకుడు గౌరవ్ గొగోయ్ నేతృత్వంలో ప్రభుత్వ వ్యతిరేకతను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఏఐయూడీఎఫ్ ముఖ్యంగా ముస్లిం ఓటు బ్యాంకుపై ఆధారపడి బలంగా ఉంది. ఈ ప్రతిపక్షాలు ఒక కూటమిగా ఏర్పడితే, బీజేపీకి పోటీ పెరుగుతుంది. అయితే, ఈ రెండు పార్టీల ఓటు బేస్లు వేరుగా ఉండటం, వాటి మధ్య పొత్తు విషయంలో స్థిరత్వం లేకపోవడం బీజేపీకి లాభిస్తుంది. బీజేపీకి సంస్థాగత నిర్మాణం చాలా బలంగా ఉంది. స్థానిక పార్టీలైన అసోం గణ పరిషత్ (ఏజీపీ), యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్) వంటి వాటితో స్థిరమైన పొత్తును కొనసాగించడం బీజేపీకి మరో బలం. ప్రధాని మోదీ యొక్క జాతీయ అజెండా, ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ యొక్క బలమైన స్థానిక నాయకత్వం కలయిక బీజేపీకి విజయావకాశాలను మెరుగుపరుస్తున్నాయి.

**పశ్చిమ బెంగాల్** పశ్చిమ బెంగాల్లో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ బలంగా ఉండటంతో, బీజేపీకి ఇది పెద్ద సవాలుగా ఉంది. టీఎంసీ తన బలమైన స్థానిక సంస్థాగత నిర్మాణం, 'దీదీ' (మమతా బెనర్జీ) ఇమేజ్ మరియు మహిళా ఓటర్ల మద్దతుతో అధికారంలో కొనసాగాలని చూస్తోంది. టీఎంసీకి ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత, అవినీతి ఆరోపణలను బీజేపీ ప్రధానంగా ప్రచారం చేయాలని భావిస్తోంది. బీజేపీ తన ఎన్నికల ప్రచారాన్ని జాతీయవాద భావనలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కేంద్రీకరిస్తుంది. 2021 ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన బలమైన ఓటు బ్యాంకు (సుమారు 38 శాతం)ను స్థిరంగా నిలబెట్టుకోవడంపై దృష్టి పెడుతుంది. హిందూ ఓటు బ్యాంకును ఏకీకృతం చేయడానికి, ముఖ్యంగా మాతువా వంటి సామాజిక వర్గాలను ఆకర్షించడానికి కృషి చేస్తుంది.

ఇక్కడ లెఫ్ట్ ఫ్రంట్ (వామపక్షాలు) మరియు కాంగ్రెస్ కూడా బలహీనంగా ఉన్నప్పటికీ, అవి బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చడంలో కీలకపాత్ర పోషించవచ్చు. బెంగాల్లో బీజేపీ గెలవడానికి అవకాశాలు తక్కువగా ఉన్నా, టీఎంసీకి గట్టి పోటీ ఇచ్చి ప్రధాన ప్రతిపక్షంగా నిలబడటానికి కృషి చేస్తుంది. టీఎంసీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**తమిళనాడు** తమిళనాడులో బీజేపీకి ఎదురయ్యే సవాళ్లు చాలా కఠినమైనవి. ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), అన్నా డీఎంకే వంటి బలమైన ప్రాంతీయ పార్టీల ప్రభావం ఇక్కడ అధికం. ప్రస్తుతం అధికారంలో ఉన్న డీఎంకే, ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో బలమైన కూటమి, సమర్థవంతమైన పాలన మరియు సంక్షేమ పథకాల ద్వారా ఓటర్లను ఆకర్షిస్తోంది. అన్నా డీఎంకే బలమైన ప్రతిపక్షంగా ఉంది. సినీ నటుడు విజయ్ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ కూడా ఓట్లను చీల్చే అవకాశం ఉంది. బీజేపీ ఇక్కడ సొంతంగా గెలవడానికి ప్రయత్నించకుండా, అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకోవడం ద్వారా బలమైన కూటమిగా ఏర్పడాలని చూస్తుంది. జాతీయ అభివృద్ధి, శాంతి భద్రతలు మరియు తమిళ సంస్కృతికి గౌరవం వంటి అంశాలను ప్రచారం చేయాలని భావిస్తోంది.

తమిళనాడు రాజకీయాలు ప్రాంతీయతత్వం, భాషా అంశాల చుట్టూ తిరుగుతాయి కాబట్టి, జాతీయ పార్టీగా బీజేపీకి గెలిచే అవకాశాలు తక్కువ. డీఎంకే లేదా అన్నా డీఎంకే కూటమే మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి. బీజేపీ తన ఓటు శాతాన్ని పెంచుకోవడం, కూటమిలో ఎక్కువ సీట్లు గెలుచుకోవడం వంటి అంశాలపైనే ప్రధానంగా దృష్టి పెడుతుంది. తమిళనాడులో బీజేపీ ఎప్పటి నుంచో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఇది బీజేపీకి అత్యంత కఠినమైన రాష్ట్రం. బీజేపీ ఇక్కడ సంస్థాగత బలాన్ని పెంచుకోవడానికి, యువతను, కొత్త ఓటర్లను ఆకర్షించడానికి సాంకేతికత, అభివృద్ధి వంటి అంశాలను ఉపయోగించుకోవచ్చు. బీజేపీ తమిళ సంస్కృతిని గౌరవిస్తూ, హిందీ వ్యతిరేకతను తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుంది. అయినప్పటికీ, డీఎంకే లేదా అన్నా డీఎంకే కూటమే గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. అయితే, పార్టీ బలం పెరిగితే, అది భవిష్యత్తుకు శుభసూచకం అవుతుంది. ఒకానొక ప్రచారంలో, గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, "తమిళనాడులో కమలం వికసించకపోయినా, మా అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మనసులలో వికసించాయి. భవిష్యత్తులో ఈ రాష్ట్రం కూడా బీజేపీని ఆదరిస్తుంది" అని చెప్పారు. ఏదేమైనా తమిళనాడు మాత్రం కమలానికి కష్టమైన రాష్ట్రమే.

**కేరళ** కేరళలో వామపక్ష ప్రజాస్వామ్య ఫ్రంట్ (ఎల్డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) మధ్యే ప్రధానంగా పోటీ ఉంటుంది. ఈ రెండు కూటములు బలమైన సంస్థాగత నిర్మాణాన్ని, సాంప్రదాయ ఓటు బ్యాంకును కలిగి ఉన్నాయి. ఎల్డీఎఫ్ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నాయకత్వంలో స్థిరమైన పాలన అందించడానికి ప్రయత్నిస్తే, యూడీఎఫ్ ప్రభుత్వ వ్యతిరేకత మరియు యువ నాయకత్వంతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తుంది. బీజేపీ కేరళలో సామాజిక సమీకరణాలు, ముఖ్యంగా క్రైస్తవ, హిందూ ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తుంది. కేంద్ర మంత్రి అమిత్ షా ఇప్పటికే 2026లో బీజేపీ కేరళలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "కేరళలో యూడీఎఫ్-ఎల్డీఎఫ్ పాలన అంతం కావాల్సిన సమయం ఆసన్నమైంది. 2026లో బీజేపీ కేరళకు నాయకత్వం వహిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు పార్టీలో ఉత్సాహాన్ని నింపాయి.

బీజేపీ రాష్ట్రంలో 'ఎమర్జింగ్ ఫోర్స్'గా నిలబడటానికి, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, పాలనా లోపాలను ప్రధానంగా ప్రచారం చేస్తుంది. అయినప్పటికీ, బీజేపీకి గెలిచే అవకాశాలు లేవు, కానీ తన ఓటు శాతాన్ని 20 శాతానికి పైగా పెంచుకుని, అసెంబ్లీ లో ప్రాతినిధ్యాన్ని పెంచుకోవడానికి కృషి చేస్తుంది. కేరళలో కూడా ఎల్డీఎఫ్ లేదా యూడీఎఫ్ కూటమి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ బిజెపి వ్యూహాలతో నెమ్మదిగా విజయం వైపు పయనిస్తుంది కనుక ఈ రాబోయే ఎన్నికల్లో కూడా బలాన్ని నిరూపించుకునే ప్రయత్నాలు చేయొచ్చు.

**పుదుచ్చేరి** పుదుచ్చేరి ఒక చిన్న కేంద్రపాలిత ప్రాంతం కాబట్టి, ఇక్కడ బీజేపీకి గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. ఇక్కడ ఆల్ ఇండియా ఎన్.ఆర్. కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్సీ) తో కలిసి బీజేపీ ప్రస్తుతం అధికారంలో ఉంది. ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి మరియు బీజేపీ మధ్య స్థిరమైన సమన్వయం కొనసాగుతోంది. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నందున, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు ఇక్కడ బీజేపీకి ప్లస్ పాయింట్. పుదుచ్చేరిలో ప్రధాన ప్రతిపక్షం డీఎంకే మరియు కాంగ్రెస్ పార్టీలు కలిసి బలంగా పోటీ చేస్తాయి. ఈ కూటమి ముఖ్యంగా స్థానిక సంస్థాగత బలం, సాంప్రదాయ ఓటర్లపై ఆధారపడుతుంది. ఈ రెండు కూటముల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశం ఉంది. పుదుచ్చేరిలో బీజేపీ కూటమి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు బలంగా ఉన్నాయి. ఎందుకంటే, బీజేపీ ఇక్కడ మిత్రపక్షాలతో కలిసి బలంగా పోటీ చేస్తుంది మరియు కేంద్ర ప్రభుత్వ మద్దతు పూర్తిగా ఉంటుంది. పుదుచ్చేరిలో ప్రాంతీయ అంశాల కంటే, కేంద్ర ప్రభుత్వ ప్రభావం ఎన్నికల ఫలితాలపై ఎక్కువగా ఉంటుంది.

2026లో జరగబోయే ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలపై కీలకమైన ప్రభావాన్ని చూపనున్నాయి. ఈ రాష్ట్రాలు భిన్నమైన రాజకీయ సంస్కృతులు, సామాజిక సమీకరణాలు కలిగినవి కాబట్టి, వాటి ఫలితాలు జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) యొక్క రాజకీయ బలాన్ని, వ్యూహాన్ని పరీక్షించనున్నాయి. ముఖ్యంగా, బీజేపీ విజయం సాధించే ప్రతి రాష్ట్రం, పార్టీ యొక్క జాతీయ విస్తరణ సిద్ధాంతానికి మరింత బలాన్ని చేకూర్చి, రాబోయే సాధారణ ఎన్నికలకు పార్టీ యొక్క ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. అసోం, పుదుచ్చేరి వంటి రాష్ట్రాల్లో బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకుంటే, అది స్థిరమైన పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తుంది. కానీ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో బీజేపీ తన బలాన్ని పెంచుకోగలిగినా లేదా స్వల్పంగా ఓడిపోయినా, ఆ రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి జాతీయ స్థాయిలో బీజేపీకి మరింత కఠినమైన ప్రణాళికలు అవసరమని తెలుస్తుంది.

ఈ ఐదు రాష్ట్రాల ఫలితాలు భారతదేశం యొక్క ఉన్నత సభ అయిన రాజ్యసభలో కూడా రాజకీయ సమీకరణాలను మార్చనున్నాయి. రాష్ట్ర శాసనసభ సభ్యుల సంఖ్య ఆధారంగానే రాజ్యసభ సభ్యులు ఎన్నికవుతారు. 2026లో దాదాపు 75 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగుస్తుంది. ఈ ఎన్నికల ద్వారా రాష్ట్రాల్లో ఎక్కువ స్థానాలను గెలుచుకున్న పార్టీలు లేదా కూటములు రాజ్యసభలో తమ బలాన్ని పెంచుకోగలుగుతాయి. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్, తమిళనాడులో గెలుపొందిన పార్టీలు రాజ్యసభలో ఆ స్థానాలను నిలబెట్టుకోగలిగితే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి రాజ్యసభలో చట్టాల ఆమోదం విషయంలో ప్రతిపక్షాల నుంచి సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల కీలకమైన జాతీయ చట్టాలను ఆమోదించుకోవడానికి బీజేపీ తన మిత్రపక్షాలు, ఇతర చిన్న పార్టీలతో మరింత సమన్వయం చేసుకోవాల్సి వస్తుంది.

మరోవైపు, ఈ ఎన్నికల ఫలితాలు జాతీయ స్థాయిలో ప్రతిపక్షాల ఐక్యతకు లేదా విచ్ఛిన్నానికి దారితీయవచ్చు. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్రాలలో బలమైన విజయాన్ని సాధిస్తే, అవి జాతీయ స్థాయిలో తమ డిమాండ్లను, శక్తిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తాయి. ముఖ్యంగా, పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ లేదా తమిళనాడులో డీఎంకే బలంగా గెలిస్తే, అవి జాతీయ ప్రతిపక్ష కూటమితో చర్చలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఫలితాలు ప్రతిపక్షాలకు ఒక కొత్త దిశానిర్దేశాన్ని అందించి, బీజేపీకి వ్యతిరేకంగా ఒక ఐక్య వేదికను నిర్మించడానికి ప్రేరణగా నిలబడవచ్చు. మొత్తంగా, 2026 రాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఆయా రాష్ట్రాల రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయించడంతో పాటు, జాతీయ స్థాయిలో బీజేపీకి ఎదురుగా ప్రతిపక్షాల బలం, రాజ్యసభలో శక్తి మరియు సమాఖ్య వ్యవస్థలో కేంద్ర-రాష్ట్రాల సంబంధాల భవిష్యత్తును కూడా ప్రభావితం చేయనున్నాయి.

# బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎక్కడ?



- తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన నాయకుడు కనపడట్లే
- ప్రచారానికి దూరంగా ఉండటం ఒక పెద్ద రాజకీయ తప్పిదం
- ప్రతి సభలో, ప్రతి వీధిలో "పెద్దాయన ఎక్కడ?" అనే ప్రశ్న
- అయినా మేలుకోని పార్టీ అధిష్టానగణం
- ఫలితం బీఆర్ఎస్ను వణికించిన జూబ్లీహిల్స్

ఫిరోజ్ ఖాన్
9640466464

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం బీఆర్ఎస్ పార్టీ శిబిరాన్ని కుదిపింది నిజమే! అయితే, అధికార కాంగ్రెస్కు వచ్చిన సన్నని గెలుపు అసలు సిసలు రాజకీయాన్ని దాచిపెట్టింది. తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన నాయకుడు కేసీఆర్ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండటం ఒక పెద్ద రాజకీయ తప్పిదం. శ్రేణులు, ప్రజలు ఎంతగా ఎదురుచూసినా, 'పెద్దాయన గర్జన' లేని లోటు భావోద్వేగంగా ఓటర్లను దూరం చేసింది. కేటీఆర్తో పాటు మాజీ మంత్రులు ఎంతగా శ్రమించినా, ఆత్మ లేని దేహంలా ప్రచారం నిస్తేజమైంది. ఓటమి కేవలం స్థానిక అంశం కాదు, కేసీఆర్ వంటి 'ముఖ విలువ' ఉన్న నాయకుడు లేకపోతే, ప్రజల గుండెల్లో పార్టీ ప్రాభవం నిలబడదనే స్పష్టమైన రాజకీయ సందేశం. గణాంకాలు చూస్తే.. ఇక్కడే అసలు రహస్యం బయటపడింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దాదాపు నలభై ఎనిమిది శాతం (48%) వ్యతిరేక ఓటు పడింది. ఈ ఫలితం అధికారంలో ఉన్న కాంగ్రెస్కు ఏ మాత్రం గెలుపు కాదు, ఇది ప్రజలు ఇచ్చిన తీవ్ర హెచ్చరికగా ప్రతిపక్షం బలంగా చెబుతోంది. పునరుద్ధరణ మార్గం కోసం కేసీఆర్ మళ్లీ జనం మధ్యకు రావాలనేది బీఆర్ఎస్కు ఎదురైన భవిష్యత్తు సవాలు.

**నాయకత్వ శూన్యతే ప్రధాన కారణం..**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం బీఆర్ఎస్ నాయకత్వానికి, శ్రేణులకు ఊహించని షాక్ను ఇచ్చింది. పార్టీ గెలుపుపై నమ్మకంగా ఉన్న సందర్భంలో పరాజయం, రాబోయే రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంది. ఓటమికి కారణాలపై అంతర్గత చర్చలు జోరుగా సాగుతున్నా, విశ్లేషకులు చెబుతున్న ప్రధాన అంశం ఒక్కటే.. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రచారంలో పాల్గొనకపోవడమే పరాజయానికి మూల కారణం. తెలంగాణ ఉద్యమానికి చిహ్నంగా నిలిచిన కేసీఆర్ బైపోల్ ప్రచార వేదికలపై కనిపించకపోవడం పార్టీ కేడర్లో తీవ్ర నిరాశను నింపింది.

**పెద్దాయన గర్జన కరువైంది..**

ప్రచారం సాగుతున్న ప్రతి సభలో, ప్రతి వీధిలో "పెద్దాయన ఎక్కడ?" అనే ప్రశ్న వినిపించింది. "కేసీఆర్ లేని బీఆర్ఎస్ అంటే ఆత్మ లేని శరీరం లాంటిది" అనే పార్టీ శ్రేణుల నినాదం, నాయకత్వ శూన్యతను ప్రతిబింబిస్తోంది. కేటీఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ వంటి కీలక నేతలు ఎంతగా శ్రమించినా, కేసీఆర్ లాంటి నాయకుడి ఉనికి, ఆయన గర్జన లేకపోవడంతో ప్రచారం ఉత్సాహాన్ని కోల్పోయింది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడి 'ముఖ విలువ' ఎన్నికల మైదానంలో కనబడకపోవడం ఆ ప్రభావాన్ని ఓటమి దిశగానే నడిపించింది.

**అంతర్గత సమీకరణాలు..**

పార్టీలో ప్రస్తుతం నిర్ణయాధికారం ఎక్కువగా కేటీఆర్ చేతుల్లోకి వెళ్లిందనే భావన పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. కేసీఆర్ను చూడటానికి సైతం అనుమతులు అవసరమవుతున్నాయన్న విమర్శలు, సీనియర్లలో ఒక మానసిక దూరాన్ని సృష్టించాయి. ఇది పార్టీ లోపల, వెలుపల అనేక గందరగోళాలకు దారితీసింది. ఒకప్పుడు ఉద్యమంతో ఉరకలు వేసిన కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గడం, పార్టీపై ప్రజల విశ్వాసం సన్నగిల్లడానికి మరో కారణంగా చెప్పవచ్చు.

**దాగి ఉన్న ప్రజా వ్యతిరేకత..**

జుబ్లీ ఉపఎన్నిక ఫలితంలో ఒక విశ్లేషణాత్మక సత్యం దాగి ఉంది. అధికార కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50.38 శాతం ఓట్లతో గెలిచినా, ప్రతిపక్ష బీఆర్ఎస్ (38.13 శాతం), బీజేపీ (8.76 శాతం)లకు పడిన ఓట్లు, ఇతరుల ఓట్లు కలిపితే, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాదాపు 48 శాతం ఓటు పడింది. ఇది కేవలం బీఆర్ఎస్ ఓటమి మాత్రమే కాదు, అధికారం అనుభవిస్తున్న కాంగ్రెస్కు వచ్చిన సన్నని మెజారిటీపై ప్రజలకు నమ్మకం లేదనే వాస్తవాన్ని చాటింది.

**చరిత్ర చెప్పే పాఠం..**

గతంలో, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, మునుగోడు వంటి ఉపఎన్నికలలో 35 శాతం పైన వ్యతిరేక ఓటు వచ్చినప్పుడే రాష్ట్రంలో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు స్పష్టమైంది. ఇప్పుడు, రెండు సంవత్సరాలు కూడా పూర్తికాకముందే, ఒక ఉపఎన్నికలో నలభై ఎనిమిది శాతం ప్రజా వ్యతిరేకత బయటపడటం, కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో అధికారం నిలబడదని హెచ్చరిక పంపుతోంది. ఫలితం తాత్కాలికమే అయినా, ఈ భారీ వ్యతిరేకతను అధికార పక్షం విస్మరించడానికి వీలు లేదు.

**క్షేత్రస్థాయిలో వైఫల్యం..**

స్థానిక ప్రచారం విషయానికి వస్తే, ప్రతిపక్ష పార్టీల అధిష్ఠానం ప్రత్యేక బాధ్యతలను అప్పగించిన ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు తీవ్రంగా శ్రమించినప్పటికీ, పట్టణ ఓటర్ల మద్దతును కూడగట్టడంలో విఫలమయ్యారన్న విమర్శలు వచ్చాయి. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, స్థానిక అంశాలను హైలైట్ చేయడంలోనూ నేతలు ఆశించినంత ప్రభావం చూపలేకపోయారు. వీరి కృషికి తగిన ఫలితం దక్కలేదు.

**పునరుద్ధరణకు నాయకత్వమే కీలకం..**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీఆర్ఎస్కు ఇచ్చిన సందేశం నిస్సందేహంగా నాయకుడు ప్రజల మధ్య లేకపోతే, ప్రజలు పార్టీకి దూరమవుతారు. నాయకత్వం, ప్రజల గుండెల్లో ఉన్న పార్టీ ప్రాభవం మధ్య ఏర్పడిన దూరాన్ని తగ్గించుకోవడం బీఆర్ఎస్ ముందున్న తక్షణ సవాలు. ఒక వృద్ధ కార్యకర్త అన్నట్లు, "మా పెద్దాయన ఒక్కసారి వచ్చి సభలో మాట్లాడుంటే వాతావరణమే మారిపోయేది." ఆ భావోద్వేగ స్థితిని పార్టీ ఇప్పుడు అర్థం చేసుకోవాలి. కేసీఆర్ మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి, పూర్వపు ఉత్సాహాన్ని పునరుద్ధరించగలరా, లేక కేటీఆర్ ఆధ్వర్యంలో పార్టీ కొత్త మార్గంలో ముందుకు సాగుతుందా అనేది తెలంగాణ రాజకీయాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఈ జూబ్లీహిల్స్ తీర్పు ఒక రాజకీయ సూచికగా నిలిచి, పార్టీకి పునరుద్ధరణకు నాయకత్వమే కీలకం అనే పాఠాన్ని ఘంటాపథంగా చెప్పింది.

# ఆధునిక యుగంలో కొరవడుతున్న స్నేహ బంధాలు

స్నేహం ఒక మధురం, కానీ మధురజ్ఞాపకంగా మిగిలిపోయే పరిస్థితులు దాపురించాయి నేటి ఆధునిక యుగంలో, నాటి స్నేహాలు మనస్సును మాత్రమే చూసేవి, స్థాయి, హోదాలు కనిపించేవి కాదు. పెద్ద తప్పు జరిగినా మనస్సులో దాచుకునేవాళ్ళు, ఎక్కడ కలిసినా మనసుపొర్తిగా బావాలు పంచుకునేవాళ్ళు, తప్పు చేస్తే గురువులా హితబోధ చేసేవాళ్ళు, సన్మార్గంలో మారడానికి చేయుత నిచ్చేవాళ్ళు, పొరపాట్లు జరిగినా సర్దుకుపోయేవాళ్లు. నేటి ఆధునిక సమాజంలో స్నేహం అంటేనే ఒక వ్యాపారం, ఆస్తులు, అంతస్తులు, హోదాలు చూసి స్నేహం చేసే స్నేహబంధాలు అడుగడుగునా కనిపిస్తాయి. చిన్న పొరపాటు జరిగినా భూతద్దంలో చూసి పెద్దదిగా అనిపించేలా ప్రవర్తిస్తున్నారు, కలసినప్పుడు నవ్వుతూ మాట్లాడుతూ, పక్కకి వెళ్లిపోయిన క్షణమే తప్పుడు ప్రచారం చేసే స్థాయిలో స్నేహాలు ఉన్నాయి. స్నేహితుల కొరత ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు స్నేహితుల కొరత ఏర్పడింది. 1960 ప్రాంతంలో ఒక్కక్కరికి 100 మంది స్నేహితులు ఉండేవారట. 1990 లలో ఒక్కొక్కరికి 5 గురు స్నేహితులు ఉండేవారు. ఇప్పుడు ఒక్కరు ఉండటం కూడా గగనమే. దేశంలో 12% జనాభాకు స్నేహితులు లేరని ఒక సర్వేలో తేలింది. నేటి పరిస్థితులలో స్నేహం అంటే ఏమిటి ? ఎక్కడ ఉంటుంది, ఎలా ఉంటుంది అనే ప్రశ్నలు ఉద్భవించి స్థాయిలో ఉంది. కనుమరుగైపోయిన స్నేహ బంధాలు. బాల్యం



నుంచే పిల్లలకు స్నేహం విలువ తెలియజేస్తే వాళ్లలో మంచి ఆలోచనలు రేకెత్తుతాయి, సన్మార్గంలో వెళ్ళడానికి అవకాశం ఉంటుంది, స్వచ్ఛమైన స్నేహాలను అనుభవిస్తూ స్నేహాలను దృఢం చేసుకుకుంటారు. స్నేహితులతో ముఖాముఖి గడిపే సమయం గతంలో 1 గంట ఉంటే ప్రస్తుతం 05 నిమిషాలకి పడిపోయింది. అది కూడా గగనమే, కలసిన ముబావకంగా మాట్లాడడమే తప్ప, మనస్సు విప్పి మాట్లాడే సందర్భాలు లేవు, మంచి స్నేహితులు లైఫ్ ఇన్సూరెన్స్ లాంటి వారు. స్నేహితులు లేనివారు రోజుకు 20 సిగరెట్లు తాగినంత స్ట్రెస్ అనుభవిస్తారట. మంచి స్నేహితులు ఉన్నవారిలో రక్తపోటు, గుండె వ్యాధులు తక్కువని పరిశోధనలు తెలుపుతున్నాయి. స్నేహితులు తోడుగా ఉన్నవారు ఆహ్లాదంగా ఉంటారు, వ్యాయామం, క్రీడలు, ఇతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. వారి సాంగత్యంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కానీ స్నేహితులు ఊరికినే ఏర్పడరు. స్నేహానికి సమయం పెద్ద పెట్టుబడి, కనీస పరిచయం ఏర్పడాలంటే గంటలు కలసి గడపాలి, ఒక మాదిరి స్నేహం ఏర్పడాలంటే రోజులు పట్టొచ్చు, గట్టి స్నేహం ఏర్పడాలంటే రెండు సంవత్సరాలు అయినా పడుతుంది, ఎవ్వరి వద్దనైనా ఇంత సమయం ఉందా ఇప్పుడు. ఒక సారి మంచి స్నేహం ఏర్పడ్డాక దానిని నిలుపుకోవాలంటే రోజూ కొంత సమయం కేటాయించాలి. ఇక పని చేసే ప్రాంతంలో స్నేహం అనుకునేది చాలా వరకు ఉపరితల ముచ్చటే. ఇక సోషల్ మీడియా ఫేస్ బుక్ వాట్సాప్ స్నేహాలు జోరుగా ఉంటాయి, కానీ నిలుపుకోవడం కష్టమే, పబ్బులు, బార్, రెస్టారెంట్ స్నేహాలు మత్తు ఉన్నంత వరకే స్నేహం జోరుగా కనిప్పిస్తుంది, మత్తు దిగిందా మొత్తం జీరోనే, మనిషిలో ఆశ పెరిగి అత్యాశగా మారినరోజే నిజమైన స్నేహానికి సమాధి అవుతుంది, కాలానుగుణంగా మొత్తం మీద స్నేహానుభంధాలు తగ్గిపోతున్నాయి. అనేక కారణాలు ఉన్నప్పటికీ " సమయం లేదు మిత్రమా" అనేదే అతి పెద్ద కారణం మైతే, వాళ్ళ జీవితాలలో దగ్గరగా ఉండకపోవడం కూడా ఒక కారణం. నిజమైన స్నేహాలను పెంపొందించండి, అది మీ భవిష్యత్తు తరాలకు వారధి అవుతుంది.

డాక్టర్. వై. సంజీవ కుమార్,
9493613555.

# భారతదేశంలో హ్యుందాయ్ స్మార్ట్ కేర్ క్లినిక్ ప్రారంభం

హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్) దేశవ్యాప్తంగా 'హ్యుందాయ్ స్మార్ట్ కేర్ క్లినిక్' ను ప్రారంభించింది, ఇది కస్టమర్లకు వాహన ఆరోగ్య తనిఖీలు, అదనపు సేవలు మరియు ప్రత్యేక లాభాలను అందించే వినూత్న కార్యక్రమం. ఈ కార్యక్రమం 18 నవంబర్ 2025 నుండి 2 డిసెంబర్ 2025 వరకు 1600 పైగా హ్యుందాయ్ సర్వీస్ సెంటర్లలో నిర్వహించబడుతుంది. సంస్థ వినియోగదారుల కోసం క్వాలిటీ, విశ్వసనీయత మరియు సర్వీస్ ఎక్సలెన్స్ లో అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది.

ఈ స్మార్ట్ కేర్ క్లినిక్ కార్యక్రమంలో వాహనానికి 70 పాయింట్ల ఫ్రీ చెకప్, ఇంజిన్, బ్రేక్‌లు, ఎలక్ట్రికల్ సిస్టమ్, సస్పెన్షన్ వంటి అంశాల తనిఖీలు, విస్తృత వారంటీపై 25% వరకు లాభం, మెకానికల్ పని 30% వరకు తగ్గింపు, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, సిరామిక్ కోటింగ్ పై 15% తగ్గింపు, రోడ్‌సైడ్ అసిస్టెన్స్ విధానం 15% తగ్గింపు వంటి విస్తృత లాభాలు ఉంటాయి. శీతాకాలం ప్రారంభమయ్యే సమయాన్ని దృష్టిలో ఉంచుకొని, వాహనాలను శీతాకాలంలో సౌకర్యవంతంగా ఉపయోగించడానికి ఈ సేవలు ప్రత్యేకంగా ప్లాన్ చేయబడ్డాయి.

క్లినిక్ కార్యక్రమం కేవలం సేవ మాత్రమే కాకుండా, వినియోగదారులకి సాధారణ నిర్వహణకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా వాహన ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి దోహదపడుతుంది. మెకానికల్ భాగాలు, లేబర్ చార్జీలు వంటి డిస్కౌంట్ల ద్వారా, వినియోగదారులు వార్షిక నిర్వహణను సులభంగా పొందగలరు, తద్వారా వారి వాహనాల సామర్థ్యం, దీర్ఘకాలిక స్థిరత్వం మరియు వినియోగదారుల సంతృప్తి పెరుగుతుంది.




హ్యుందాయ్ స్మార్ట్ కేర్ క్లినిక్ కేవలం సేవ గురించి కాదుబీ ఇది కస్టమర్లకు సాధికారత కల్పించడం గురించి. మెకానికల్ విడిభాగాలు మరియు లేబర్ ఛార్జీలు వంటి సేవలపై డిస్కౌంట్ ఆఫర్లు కస్టమర్లు దీర్ఘకాలిక నిర్వహణను పొందేలా ప్రోత్సహిస్తాయి, ఇది వారి కార్ల మెరుగైన ఆరోగ్యానికి దారితీస్తుంది.

## సామ్‌సంగ్ కేర్ ప్లస్ విస్తృత గృహోపకరణ రక్షణ ప్రణాళికలు




గురుగ్రామ్‌లో సామ్‌సంగ్ ప్రకటించిన తాజా కేర్ ప్లస్ సేవలో ఫ్రిజ్‌లు, వాషింగ్ యంత్రాలు, ఎయిర్ కండిషనర్లు, మైక్రోవేవ్ ఓవెన్లు, స్మార్ట్ టీవీలు వంటి గృహోపకరణాలకు ఒకటినుండి నాలుగేళ్ల వరకు పొడిగించిన హామీ ప్రణాళికలను అతి తక్కువ దినసరి వ్యయంతో అందుబాటులోకి తీసుకురావడంతో పాటు భౌతిక నష్టం లేకుండా సాఫ్ట్‌వేర్ నవీకరణలు, తెర సమస్యలపై పరిశ్రమలోనే మొదటిసారిగా విస్తృత రక్షణను అందిస్తోందిబీ అలాగే దేశవ్యాప్తంగా ఉన్న వేలాది ధృవీకృత సాంకేతిక నిపుణులు, సేవాకేంద్రాలు, అసలు భాగాల వినియోగం, బహుభాషా సహాయం, సేవా ట్రాకింగ్ సౌకర్యాలు వంటి అంశాల ద్వారా వినియోగదారులకు నమ్మకమైన, వేగవంతమైన, స్థిరమైన సేవలను అందించి గృహోపకరణాల వినియోగ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తోంది.

## డిజిటల్ ప్రకటనల ఉల్లంఘనల్లో ఎఎస్సీఐ నివేదిక హెచ్చరికలు

ముంబైలో విడుదలైన ఎఎస్సీఐ అర్ధవార్షిక ఫిర్యాదుల నివేదికలో డిజిటల్ వేదికలపై ప్రకటనల ఉల్లంఘనలు దాదాపు మొత్తం భాగాన్ని ఆక్రమిస్తున్నాయని, ముఖ్యంగా విదేశీ మరియు నిషేధిత పందేల ప్రకటనలు, వ్యక్తిగత సంరక్షణ, ఆరోగ్య సేవలు, ఆహార–పానీయాలు, విద్య రంగాలు అత్యధికంగా నియమావళి ఉల్లంఘిస్తున్నాయని వెల్లడించిందిబీ ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు వేల కొద్దీ ఫిర్యాదులు, ప్రకటనలు పరిశీలించగా దాదాపు అన్నీ మార్పులకు అర్హమని తేలింది. డిజిటల్ వేదికల్లో మెటా, వెబ్‌సైట్‌లు, గూగుల్ ప్రధానంగా ఉల్లంఘనలకు కేంద్రంగా నిలిచాయి. ప్రభావశీలుల ప్రకటనలను కూడా పెద్ద సంఖ్యలో పరిశీలించగా దాదాపు ఎక్కువ శాతం చట్టపరంగా నిషేధిత ఉత్పత్తులను ప్రోత్సహించినట్లుగా తేలింది. ఇదేసమయంలో స్వచ్ఛందంగా మార్పులు చేసిన ప్రకటనల శాతం పెరుగడం, ఫిర్యాదుల పరిష్కార వేగం మెరుగవడం సూచికాత్మకం. పందేలు, ఆరోగ్య సంబంధిత నిషేధిత ఆరోపణలు, తప్పుదారులు పట్టించే పోషక వాదనలు, విద్యలో భ్రమపరిచే ప్రకటనలు నిరంతరం సవాళ్లుగానే ఉండగా, వినియోగదారుల జాగ్రత్త పెరగడం, ఎఎస్సీఐ పర్యవేక్షణ పదును పెరగడం వల్ల బాధ్యతాయుత ప్రకటనలపై సామాజిక అవగాహన బలపడుతున్నదని నివేదిక స్పష్టం చేసింది.

## మ్యూచువల్ ఫండ్ ఐపీవో పెట్టుబడుల్లో శక్తివంతమైన పెరుగుదల



వెంటూరా నిర్వహించిన అధ్యయనం ప్రకారం సెప్టెంబర్ ద్వితీయ త్రైమాసికంలో మ్యూచువల్ ఫండ్‌లు ఐపీవోల్లో భారీగా దాదాపు తొమ్మిదివేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టి ప్రధానంగా చిన్న వర్గం సంస్థలను ప్రోత్సహించినట్లు తెలిసిందిబీ పదకొండు కొత్త ప్రవేశికల్లో ఒకటి మాత్రమే మధ్యస్థ వర్గానికి చెందినది. భవిష్యత్తులో కొన్ని మధ్యస్థ సంస్థలు పెద్దవర్గంలోకి, కొన్ని చిన్నవర్గ సంస్థలు మధ్యస్థ వర్గంలోకి మారే అవకాశం ఉన్నట్లు అంచనా వేయబడింది. ఇదే సమయంలో దేశీయ పెట్టుబడిదారులు నిరంతరంగా కొనుగోళ్లు కొనసాగిస్తుండగా విదేశీ పెట్టుబడిదారుల విక్రయాలు పెరగడం సూచికలను ప్రభావితం చేసింది. నిఫ్టీ, మధ్యస్థ, చిన్న వర్గ సూచీలు తగ్గుదల నమోదుచేసినా దేశీయ ప్రవాహాలు బలంగా నిలిచాయి. మ్యూచువల్ ఫండ్ రంగంలో ఈ త్రైమాసికంలో ఈక్విటీ పథకాలకు భారీగా ప్రవాహం నమోదు కాగా రుణ పథకాల నుంచి నిష్క్రమణ కనిపించిందిబీ హైబ్రిడ్ పథకాలు కూడా సానుకూల ప్రవాహాన్ని కొనసాగించాయి. నెలవారీ నియమిత పెట్టుబడి సమాహారాలు కొత్త గరిష్ట స్థాయిని చేరాయి. చిన్న, మధ్యస్థ వర్గాలలో ఆస్తి పరిమాణం పెరుగుదల మందగించడం సూచీల సవరణ కారణంగా స్పష్టమైంది. మొత్తం పరిశీలనలో చిన్న వర్గ వ్యాపారాల్లో విస్తరణ అవకాశాలు ఉన్నాయనే నమ్మకంతో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ వ్యూహాత్మకంగా పెట్టుబడులను కేంద్రీకరించినట్లు నివేదిక వెల్లడించింది.

## ముంబై లిట్‌ఫెస్ట్ సాహిత్య వేడుక గోద్రేజ్ అవార్డులతో ముగింపు




ముంబైలో జరిగిన పదహారవ లిటరేచర్ లైవ్ లిట్‌ఫెస్ట్ గోద్రేజ్ ఇండస్ట్రీస్ సమర్పణలో వైభవంగా ముగిసింది. మూడు రోజుల సాహిత్య వేడుకలో దేశ విదేశాల నుంచి వచ్చిన రచయితలు, ఆలోచనాపరులు, కళాకారులు పాల్గొని వైవిధ్యం, సమ్మిళితత, సృజనాత్మకత, భారతీయ గుర్తింపు పరిణామం వంటి అంశాలపై చర్చలు జరిపారు. నోబెల్ విజేతలు, ప్రతిష్ఠాత్మక రచయితలు, న్యాయవేత్తలు, ప్రముఖ మేధావులు పాల్గొన్న ఈ ఉత్సవంలో "భవిష్యత్తుకి లేఖలు" అనే ప్రత్యేక ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది. ఫిక్షన్, నాన్‌ఫిక్షన్, వ్యాపార రచనలు, నాటక రచనలకు గోద్రేజ్ లిటరేచర్ అవార్డులు అందించగా, అత్యున్నత గౌరవాలు అయిన కవి పురస్కారం మరియు జీవిత సాఫల్య పురస్కారం సీతాన్షు యశశ్చంద్ర, వినోద్ కుమార్ శుక్లాలకు వరుసగా ప్రదానం చేశారు. సృజనాత్మకత పురోగతికి దోహదం చేస్తుందనే విశ్వాసాన్ని గోద్రేజ్ ప్రతినిధులు వ్యక్తం చేయగా, నిర్వాహకులు ఈ ఉత్సవం తరాల్ని, శైలుల్ని దాటి ఆలోచనల పంచుకున్న వేదికగా మారిందని పేర్కొన్నారు. సమగ్రతను పెంపొందిస్తూ ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో అనేక సేషన్లు నిర్వహించటం, పిల్లల కోసం సృజనాత్మక వర్క్‌షాప్‌లు, న్యూరోడైవర్జెంట్ పిల్లల కోసం ప్రత్యేక అనుభవ వాతావరణం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ఏడాది లిట్‌ఫెస్ట్ అందరికీ చేరువైన సాహిత్య వేదికగా నిలిచింది.

## అల్మోండ్జ్ సంస్థ త్రైమాసిక పనితీరు అంచనాలతో ముందడుగు

అల్మోండ్జ్ గ్లోబల్ సెక్యూరిటీస్ సంస్థ ద్వితీయ త్రైమాసికంలో మొత్తం ఆదాయం ముప్పైవేల కోట్లకు పైగా, లాభం సుమారు నాలుగు కోట్లుగా నమోదు కాగా, అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే కొద్దిపాటి తగ్గుదల కనిపించిందిబీ ఇదే సమయంలో గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే లాభం మెరుగైందని నివేదిక తెలిపింది. సంస్థ యొక్క ఆర్థిక సేవలు, హరిత ఇంధన ఉత్పత్తి, మౌలిక సదుపాయాల సలహా విభాగాల పనితీరు వేర్వేరు ప్రభావాలను ఎదుర్కొంది. ఆర్థిక సేవల విభాగం మార్కెట్ విలువ తగ్గుదల కారణంగా తగ్గినప్పటికీ, బ్రోకింగ్, సలహా కార్యకలాపాలు స్థిరంగా కొనసాగాయి. హరిత ఇంధన సంయుక్త సంస్థ భారీ వర్షాలు, వరదల ప్రభావంతో ఉత్పాదనలో నిలకడలేకపోయినప్పటికీ, వచ్చే త్రైమాసికంలో బలమైన పునరుత్పత్తి ఊహించబడుతోంది. మౌలిక సదుపాయాల సలహా విభాగం కొత్త ఆర్డర్‌ల పెరుగుదలతో గణనీయమైన వృద్ధిని సాధించింది మరియు రాబోయే నెలల్లో మరింత ఆర్డర్‌లు పొందే అవకాశముందని సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది. అంతేకాకుండా, పలు అనుబంధ సంస్థల విలీనానికి సంబంధించిన పునర్వ్యవస్థీకరణ పథకంపై స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రశ్నలకు సమాధానాలు పంపిన తరువాత త్వరలో ఆమోదం అందుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. ఈ పథకం, వాటా హోల్డింగ్, వాల్యుయేషన్లు మొదలైన వాటికి సంబంధించిన కొన్ని ప్రశ్నలు కంపెనీకి అందాయి, వాటికి సమాధానం ఎక్స్ఛేంజ్‌కు సమర్పించబడింది.

# లయన్ వ్యాపార మార్పుకు టీసీఎస్ తో భాగస్వామ్యం




సిడ్నీ కేంద్రిత లయన్, ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ బేవరేజ్ బ్రాండ్, తమ ఐటి ల్యాండ్‌స్కేప్‌ను మార్చడానికి మరియు వ్యాపార వృద్ధిని పెంచడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ను ఎంచుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, లయన్ తన సాంకేతికతను ఆధునిక క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు మార్చి, ఆపరేషనల్ రిసిలియెన్స్, ఉత్పాదకత మరియు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి కృత్రిమ బుద్ధి (ఎఐ) ఆధారిత పరిష్కారాలను అవలంబిస్తుంది.

టీసీఎస్ లయన్ సంస్థకు వృద్ధి చెందే వ్యూహాత్మక మార్పు, సైబర్ సెక్యూరిటీ బలపరచడం, యూజర్ అనుభవాన్ని మెరుగుపరచడం, ఆపరేషనల్ ఖర్చులను తగ్గించడం, మరియు వ్యాపార అజిలిటీని పెంపొందించడం వంటి సేవలను అందిస్తుంది. టీసీఎస్ కాగ్నిక్స్ టిఎం వంటి ఎఐ ప్లాట్‌ఫారమ్ ద్వారా, వ్యాపారానికి మౌలిక సదుపాయాలను సరళీకృతం చేయడం, ఆపరేషన్లను ఆటోమేషన్ చేయడం మరియు వినియోగదారులకు మెరుగైన అనుభవం అందించడం లక్ష్యంగా పెట్టబడింది.

ఈ భాగస్వామ్యం లయన్‌లో నిరంతర ఇన్నోవేషన్‌ను ప్రేరేపిస్తుంది, ఎఐ ఆధారిత డేటా విశ్లేషణలు, వ్యక్తిగతీకరించిన పరిష్కారాలు మరియు వ్యాపార ఆరోగ్య సూచికల ద్వారా ఆపరేషనల్ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వ్యూహాత్మక వృద్ధి నిర్వహణ, ఎఐ ఆధారిత పరిష్కారాలు మరియు ఫంక్షన్–స్పెసిఫిక్ ఇన్‌సైట్స్ ద్వారా లయన్ యొక్క ఆపరేషన్లు మరింత సమర్థవంతంగా, భవిష్యత్తులో స్థిరమైన విలువ సృష్టించగలవు.

# టాటా కర్వ్ లో ఎగ్జిక్యూటివ్ ఫీచర్లు పరిచయం

టాటా మోటార్స్ పాసింజర్ వెహికిల్స్ కర్వ్ ఎస్‌యూవీకి కొత్త ఎగ్జిక్యూటివ్ ఫీచర్లను పరిచయం చేసింది. అన్ని కర్వ్ వెరియంట్లలో ఇంటీరియర్ స్పేస్ ను విస్తరించడం ద్వారా కాబిన్ అనుభవాన్ని మెరుగుపరిచింది. రియర్ సీట్ కోసం ప్రత్యేక ఆర్–కంఫర్ట్ సీట్స్, సిరెనిటీ స్క్రీన్ రియర్ సన్‌షేడ్స్, ఈజీ సిప్ కప్ డాక్స్, వైట్ కార్బన్ ఫైబర్ డ్యాష్‌బోర్డ్ ఇన్సర్ట్, లైట్ ఇంటీరియర్ మరియు ప్లష్ లెదరెట్ సీట్స్ వంటి ఫీచర్లతో కస్టమర్లకు ప్రీమియం అనుభవాన్ని అందిస్తుంది.

లగ్జరీని మరింత పెంచుతూ, కర్వ్‌లో ట్విన్‌జోన్ క్లైమేట్ కాంకియర్జ్ ఎయిర్ కండిషనింగ్ మరియు కర్వ్.ఇవి వెరియంట్‌లో ప్యూర్‌కంఫర్ట్ రియర్ కూపాసెంజర్ ఫుట్‌రెస్ట్, ఎర్గోవింగ్ హెడ్రెస్ట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ ఎగ్జిక్యూటివ్ ఫీచర్లతో రియర్ సీటు అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చి, కస్టమర్లకు అత్యధిక సౌకర్యాన్ని అందిస్తుంది.

కర్వ్ ఎస్‌యూవీ క్యూబ్ డిజైన్, అట్లాస్ మరియు యాక్టి.ఇవి ఆర్కిటెక్చర్, 31.24 సం (12.3") హార్మాన్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 9–స్పీకర్ జెబిఎల్ సౌండ్ సిస్టమ్, ఆర్కేడ్.ఇవి ఆడియో అనుభవం, 500లీ బూట్ స్పేస్, జెస్టర్–ఆక్టివేటెడ్ పవర్డ్ టెయిల్గేట్ వంటి అనేక ఆధునిక సౌకర్యాలతో మిడ్–సైజ్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో స్థిరమైన స్థానాన్ని సంపాదిస్తుంది. ఐస్ మరియు ఇ.వి పవర్‌ట్రెయిన్లలో లభించే ఈ కర్వ్, 5–స్టార్ భారత్ ఎన్‌సిఏపి రేటింగ్ మరియు లెవెల్ 2 అడాస్ సిస్టమ్‌తో అత్యధిక భద్రతా ప్రమాణాలను అందిస్తుంది.




# ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలలో గ్రీనింగ్ కోసం ఎపిపిసిబి-సిఐఐ భాగస్వామ్యం




ఆంధ్రప్రదేశ్ పల్లపు నియంత్రణ బోర్డు (ఎపిపిసిబి) మరియు సిఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్ (సిఐఐ–జిబిసి) పరిశ్రమల హరితీకరణను ప్రోత్సహించడానికి మౌ కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలను విస్తృతంగా అమలు చేయడం, పరిశ్రమల్లో సిఐఐ గ్రీన్‌కో రేటింగ్ వ్యవస్థను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమైన రాజకీయ, పరిశ్రమ నాయకులు మరియు సర్కారీ అధికారులు సాక్ష్యంగా ఉన్నారు.

గ్రీన్‌కో రేటింగ్ పరిశ్రమల్లో వనరుల సమర్థతను పెంచడంలో, కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో, వ్యయాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఐజిబిసి గ్రీన్ మరియు నెట్ జీరో రేటింగ్‌లను వాణిజ్య, ఆసుపత్రులు, పెద్ద నివాస ప్రాజెక్టులలో అమలు చేయడానికి మద్దతు అందిస్తుంది. భాగస్వామ్యం సాంకేతిక సహాయం, శిక్షణ, గ్రీన్ పరిశ్రమలను గుర్తించడం, పర్యావరణ అనుమతుల వేగవంతం చేయడంపై దృష్టి పెట్టింది.

ఎపిపిసిబి చైర్మన్ శ్రీ పి. కృష్ణయ్య మాట్లాడుతూ, ఈ మౌ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలలో స్థిరమైన మరియు పర్యావరణ హిత ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కీలకమని పేర్కొన్నారు. గ్రీన్‌కో రేటింగ్ ద్వారా కేవలం నియమాలు పాటించే పరిశ్రమలకు మాత్రమే కాదు, అగ్రశ్రేణి పర్యావరణ ప్రవర్తనను చూపే పరిశ్రమలకు కూడా గుర్తింపు ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో పర్యావరణ ప్రదర్శనలో నూతన ప్రమాణాలను సృష్టించవచ్చని చెప్పారు.

సిఐఐ ఎపి రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ శ్రీ మురళీ కృష్ణ గన్నమణి, ఈ భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు మరియు నిర్మాణ రంగంలో గ్రీన్ సాంకేతికతలను వేగంగా అవలంబిస్తాయని, పర్యావరణ పరిరక్షణతో వ్యాపారంలో నిష్పత్తి పెరుగుతుందని తెలిపారు. గ్రీన్‌కో రేటింగ్ సిస్టమ్ పరిశ్రమలకు వనరులను ఆదా చేయడంలో, పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడంలో, నిరంతర అభివృద్ధి కోసం ప్రేరణ అందించడంలో సహాయపడుతుంది.

ఐజిబిసి గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాల ద్వారా వాణిజ్య, నివాస, ఆసుపత్రులు మరియు పెద్ద గేటెడ్ కమ్యూనిటీలలో పర్యావరణ హిత నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది. భాగస్వామ్యం ద్వారా సర్టిఫికేషన్ పొందిన ప్రాజెక్టులకు త్వరిత పర్యావరణ అనుమతులు, శిక్షణ, సాంకేతిక మార్గదర్శనం లభిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, మరియు వాతావరణానుకూల నగర నిర్మాణానికి మద్దతు ఇస్తుంది.

# ఖమ్మంలో హెూండా యువతకు రోడ్డు సురక్ష లెస్సన్స్

హెూండా మోటర్‌సైకిల్ & స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) ఖమ్మంలోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం మరియు ఎస్ఆర్ హైస్కూల్‌లలో 2400 కంటే ఎక్కువ విద్యార్థులను చేరుస్తూ రోడ్డు సురక్ష అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం యువతలో రోడ్డు సురక్షను ఒక రోజు తరహా పాఠంగా కాకుండా, ప్రతి రోజూ పాటించాల్సిన బాధ్యతగా ప్రేరేపించడానికి ఏర్పాటు చేయబడింది.

విద్యార్థులు పాదచార రవాణా మార్గాలను ఉపయోగించడం, వాహనంపై ధ్యాసపెట్టడం, హెల్మెట్ ధరించడం వంటి సాధారణ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణలో ఎంతమాత్రం భిన్నం సృష్టించగలమో గ్రహించారు. ఇంటరాక్టివ్ మోడ్యూల్స్ మరియు డెమోన్స్ట్రేషన్ల ద్వారా, విద్యార్థులు రోడ్డు అవగాహనను నిజ జీవిత సందర్భాల తో అనుసంధానం చేసారు. ఇది క్లాస్రూం అవగాహన మించిన భవిష్యత్తులో కుటుంబాల్లో సురక్షకు ప్రభావం చూపే విధంగా విద్యార్థులను ప్రేరేపించింది.

హెచ్ఎంఎస్ఐ యొక్క దేశవ్యాప్తంగా రోడ్డు సురక్షా కల్చర్ ఏర్పరిచే ప్రయత్నంలో ఈ కార్యక్రమం మరొక అధ్యాయం. చిన్న వయసులో విద్యార్థులను రోడ్డు నియమాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా, హెచ్ఎంఎస్ఐ గమనించదగ్గ మార్పు మరియు చైతన్యాన్ని ఉద్భవించడానికి ప్రయత్నిస్తుంది. ఈ ప్రయత్నం శ్రద్ధ, అనుభూతి మరియు ఆచరణాత్మక బాధ్యత కలిగిన వ్యక్తులను తయారు చేస్తుంది.

హెచ్ఎంఎస్ఐ 2030 వరకు రోడ్డు ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించడానికి భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, విద్యార్థులలో సురక్షా దృక్పథాన్ని సృష్టించడం ముఖ్యమని భావిస్తోంది. విద్యార్థులలో రోడ్డు సురక్షా అవగాహన పెంచడం ద్వారా భవిష్యత్తులో వారు సమాజంలో బాధ్యతాయుత వ్యక్తులుగా మారే అవకాశం ఉంటుంది.




హెచ్ఎంఎస్ఐ యొక్క ఈ కార్యక్రమం "సరఫరా కోసం సురక్ష" అనే గ్లోబల్ స్లోగన్‌ను అనుసరించి, విద్య, నూతన ఆవిష్కరణలు, కమ్యూనిటీ అవగాహన ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి పనిచేస్తోంది. ప్రతి చిన్న ఇన్వాల్వ్మెంట్ ద్వారా, హెచ్ఎంఎస్ఐ యువతలో సురక్షా సానుకూల దృష్టిని ప్రేరేపిస్తోంది.

# అమెజాన్‌లో బాలల దినోత్సవం కోసం శ్రేష్ట పుస్తకాలు

ఈ బాలల దినోత్సవం సందర్భంగా, అమెజాన్ పాఠకులకోసం శ్రేష్టమైన పుస్తకాల శ్రేణిని అందిస్తోంది. క్లాసిక్స్ నుండి సాహస కథలు, విద్యాసంబంధిత పుస్తకాలు, సృజనాత్మకత పెంపొందించే పుస్తకాలు అన్ని ఉన్నాయి. కెనరా బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేస్తే అదనంగా 10% తగ్గింపు లభిస్తుంది, అలాగే 45% వరకు డిస్కౌంట్ కూడా అందుబాటులో ఉంటుంది.

ప్రఖ్యాత రచయితల పుస్తకాలలో హ్యారీ పాటర్ సిరీస్, "ది కిడ్ హూ కేమ్ ఫ్రం స్పేస్", "శ్రేష్ట బాల కథనులు", విష్ణు శర్మ పంచతంత్రం వంటి పుస్తకాలు ఉన్నాయి. ప్రతి పుస్తకం చిన్నవారిలో ఆసక్తిని, ఊహాశక్తి మరియు సృజనాత్మకత పెంచే విధంగా రూపొందించబడింది.

పుస్తకాలలో కథా, హాస్యం, సాహసం మరియు విద్యా అంశాలను అందించే పుస్తకాలు ఉన్నాయి. ఉదాహరణకు, "ది మాజిక్ ఆఫ్ లాస్ట్ టెంపుల్" మరియు "డైరీ ఆఫ్ ఎ వింపీ కిడ్: పార్టీపూపర్" విద్యార్థులలో వినోదం మరియు చదువు పట్ల ఆసక్తిని పెంచే విధంగా ఉన్నాయి.

తెలుగు, కన్నడ మరియు ఒడియా భాషలలోనూ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పుస్తకాలు భాష నేర్చుకోవడం, రైటింగ్ స్కిల్స్ అభివృద్ధి చేయడం, మరియు విద్యార్థులలో స్వతంత్ర పఠనం అభిరుచి పెంపొందించడానికి ఉపయోగపడతాయి.

అమెజాన్ ద్వారా ఆర్డర్ చేసిన పుస్తకాలు త్వరిత, నమ్మకమైన డెలివరీతో అందిస్తారు. ప్రతి మూడు బాలల పుస్తకాలలో ఒకటి తదుపరి రోజే డెలివర్ అవుతుంది. ఈ దినోత్సవం సందర్భంగా పిల్లలకు చదువులో రుచిని పెంచే అవకాశం అందుతుంది.

# ఐకానిక్ వింటర్ విస్తరణ ఉత్తర భారతదేశంలో ప్రారంభం

అల్లైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిలర్స్ (ఎబిడి) ఐకానిక్ వింటర్ ఇంటర్నేషనల్ గ్రైన్ విస్కీని ఉత్తరప్రదేశ్ మరియు హర్యానాలో విడుదల చేసి విస్తరించింది. ఈ విస్తరణ మహారాష్ట్రలోని విజయవంతమైన ప్రతిస్పందన తరువాత, వింటర్ సీజన్‌లో విస్కీ కోసం కొత్తమైన వినియోగదారుల అనుభవాన్ని అందించే దిశగా ఎబిడి ముందడుగు వేసింది.

ఐకానిక్ ఈ సంవత్సరం ప్రెస్టీజియస్ విస్కీ విభాగంలో రెండు రెట్లు వాల్యూమ్ మరియు మార్కెట్ షేర్ పెంచి విపణిలో శ్రేష్టతను చూపుతోంది. ఉత్తరప్రదేశ్‌లో ఐకానిక్ ఇప్పటికే నంబర్ 2 బ్రాండ్‌గా స్థానం సంపాదించింది, మొదటి ఐదు నెలల్లో 10 లక్షల కేసుల కంటే ఎక్కువ అమ్మకాలు రికార్డు చేసింది. హర్యానాలో కూడా మార్కెట్ షేర్ పెరిగింది. ఐకానిక్ వింటర్ వింటర్ రుతువుకు అనుగుణంగా రూపొందించబడిన భారతదేశంలో మొదటి విస్కీ. దానిలో దాల్చిన చెక్క, లవంగం, జాజికాయ, మిరియాలు, ఏలకులు, అల్లం వంటి మసాలాలు, స్కాచ్ మాల్ట్‌లు మరియు భారతీయ గ్రైన్ స్పిరిట్స్ కలిపి బోర్బన్ ఓక్ క్యాస్క్‌లలో ఎజ్ చేయబడి రిచ్, స్మూత్ ప్రొఫైల్ మరియు వెచ్చని ఫినిష్ అందిస్తుంది.

ఎబిడి మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ గుప్తా ప్రకారం, ఐకానిక్ వింటర్ వినియోగదారుల అభిరుచులు, వినూత్నత మరియు వింటర్ సీజన్ ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడింది. ఉత్తర భారతదేశం పండుగ సంస్కృతితో, సొగసైన మద్యం అభిరుచితో ఈ విస్కీకి సరైన వేదిక.

ఐకానిక్ వింటర్ ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో ₹620 (750 మి.లీ.) మరియు ₹160 (180 మి.లీ.), హర్యానాలో ₹570 (750 మి.లీ.) మరియు ₹170 (180 మి.లీ.) ధరలతో లభిస్తుంది. ఈ విడుదలతో ఎబిడి ఉత్తర భారతదేశంలో తన ప్రస్థానం మరింత బలపర్చుతూ, విస్కీ విభాగంలో వినూత్నతను కొనసాగిస్తోంది. ఐకానిక్ వింటర్ సీజన్ వేడుకల్లో వ్యక్తిగత అనుభవాన్ని పెంచేలా, స్నేహితులు మరియు కుటుంబంతో కలసి ఆస్వాదించేందుకు రూపొందించబడింది.




## ఎరిస్ లైఫ్‌సైన్సెస్ లాభం శక్తివంతంగా వార్షిక వృద్ధి నమోదు

ఎరిస్ లైఫ్‌సైన్సెస్ సంస్థ ద్వితీయ త్రైమాసికంలో లాభం ముప్పై తొమ్మిది శాతం వార్షిక వృద్ధితో నూట ముప్పై నాలుగు కోట్లకు చేరి పదిహేడు శాతం లాభ మార్జిన్ నమోదు చేయడంతో బలమైన పనితీరు కనబర్చిందిబీ సమిష్టి ఆదాయం, డీబీఎఫ్ విభాగపు వృద్ధి, స్థిరమైన ఈబిట్డా మార్జిన్లు కంపెనీ కార్యకలాపాల దృఢత్వాన్ని ప్రతిబింబించాయి. బ్రాండెడ్ ఔషధాల విభాగం మార్కెట్‌ను మించి వృద్ధిని నమోదు చేయగా, ఇన్సులిన్ కార్ట్రిజ్ అవకాశాలు, ధరల సవరింపు ప్రభావం రాబోయే అర్ధవర్షంలో అదనపు ఊపును అందించనున్నట్లు నాయకత్వం పేర్కొంది. బయోకాన్‌తో భాగస్వామ్యం దేశ విదేశాల్లో విస్తరించగా, ఆ సంస్థ విభాగంలో లాభ మార్జిన్ గణనీయంగా మెరుగైందని సంస్థ వెల్లడించింది. స్విస్ పారెంటరల్స్ యూనిట్ వచ్చే రెండేళ్లలో కీలక మార్పు దిశగా వెళ్లే అవకాశం ఉన్నది. దయాబెసిటీ, సాధారణ ఇంజెక్టబుల్స్ సామర్థ్య విస్తరణ కోసం సంస్థ రాబోయే మూడు త్రైమాసికాల్లో భారీ మూలధన వ్యయం ప్రణాళికలను ప్రకటించడంతో భవిష్యత్ వృద్ధిపై కంపెనీ విశ్వాసం స్పష్టమవుతోంది.

## డ్రోన్ ఆచార్యకు సైన్యం నుండి భారీ ఎఫ్‌పీవీ ఆర్డర్లు

డ్రోన్ ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ సంస్థ భారత సైన్యం నుండి ఏడు కోట్లకు పైగా విలువైన ఎఫ్‌పీవీ డ్రోన్‌ల సరఫరా ఆర్డర్లు పొందడం ద్వారా దేశీయ రక్షణ సాంకేతిక రంగంలో కీలక ముందడుగు వేసిందిబీ కఠినమైన సాంకేతిక, ఫీల్డ్ పరీక్షల్లో ఏకైకంగా అర్హత సాధించిన డిజిటల్, అనలాగ్ ఎఫ్‌పీవీ వేదికలు సైన్యం పేర్కొన్న అన్ని ప్రమాణాలకు అనుగుణంగా నిలిచాయి. మొదటి విడత ఆర్డర్ అనంతరం అధిక నాణ్యత, విశ్వసనీయత కారణంగా సైన్యం ఇరవై ఐదు శాతం అదనపు పరిమాణాన్ని చేర్చింది. దీర్ఘశ్రేణి వ్యూహాత్మక కార్యకలాపాల కోసం సురక్షిత ప్రత్యక్ష ప్రసారం, ఖచ్చితమైన పెలోడ్ నియంత్రణ, ద్వంద్వ భద్రతా వ్యవస్థలతో రూపుదిద్దుకున్న ఈ స్థానిక వేదికలు గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా జరిగిన పలు పరీక్షల ద్వారా మెరుగుపరచబడ్డాయి. ఆధునిక యుద్ధ రంగంలో ఎఫ్‌పీవీ వ్యవస్థల ప్రాధాన్యం పెరుగుతోన్న నేపథ్యంలో సంస్థ నాయకత్వం ఈ భాగస్వామ్యాన్ని గర్వకారణంగా పేర్కొనగా, ఈ ఆర్డర్ కంపెనీ వృద్ధికి, ఆర్డర్ పుస్తక బలోపేతానికి, రక్షణ సాంకేతిక వాతావరణంలో సంస్థ స్థానం మరింత బలపడేందుకు దోహదం చేస్తుందని స్పష్టమైందిబీ ఇటీవల మరో ఆర్డర్‌తో కలిపి సైన్యంలో సంస్థపై విశ్వాసం పెరుగుతోందని నివేదిక తెలియజేస్తోంది.

## ముత్తూట్ ఫిన్‌కార్ప్ అర్ధవర్ష ఫలితాల్లో బలమైన వృద్ధి

ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థ ఆర్థిక సంవత్సరం ఇరవై ఆరు తొలి అర్ధ భాగంలో సమిష్టి ఆస్తుల నిర్వహణ విలువ యాభై ఐదు వేల కోట్లకు పైగా చేరి, లాభం ఆరు వందల కోట్లకు మించి బలమైన పనితీరు కనబర్చగా, ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. రెండో త్రైమాసికంలో సమిష్టి లాభం నాలుగు వందల ఇరవై తొమ్మిది కోట్లకు చేరి, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం, లాభం రెండూ వేగంగా పెరుగుదల నమోదు చేశాయి. స్వతంత్ర వ్యాపారంలోనూ ఆస్తి నాణ్యత మెరుగ్గా ఉండి, నికర చెడు రుణాల శాతం తక్కువగా నిలిచిందిబీ ఆస్తులపై రాబడి, ఈక్విటీపై రాబడి లక్షణాలు బలపడటం సంస్థ స్థిరత్వాన్ని ప్రతిబింబించాయి. నాయకత్వం ప్రకారం ప్రతి ఆర్థిక సంఖ్య వెనుక ప్రజల ఆశయాలు, చిన్న వ్యాపారాల పురోగతి ఉన్నదని, సాధారణ ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసింది. బంగారు రుణాలు వ్యాపారానికి బలమైన ఆధారంగా నిలిచినప్పటికీ, ఎంఎస్ఎంఈ రుణాలు, డిజిటల్ రుణ పరిష్కారాలు, పొదుపు, రక్షణ ఉత్పత్తుల విస్తరణపై సంస్థ దృష్టి పెట్టిందని పేర్కొంది. లక్షల కొద్దీ డిజిటల్ యాప్ వినియోగదారులు పెరగడంతో సేవల చేరుబాటు మెరుగైందని, రాబోయే నెలల్లో బాధ్యతాయుత వృద్ధి, సాంకేతిక ఆధారిత సేవలు, వినియోగదారుల కేంద్రిత ఆవిష్కరణలతో ముందుకు సాగనున్నట్లు సంస్థ వెల్లడించింది.

## ఫ్లిప్‌కార్ట్ రూ.1,000 లోపు ఉత్పత్తులకు సున్నా కమిషన్ ప్రారంభం




ఫ్లిప్‌కార్ట్, భారతదేశ హోమ్‌గ్రౌన్ ఇ–కామర్స్ మార్కెట్‌ప్లేస్, రూ.1,000 కంటే తక్కువ ధర ఉన్న ఉత్పత్తుల కోసం సున్నా కమిషన్ మోడల్‌ను ప్రారంభించింది, దీని ద్వారా చిన్న మరియు మధ్యస్థాయి వ్యాపారులు తక్కువ వ్యయం, సులభమైన ఆన్‌లైన్ విక్రయాన్ని ఆస్వాదించగలుగుతారు. షాప్సీ ప్లాట్‌ఫారమ్‌లో ఈ 0% కమిషన్ మోడల్ అన్ని ఉత్పత్తులకు విస్తరించబడింది, దీని ద్వారా కస్టమర్లకు మరింత సౌకర్యవంతమైన మరియు సులభమైన ధరల ఎంపికలు లభిస్తాయి. కొత్త రేట్ కార్డ్, ఫ్లిప్‌కార్ట్ యొక్క ఎఐ ఆధారిత లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో కాంబైన్ చేయబడినప్పుడు, విక్రేతలకు లాభదాయకత, నమ్మకత, దేశవ్యాప్తంగా చేరువను పెంచుతుంది. రిటర్న్ ఫీజులను తగ్గించడం ద్వారా 1,000 రూపాయల కంటే తక్కువ ఉత్పత్తుల వ్యాపార వ్యయం 30% వరకు తగ్గనుందని అంచనా. ఈ పథకం ఎంఎస్ఎంఈ లను డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో సులభంగా చేరడానికి ప్రోత్సహించటం, ప్రాంతీయ, ఉదీయ విలువబ్రాండ్లకు విస్తరించిన అవకాశాలను అందించటంలో సహాయపడుతుంది. ఫ్లిప్‌కార్ట్ సాంకేతికత, సరఫరా గొప్పతనం, మరియు 5 కోట్ల కస్టమర్ల యాక్సెస్‌తో మద్దతు ఇవ్వడం ద్వారాఎంఎస్ఎంఈల విజయాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకుంది, దీని ద్వారా భారతీయ డిజిటల్ రీటెయిల్ వ్యవస్థలో సమగ్ర, సుదీర్ఘమైన వృద్ధిని సాధించగలుగుతుంది.

## జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఇ.ఎస్.జి. లో ప్రపంచంలో టాప్

జీ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ 2025 ఎస్‌పీ గ్లోబల్ కార్పొరేట్ సస్టైయినబిలిటీ అసెస్మెంట్‌లో 100లో 51 పాయింట్లు సాధించి, మీడియా, సినిమాలు, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ప్రపంచ టాప్ 5 శాతం కంపెనీలలో చోటు పొందింది. గత ఒక సంవత్సరం సమయంలోసంస్థ కార్పొరేట్ పాలన, సరఫరా గొలుసు నిర్వహణ, వాతావరణ పాలన, మానవ మూలధన నిర్వహణ మరియు ఇతర ఇ.ఎస్.జి. అంశాలలో ప్రగతి సాధించింది. డేటా ప్రైవసీ, సైబర్ సెక్యూరిటీ, శక్తి సంరక్షణ, వ్యర్థం తగ్గింపు, రీసైక్లింగ్ వంటి వాటిలో ముందడుగు వేసి, సంస్థ పరిశ్రమ సగటును అధిగమించింది. ఇ.ఎస్.జి. లో ఈ స్థాయి ప్రదర్శన సంస్థ ప్రతిభ, పారదర్శకత మరియు సామాజిక బాధ్యతలపై దృఢమైన కట్టుబాటును సూచిస్తుంది. సిఇఒ పునీత్ గోయంకా ప్రకారం, ఇ.ఎస్.జి. వ్యూహాత్మక అవసరం మరియు దీని ద్వారా సంస్థ స్థిరమైన నమ్మకాన్ని, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని పెంపొందిస్తుంది.

## హిందుస్తాన్ కోకాకోలా విద్యార్థులకు శిక్షణ అవకాశం



హిందుస్తాన్ కోకాకోలా బేవరేజెస్ (హెచ్‌సిసిబి) తెలంగాణ ప్రభుత్వ ఉపాధి శిక్షణ విభాగంతో (డిఇటి) మౌ చేత సంతకం చేసి, రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ) విద్యార్థులకు తక్షణంగా సాంకేతిక శిక్షణ, పరిశ్రమ అనుభవం అందించే అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమం విద్యార్థులను క్లాస్‌రూమ్ చదువుతో పరిశ్రమ అన్వయానికి మధ్య ఉన్న నైపుణ్య లోపాన్ని తీర్చడం, హెచ్‌సిసిబి ఫ్యాక్టరీలు, కార్యాలయాల్లో షార్ట్–టర్మ్ ఇంటర్న్‌షిప్‌లు ద్వారా ప్రాక్టికల్ అనుభవం పొందడం, సేఫ్టీ, క్వాలిటీ, సస్టైనబిలిటీ అంశాలలో అత్యుత్తమ ఆచారాలను నేర్చుకోవడం వంటి అంశాలపై దృష్టి పెట్టింది. ఈ మౌ విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించడం, పరిశ్రమ–అకాడమియా సహకారాన్ని బలపరచడం, యువత నైపుణ్యాభివృద్ధి మరియు దీర్ఘకాలిక పరిశ్రమ వృద్ధికి దోహదపడుతుంది.

## టాటా స్టీల్ ఇబిఐటిడిఎ పెరుగుతూ స్థిరమైన ప్రదర్శన

టాటా స్టీల్ సెప్టెంబర్ 30, 2025 నాటికి ముగిసిన త్రైమాసికం కోసం సమగ్ర ఇబిఐటిడిఎ రూ. 9,106 కోట్లు మరియు అర్ధవార్షికంగా రూ. 16,585 కోట్లు సాధించింది. అర్ధవార్షిక సమగ్ర ఆదాయం రూ. 1,11,867 కోట్లు ఉండగా, ఇబిఐటిడిఎ మార్జిన్ సుమారు 15%గా ఉంది. ఇండియా విభాగంలో ఆదాయం రూ. 65,924 కోట్లు, ఇబిఐటిడిఎ రూ. 16,140 కోట్లు (24% మార్జిన్) చేరింది, ఎన్ఎల్ ఇబిఐటిడిఎ డబుల్ అయింది, యుకె ఇబిఐటిడిఎ నష్టం సగం తగ్గింది. దేశీయ ఉత్పత్తి 8% క్వాలిటీ పెరిగింది, డెలివరీలు 17% క్వాలిటీ పెరిగాయి. కంపెనీ క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌కి ₹3,250 కోట్లు ఖర్చు చేసి, నెట్ డెట్ ₹87,040 కోట్లు ఉంది. సెప్టెంబర్ 2025 లో, నెదర్లాండ్స్ ప్రభుత్వంతో డీకార్బనైజేషన్ ప్రాజెక్ట్‌పై ఉమ్మడి ఉద్దేశ్య లేఖ సంతకం జరిగింది. ఇండియా డౌన్‌స్ట్రీమ్ విభాగాన్ని పెంచేందుకు బ్లూస్కోప్ స్టీల్ తో టాటా బ్లూస్కోప్ స్టీల్ లో మిగిలిన 50% షేర్లను కొనుగోలు చేయడానికి వాటా కొనుగోలు ఒప్పందం కూడా సంతకం చేసింది. సీఈఓ టీవీ నారేంద్రన్ ప్రకారం, భారతదేశంలో ఉత్పత్తి, మార్కెటింగ్, కొత్త మిల్లులు మరియు రిటైల్ బ్రాండ్ విస్తరణ ద్వారా సంస్థ స్థిరమైన వృద్ధి సాధించింది.



"ప్రేమే జీవన గీతం। దానికే హృదయం తాళం."
సి. నారాయణ రెడ్డి



"నవ్వు ఒక ఔషధం దానికి సైడ్ ఎఫెక్ట్స్ లేవు."
జంధ్యాల



"విద్య వినయము ఇచ్చినప్పుడు నిజమైన బుద్ధి వెలుగుతుంది."
తెనాలి రామకృష్ణ

# గత ఆరు దశాబ్దాల పాటు గాలిలో గిరిజనం

- దేశాన్ని పాలించినకాంగ్రెస్ ప్రభుత్వాల న్నీ వారిని పట్టించుకోలే
- ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి
- కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం
- దేశ ప్రథమపౌరురాలు నుంచి కేంద్రమంత్రులు, గవర్నర్లగా ఆదివాసీలే
- గిరిపుత్రుల మెరుగైన జీవనానికి ఎన్ డిఏ సర్కారు ఎంతో చేస్తోంది
- జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో పాల్గొన్న మోడీ



నర్మదా : వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు. 'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీరెంత ఎక్కువగా పాల్గొంటున్నారు. గిరిజనల సంక్షేమానికి బీజేపీ పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్‌లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# ఏ ఒక్క దేశంపై జి20 ఆధారపడదు

**ట్రంప్ రాకపోయినా జరుగుతుంది**

**సమ్మిట్పై ప్రభావం ఉండదన్న దక్షిణాఫ్రికా**




న్యూఢిల్లీ : 2025 జీ20 జోహానెస్బర్గ్ సమ్మిట్కు అమెరికా దూరంగా ఉండటం అంతర్జాతీయ వేదికపై గణనీయమైన ప్రభావం చూపుతుందని దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ అన్నారు. తన దేశం ఆతిథ్యమివ్వబోతున్న ఈ కీలక సమావేశానికి అమెరికా రావడం లేదన్న విషయంపై స్పందించిన ఆయన, 2008 ఆర్థిక సంక్షోభం సమయంలో జీ20 ఏర్పాటులో అమెరికా కీలకపాత్ర పోషించిందని గుర్తుచేశారు.

**'ప్రభావం ఉంటుందనేది వాస్తవం' :** 'ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశం అమెరికా. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2008 గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ సమయంలో మొదటి జీ20 సమ్మిట్ను వాషింగ్టన్లో నిర్వహించడంలో అమెరికా ప్రధాన శక్తిగా వ్యవహరించింది. ఉత్తర-దక్షిణ దేశాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆ దేశం కీలకపాత్ర పోషించింది. ఇప్పుడు ఆ దేశం చివరి సమ్మిట్కు దూరంగా ఉండటం దురదృష్టకరం' అని సూక్లాల్ అన్నారు.

అయితే అమెరికా లేకున్నా మిగతా జీ20 దేశాలు దక్షిణాఫ్రికా ప్రాధాన్యతల్ని బలంగా మద్దతు ఇస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. 'జీ20 ఇక ఏ ఒక్క దేశంపై ఆధారపడే వేదిక కాదు. దానికి సొంత శక్తి, సొంత ప్రయోజనం ఏర్పడింది. అమెరికా హాజరు కాకపోయినా, జీ20 ఒక శక్తివంతమైన అంతర్జాతీయ వేదికగానే కొనసాగుతుంది' అని ఆయన పేర్కొన్నారు.

**ట్రంప్ ఆరోపణలు :** జీ20 సమ్మిట్ నుంచి అమెరికా దూరంగా ఉంటుందని నవంబర్ 7న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దక్షిణాఫ్రికాలో ఆఫ్రికానర్లపై హింస, భూస్వాధీనం జరుగుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఇలాంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నంత వరకు ఏ అమెరికా ప్రభుత్వ అధికారి కూడా జీ20కి హాజరు కారని ట్రూత్ సోషల్లో ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ట్రంప్ 2026 జీ20 సమ్మిట్ను అమెరికాలోని మియామిలో నిర్వహిస్తానని కూడా ప్రకటించారు.

**వైట్ హౌస్ ముందే సూచన :** ఇప్పటికే ఈ ఏడాది మే నెలలోనే వైట్ హౌస్ ఫెడరల్ ఏజెన్సీలకు దక్షిణాఫ్రికా జీ20 సమ్మిట్కు సంబంధించిన అన్ని పనులను నిలిపివేయాలని ఆదేశించినట్లు ది హిల్ మీడియా నివేదించింది. ఆ సమయంలోనే అమెరికా ఈ సమావేశానికి హాజరుకాదని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. మరోవైపు, జీ20 సమ్మిట్ గ్లోబల్ వేదికపై ఆఫ్రికా ఖండ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం ఇదేనని సూక్లాల్ వ్యాఖ్యానించారు. మొదటిసారిగా ఆఫ్రికా దేశం జీ%-%20 సదస్సుకు ఆతిథ్యమిస్తోందని, దక్షిణాఫ్రికా ఒక్కటే ఆఫ్రికా ఖండం నుంచి జీ-20 సభ్యదేశమని ఆయన గుర్తుచేశారు. 2023లో భారత అధ్యక్షతలో ఆఫ్రికన్ యూనియన్ పూర్తి సభ్యత్వం పొందడం ఈ సదస్సు ప్రాధాన్యాన్ని మరింత పెంచిందన్నారు."ఇది కేవలం దక్షిణాఫ్రికా విషయం మాత్రమే కాదు. మొత్తం ఆఫ్రికా ఖండం నాయకత్వ సామర్థ్యాన్ని ప్రపంచం గుర్తించే వేళ ఇది. మా నాయకత్వం గ్లోబల్ వేదికపై ఎంత దృఢంగా ఉందో ఈ సదస్సు చూపిస్తుంది" అని సూక్లాల్ తెలిపారు. దక్షిణాఫ్రికా ఈ ఏడాది సాలిడారిటీ, ఈక్వాలిటీ, సస్టైనబిలిటీ అనే థీమ్ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రపంచం విభజన దిశగా సాగుతున్న వేళ సమానత్వం, పరస్పర సహకారం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. పేద దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని ప్రధాన ప్రాధాన్యాలు నిర్ణయించామని చెప్పారు. "అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అసమానత పెరుగుతోంది. ఇన్క్లూజివ్ ఎకానమీ, ఉపాధి సృష్టి, పరిశ్రమీకరణ ఇవన్నీ గ్లోబల్ సౌత్కు అత్యంత కీలకం" అని వివరించారు. పేద దేశాల్లో ఆహార భద్రత కీలక సమస్యగా మారిందని, దానిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, డేటా గవర్నెన్స్ వంటి అంశాలు కూడా అజెండాలో ఉన్నాయని చెప్పారు. ఆఫ్రికా దేశాల్లో ఋణభారం పెరుగుతుండటంతో డెట్ సస్టైనబిలిటీపై కూడా దేశాలు చర్చించనున్నాయని వెల్లడించారు. "ఈ అంశాలన్నింటిపై ఇప్పటికే సానుకూల పురోగతి కనిపిస్తోంది. నాయకులు చర్చించిన తర్వాత ముఖ్య అంశాలపై ఏకాభిప్రాయం రావాలని ఆశిస్తున్నాం" అని ఆయన చెప్పారు. ఈ నెలలో దక్షిణాఫ్రికాలో జరగనున్న జీ-20 లీడర్స్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.

# బిజేపిది రిగ్గింగ్ విజయం

**ఎన్?డీఏ విజయంపై ఇండియా కూటమి నేతల రియాక్షన్**



పట్నా: బిహార్?లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ కూటమి డబుల్ సెంచరీతో తిరుగులేని విజయాన్ని సాధించింది. 202 సీట్లు తన ఖాతాలో వేసుకోగా మహాగఠ్?బంధన్ 35 స్థానాలకే పరిమితం అయ్యింది. ఈ ఫలితాలపై ఇండియా కూటమి సభ్యులు స్పందించారు. ఘోర ఓటమి తర్వాత రాష్ట్రీయ జనతా దళ్(ఆర్?జేడీ) తొలిసారి స్పందించింది. ఎన్నికల్లో రిగ్గింగ్ అని ఆర్?జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు.

**రాజకీయ ప్రయాణంలో ఓటమి ఓ భాగం : ఆర్‌జేడీ**

రాజకీయ ప్రయాణంలో గెలుపోటములు అనివార్యమని ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించింది. ప్రజాసేవ అనేది నిరంతర ప్రక్రియ అని అంతం లేని ప్రయాణమని తెలిపింది. ఈ ప్రయాణంలో ఎత్తుపల్లాలు సహజమేనని పేర్కొంది. గెలుపులో అహంకారం ఉండదని అలాగే ఓటమి బాధ లేదని వెల్లడించింది. ఆర్?జేడీ అనేది పేదల పార్టీని పేర్కొంది. పేదల తరఫున తమ గొంతుకను వినిపిస్తూనే ఉంటామని ఆర్?జేడీ స్పష్టం చేసింది.

**ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది : తేజస్వీ యాదవ్**

ఈ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఆర్?జేడీ నేత మహాగఠ్?బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఓట్ల డేటాను షేర్? చేస్తూ ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఆర్?జేడీ 1.8 కోట్ల ఓట్లు-25 సీట్లుబీ బీజేపీ 96 లక్షల ఓట్లు-91 సీట్లుబీ జేడీయూ 90 లక్షల ఓట్లు-83 సీట్లు. అధికారం, వ్యవస్థ, ఏజెన్సీలు, డబ్బు బలం ఉంటే రిగ్గింగ్ సాధ్యమే. బిహార్ అంతటా అత్యధిక ఓట్లు సాధించినందున ప్రజల తీర్పు ఇప్పటికీ ఆర్?జేడీ వైపు ఉంది. ఆర్?జేడీ ఈ ఎన్నికల్లో 23శాతం అత్యధిక ఓటు శాతం సాధించింది' అని తేజస్వీ యాదవ్ తెలిపారు.

**ఎన్నికల ప్రారంభం నుంచే అన్యాయం జరిగింది :**

రాహుల్ గాంధీబిహార్? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ మహాగఠ్?బంధన్?ను ఓటు వేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. బిహార్?లో ఈ ఫలితం నిజంగా ఆశ్చర్యకరమైనదని అన్నారు. అన్యాయంగా నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించడం సాధ్యం కాలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ఈ ఫలితాలను లోతుగా సమీక్షిస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**పోరాటం కొనసాగుతోంది : ఖర్గే**

బిహార్ ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే శక్తులపై పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ ఈ ఎన్నికల ఫలితాలను వివరంగా అధ్యయనం చేసి, తగిన వివరణను తరువాత అందిస్తామని పేర్కొన్నారు. ఈ పోరాటం చాలా సుదీర్ఘమైనది, దీన్ని పూర్తి అంకితభావం, ధైర్యం, నిజాయితీతో కొనసాగిస్తామని ఖర్గే అన్నారు.

**ఎన్నికల ఫలితాలు అందరికీ ఓ పాఠం : సీఎం స్టాలిన్**

బిహార్? ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమి ఎంతో నేర్చుకోవాలని సూచించారు. నిర్ణయాత్మక విజయం సాధించిన జేడీయూ అధినేత నీతీశ్‌కుమార్‌కు ఎక్స్ వేదికగా స్టాలిన్ అభినందనలు తెలిపారు. విజయం కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఆర్?జేడీ నేత తేజస్వీయాదవ్‌కు కూడా శుభాకాంక్షలు తెలిపారు. 'సంక్షేమాలు, సామాజిక, సైద్ధాంతిక సంకీర్ణాలు, స్థిరమైన ప్రచారంపై ఎన్నికల ఫలితాలు ఆధారపడి ఉంటాయి. ఇండియా కూటమిలో అనుభవజ్ఞులైన రాజకీయ నాయకులు ఉన్నారు. భవిష్యత్తులో వచ్చే కొత్త రాజకీయ సవాళ్లను పరిష్కరించేందుకు వ్యూహాత్మక ప్రణాళిక వేయగలరు. ఈ ఫలితంలో ఎన్నికల సంఘంపై వచ్చిన ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేయలేం. ఈసీ ప్రతిష్ఠ దిగజారిపోయింది. ఓడిపోయిన అభ్యర్థుల్లో కూడా విశ్వాసాన్ని ప్రేరేపించేలా ఎన్నికల సంఘం ఉండాలి. బిహార్ ఎన్నికల ఫలితాలు అందరికీ ఓ పాఠం' అని సీఎం స్టాలిన్ అన్నారు.

మహాగఠ్‌బంధన్ ఓటమిని విశ్లేషిస్తున్నామని ఎన్?సీపీ శరద్? పవార్ వర్గం నేత సుప్రియా సూలే పేర్కొన్నారు. 'జో జీతా వోహీ సికందర్' అనే డైలాగ్? చెబుతూ నీతీశ్? కుమార్?కు అభినందనలు తెలిపారు

బిహార్? ఎన్నికల ఫలితాలపై శివసేన(యూబీటీ) నేత ప్రియాంకా చతుర్వేది స్పందించారు. ప్రియమైన ప్రతిపక్ష నాయకులారా, అనవసర సలహా: దేశ మహిళలతో మాట్లాడండి. వారు లేకుండా ప్రత్యామ్నాయం సాధ్యం కాదు' అని ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**ఓటమి కారణాలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలి : శశిథరూర్**

ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తన ఓటమికి గల కారణాలను ఆత్మ పరిశీలన చేసుకోవాలని వ్యాఖ్యానించారు. 'కారణాలు వివరంగా అధ్యయనం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉంది. అయితే విపక్ష కూటమిలో మేం సీనియర్ భాగస్వామి కాదు. ఆర్?జేడీ కూడా తన ప్రదర్శనను పరిశీలించుకోవాలి. ఇలాంటి విషయాల్లో మొత్తం కూటమి పనితీరుని పరిశీలించడం చాలా ముఖ్యం. బిహార్ ఫలితాలు తీవ్రంగా నిరాశ పరిచాయి. తప్పు ఎక్కడ జరిగిందో అధ్యయనం చేయాలి. నేను బిహార్‌లో ప్రచారం చేయలేదు. ఎన్నికల ప్రచారానికి నన్ను ఆహ్వానించలేదు' అని శశిథరూర్ పేర్కొన్నారు.

# రాజకీయాల నుంచి తప్పుకున్న లాలూ కుమార్తె

- కుటుంబంతోనూ సంబంధాలు కట్?!
- ఎక్స్? వేదికగా రోహిణి ఆచార్య వెల్లడి



పట్నా : బిహార్? అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్?జేడీ ఘోర ఓటమి పాలైంది. ఈ క్రమంలోనే ఆర్?జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణీ ఆచార్య చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆచార్య రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

'నేను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నా. నా కుటుంబంతో కూడా సంబంధాలు తెంచుకుంటున్నా. సంజయ్ యాదవ్, రమీజ్ అలామ్ ఇచ్చిన సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకుంటున్నా. అన్ని విమర్శలకు నేను బాధ్యత వహిస్తా' అని రోహిణి పోస్ట్? రాసుకొచ్చారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రులు లాలూప్రసాద్, రబ్రీ దేవీల నాలుగో సంతానం రోహిణి ఆచార్య. ఆమె వృత్తిరీత్యా వైద్యురాలు. లాలూ స్నేహితుడు, రిటైర్డ్ ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి అయిన రాయ్ రణవిజయ్‌సింగ్ కుమారుడు సమరేశ్ సింగ్‌ను ఆమె వివాహం చేసుకొని అమెరికాలో స్థిరపడ్డారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటారు రోహిణి. అంతేకాకుండా రాజకీయ ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు చేస్తుంటారు. అనారోగ్యంతో బాధ పడుతున్న తండ్రికి తన కిడ్నీల్లో ఒకదానిని దానం చేసి తండ్రిపై తనకున్న ప్రేమను చాటుకొని విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నారు. 2024లో తమ కుటుంబానికి కంచుకోట అయిన సరన్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఓడిపోయారు. రోహిణి పోస్ట్?తో లాలూ యాద్ కుటుంబంలో చీలికలు మరింత పెరిగాయి. ఆమె సోదరుడు తేజ్? ప్రతాప్ యావద్ కూడా ఈ ఏడాది ప్రారంభంలో పార్టీ, కుటుంబం రెండింటి నుంచి బయటకు వచ్చారు. ఓ మహిళతో రిలేషన్ షిప్?లో ఉన్నానంటూ తేజ్ ప్రతాప్ ఫేస్?బుక్?లో పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీంతో ఆయన్ను పార్టీ, కుటుంబం నుంచి బహిష్కరించారు. దీంతో తేజ్ ప్రతాప్ కొన్ని రోజులు సైలెంట్?గా ఉన్నారు. కొంతకాలం తర్వాత ఆయన బిహార్?లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించడం ప్రారంభించారు. అందుకోసం 'టీమ్ తేజ్ ప్రతాప్' అనే బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఇప్పుడు తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ స్థాపించిన ఆర్జేడీకి పోటీగా ఒక కొత్త పార్టీని స్థాపించారు. మహువా నియోజకవర్గం నుంచి తాను పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారు. ఆయన మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఈ స్థానం నుంచి లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) అభ్యర్థి సంజయ్ కుమార్ సింగ్, తన సమీప ప్రత్యర్థి ఆర్జేడీకి చెందిన ముకేశ్ కుమార్‌పై 44,997 ఓట్లతో విజయం సాధించారు. మహాగఠ్?బంధన్ ఈ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసింది. కేవలం 35 స్థానాల్లో మాత్రమే ఆ కూటమి ప్రభావం చూపగలిగింది. మహాకూటమిలో అతిపెద్ద పార్టీ అయిన ఆర్?జేడీ 143 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ 24 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. అయితే గుడ్డిలో మెల్ల నయం అన్నట్లుగా మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వీ యాదవ్ రాఘోపూర్‌లో 14వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు. ఆ నియోజకవర్గంలో ఆయనకు ఇది వరుసగా మూడో విజయం కావడం గమనార్హం.

# అల్-ఫలా యూనివర్సిటీ పై ప్రత్యేక నిఘా

న్యూఢిల్లీ : దిల్లీ పేలుడు ఘటనకు సంబంధించి పలు విభాగాలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. ఉగ్ర కుట్రలో హరియాణా ఫరీదాబాద్‌లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండటం, తాజాగా మరో ఇద్దరు వైద్యులను అరెస్టు చేయడంతో విశ్వవిద్యాలయంపై మరింత నిఘా పెరిగింది. ఈ ఇద్దరు ప్రధాన నిందితుడు ఉమర్ నబీకి స్నేహితులని గుర్తించారు. దీంతో క్యాంపస్‌లో భద్రత కట్టుదిట్టం చేయడం తోపాటు ముమ్మర తనిఖీలు చేపట్టారు. తాజా పరిణామాలతో అక్కడ చదువుతున్న వందలాది మంది విద్యార్థులు ఇళ్ల బాట పట్టారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మరో ఇద్దరు అరెస్టు..** దిల్లీ పేలుడు ఘటనలో దర్యాప్తు ముమ్మరం చేసిన దిల్లీ (%ణవశ్రీష్ట్రఱ%) క్రైం బ్రాంచ్ పోలీసులు.. హరియాణాలోని ధౌజ్, నుహ్, సమీప ప్రాంతాల్లో సోదాలు చేశారు. ఈ క్రమంలో దిల్లీ పేలుడుకు కారణమైన కారును నడిపిన డాక్టర్ ఉమర్ నబీ స్నేహితులను (మహ్మద్, ముస్తాకీన్) అరెస్టు చేశారు. వీరిలో ఒకరు వైద్యుడు కాగా మరొకడు చైనాలో ఎంబీబీఎస్ పూర్తిచేసి ఇక్కడ ఇంటర్న్‌షిప్ చేస్తున్నట్లు సమాచారం. ఎర్రకోట సమీపంలో పేలుడు సమయంలో వీరిలో ఒకడు దిల్లీలోనే ఉన్నట్లు గుర్తించారు.

**పారిపోయేందుకు యత్నించి..** లుథియానాకు చెందిన ఓ వ్యక్తిని పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర్ దినాజ్‌పుర్ జిల్లాలో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా ఎన్ఐఏ బృందం అదుపులోకి తీసుకుంది. మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా ఓ కేంద్రం వద్ద అతడిని గుర్తించిన అధికారులు.. వివరాలు అడుగుతున్న సమయంలో పారిపోయేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని డిజిటల్ పరికరాలు, డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అతడు అల్ ఫలా విద్యార్థి అని తేలింది.

**ఖాళీ అవుతున్న క్యాంపస్..** అల్‌ఫలా యూనివర్సిటీలోనూ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. దర్యాప్తు బృందాలు సిబ్బందిని ప్రశ్నించడంతోపాటు రికార్డులను తనిఖీ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. అనుమానిత విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలనూ అధికారులు పరిశీలిస్తున్నారు. తాజా పరిణామాలతో తీవ్ర భయాందోళనలకు గురవుతున్న విద్యార్థులు యూనివర్సిటీని వదిలి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. తరగతుల కొనసాగింపుపై స్పష్టత లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

# బిహార్ లో బీజేపీ యాక్షన్ స్టార్ట్ - రెబల్స్‌పై చర్యలు

**మాజీ మంత్రి ఆర్కే సింగ్, అశోక్ కుమార్ అగర్వాల్, ఉషా అగర్వాల్ పై సస్పెన్షన్ వేటు**



పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, అతిపెద్ద పార్టీగా నిలిచిన బీజేపీ ఇప్పుడు రెబల్స్పై దృష్టి సారించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నేతలపై కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా బిహార్కు చెందిన సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి ఆర్కే సింగ్పై సస్పెన్షన్ వేటు వేసింది. అంతేకాదు శాసనమండలి సభ్యుడు అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్ను కూడా సస్పెండ్ చేసింది. బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇన్ఛార్జ్ అరవింద్ శర్మ శనివారం ఈ మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు."మీరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది క్రమశిక్షణ ఉల్లంఘన కిందకు వస్తుంది. పార్టీ దీనిని తీవ్రంగా పరిగణించింది. దీని వల్ల పార్టీకి నష్టం వాటిల్లింది. అందువల్ల మిమ్మల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం. అయితే మిమ్మల్ని పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో, ఈ లేఖ అందిన వారంలోపు వివరణ ఇవ్వండి." అని బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇన్ఛార్జ్ అరవింద్ శర్మ, పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతానికి సదరు నేతలను సస్పెండ్ మాత్రమే చేశారని, త్వరలో వారిని పార్టీ నుంచి బహిష్కరించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

**సొంత పార్టీపై విమర్శలు**

2024 ఎన్నికల్లో బిహార్లోని అర్రా నియోజక వర్గంలో పోటీ చేసిన ఆర్కే సింగ్ ఓడిపోయారు. అంతకు ముందు ఆయన ఎంపీగా పనిచేశారు. అయితే ఓడిపోయినప్పటి నుంచి ఆయన బీజేపీకి, ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శలు చేస్తూ వచ్చారు. ముఖ్యంగా ఎన్డీఏ నాయకత్వాన్ని, పార్టీ మిత్రపక్షంలోని అభ్యర్థుల విశ్వసనీయతను ప్రశ్నించారు. మరీ ముఖ్యంగా బిహార్ ఉపముఖ్యమంత్రి, బీజేపీ పార్టీ నేత అయిన సామ్రాట్ చౌదరిని లక్ష్యంగా చేసుకున్నారు. ఆయన విద్యార్హతలపై అనేక సందేహాలు ఉన్నాయన్నారు. అలాగే బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్పైనా అవినీతి ఆరోపణలు చేశారు. సామ్రాట్ చౌదరి, జైస్వాల్ ఇద్దరూ కూనీకోరులను ఆరోపించారు. ఈ కళంకిత అభ్యర్థులను దూరంగా ఉంచాలని ప్రజలను కోరారు. అలాగే 'జేడీయూ పార్టీకి చెందిన అనంత్ సింగ్కు ఓటు వేయడం కంటే గుప్పెడు నీటిలో మునిగి చనిపోవడం మంచిదని' వ్యాఖ్యానించారు. ఈ విధంగా ఆర్కే సింగ్ సొంత పార్టీకి పక్కలో బల్లెంలా తయారయ్యారు. అయినప్పటికీ, తాజా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి, ముఖ్యంగా బీజేపీ అఖండ విజయం సాధించాయి. అంతేకాదు సామ్రాట్ చౌదరి (బీజేపీ), అనంత్ సింగ్ (జేడీయూ) ఇద్దరూ తమ తమ స్థానాల్లో గెలుపొందడం గమనార్హం.

ఆర్కే సింగ్ బిహార్కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన మన్మోహన్ సింగ్ హయాంలో హోం కార్యదర్శిగా పనిచేశారు. 2013లో ఆయన బీజేపీలో చేరారు. 2014, 2019ల్లో ఆయన అర్రా నుంచి రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2017లో ఆయన మోదీ 1.0 క్యాబినెట్లో విద్యుత్ శాఖామంత్రిగా పనిచేశారు. అయితే 2024 లోక్సభ ఎన్నికల్లో ఆయన ఆర్రాలో ఓడిపోయారు.

**అశోక్ కుమార్, షా అగర్వాల్ సస్పెండ్**

తాజా ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి తార్ కిశోర్ ప్రసాద్పై, వీఐపీ పార్టీ అభ్యర్థిగా సౌరవ్ అగర్వాల్ పోటీ చేశారు. దీనితో తన కుమారుడైన సౌరవ్ తరఫున బీజేపీ ఎమ్మెల్సీ అశోక్ కుమార్ అగర్వాల్ ప్రచారం నిర్వహించారు. దీనితో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఆయనను సస్పెండ్ చేస్తూ బీజేపీ షో-కాజ్ నోటీసులు జారీ చేసింది. అలాగే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్పై కూడా బీజేపీ సస్పెన్షన్ వేటు వేసింది.

# '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

**లేకుంటే పరువు నష్టం దావా వేస్తా' - బీబీసీకి ట్రంప్ షాక్ - ఇప్పటికే క్షమాపణలు చెప్పిన మీడియా సంస్థ**



వాషింగ్టన్ : ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్ఫోర్స్ వన్లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిం దన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు."మేము బీబీసీ మీద దావావేస్తాం. మేము వారిపై 1-5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదా లను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటిం గ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయా లని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్తో మాట్లాడుతాను." అని - డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్ చేసిన క్లిప్పు ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.

**ఇంతకీ ఏమిటీ వివాదం?** ట్రంప్ 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్ లైక్ హెల్' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్ ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది. చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవి, న్యూస్ చీఫ్ డెబోరా టర్నెస్ రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్హౌస్కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.

**చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయ్** ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1-5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.



"జ్ఞానం లేకపోతే స్వేచ్ఛ కూడా రుచి చూపదు."
- కందుకూరి వీరేశలింగం



"ఆశయమే మనిషి జీవితానికి దిక్సూచి."
- రాయప్రోలు సుబ్బారావు



"నీతి నేర్పిన వారిని నీరు వలె గౌరవించు."
- పోతన

# అఖిలపక్షంతో ఢిల్లీ వెళ్లాలి

● బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తాం ● బీసీల న్యాయసాధన దీక్షను విజయవంతం చేద్దాం
● బీసీ జేఏసీ కో-ఆర్డినేటర్ గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని బీసీ జేఏసీ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. 77 సంవత్సరాల స్వాతంత్ర తర్వాత కూడా మెజారిటీ ప్రజలైన బీసీలకు న్యాయం జరగడం లేదు.రాజ్యాంగాన్ని 130 సార్లు సవరణ చేశారు. మెజారిటీ ప్రజలు 56% జనాభా గల బీసీల కోసం ఒక్కసారి కూడా రాజ్యాంగాన్ని సవరించలేకపోవడం దుర్మార్గం. ఇన్నాళ్లు బీసీలను నిర్లక్ష్యం చేశారు. అన్యాయం చేస్తున్నారన్న బీసీలు అనేక పోరాటాలు చేసి బీసీలను 42 శాతం సాధిస్తే కోర్టులలో కేసులు వేసి ఆపవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని , రాష్ట్రంలోని అఖిలపక్షాల తరఫున బీసీ సంఘాల ప్రజాసంఘాల తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేసి, బీసీ రిజర్వేషన్లను భారత రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని ఆయన కోరారు. ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన సంస్థలు కళ్ళు తెరవాలని, బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీలలో చైతన్యం వచ్చింది. పోరాట ప్రతిభ పెరిగింది. ఇప్పుడు సాధించకపోతే ఇంకా ఎప్పుడు సాధించమని హెచ్చరించారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు . స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపునిచ్చాడు. అన్ని జిల్లాలలో, నియోజకవర్గ కేంద్రాలలో బీసీ సంఘాలు, కుల సంఘాలు ప్రజాసంఘాలతో సమావేశం జరిపి కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చాడు. రేపు తలపెట్టిన బీసీల న్యాయసాధన దీక్ష అన్ని పట్టణాల, జిల్లాలల, మండలాల కేంద్రాల్లో నిరాహార దీక్షలు, చేపట్టాలని పిలుపునిచ్చారు.

**బీసీలకు న్యాయం జరగాలిః గుజ్జ సత్యం**

ఈ నేపథ్యంలో గుజ్జ సత్యం మాట్లాడుతూ "తెలంగాణలో బీసీ సముదాయాలు దశాబ్దాలుగా సామాజిక, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా వారికి న్యాయం జరగాలి. కానీ, న్యాయపరమైన అడ్డంకులు వస్తున్నాయి. దీనికి పరిష్కారం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, ఈ చట్టాన్ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడమే. ఇది న్యాయపరమైన సవాళ్ల నుంచి రక్షణ కల్పిస్తుంది" అని పేర్కొన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడం ద్వారా చట్టాలు న్యాయపరమైన పరీక్షకు గురికాకుండా ఉంటాయని, 2007లో సుప్రీంకోర్టు ఐఆర్ కొయెల్హో కేసులో ఇచ్చిన తీర్పు దీన్ని స్పష్టం చేసిందని ఆయన గుర్తు చేశారు.



**సమావేశంలో ఈ తీర్మానాలు ఆమోదించారు :**

1. పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.
2. కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్ మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
3. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.
4. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి "బి.సి యాక్టు"ను పార్లమెంట్ లో తీసుకరావాలి.
5. రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కు పెంచాలి.

ఈ కార్యక్రమం లో గుజ్జ సత్యం ఆధ్వర్యంలో నీల వెంకటేష్, లాల్ కృష్ణ అనంతయ్య, రాజ్ కుమార్,బీంరాజ్,బాణాలు అజయ్, సూర్యనారాయణ పగిల్ల సతీష్, మోడీ రామ్ దేవ్,శివ యాదవ్,ప్రీతం, సూర్యనారాయణ, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, దాసరి. రజిని, శోభ, కే.ప్రణిత. సాయి మహేందర్ కుల్దీప్ సింగ్ అఖిల్ లక్ష్మణ్ శరత్ బాబు రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా

## వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దు నగర సీపీ సజ్జనార్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి : తన పేరుతో సైబర్ నేరగాళ్లు నకిలీ ఫేస్బుక్ ఖాతా సృష్టించారని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ తెలిపారు. ఆపదలో ఉన్నానని.. డబ్బులు పంపాలని మోసపూరిత మెసేజ్లు పంపిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఓ స్నేహితుడు నిజమని నమ్మి రూ.20 వేలు పంపి మోసపోయారని చెప్పారు. డబ్బులు పంపాలని వచ్చే మెసేజ్లను ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద లింక్లు, మెసేజ్లు, వీడియో కాల్స్ వస్తే బ్లాక్ చేయాలని సూచించారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 హెల్ప్లైన్ లేదా వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

● ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా అంతరాయం ● హైకోర్టు వెబ్‌సైట్‌లో బెట్టింగ్ సైట్ ప్రత్యక్షం ● పోలీసులకు ఫిర్యాదు చేసిన హైకోర్టు రిజిస్ట్రార్ ● కేసు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణ హైకోర్టు వెబ్సైట్ హ్యాకింగ్ కలకలం సృష్టించింది. హైకోర్టు వెబ్సైట్లో ఆర్డర్ కాపీలు డౌన్లోడ్ చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా సైట్లో అంతరాయం ఏర్పాడింది. హైకోర్టు సైట్లో ఏకంగా బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమైంది. వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది ఈ విషయం పోలీసులకు తెలియజేశారు. హైదరాబాద్ సైబర్ అభియోగాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హ్యాకర్లు ఎలా యాక్సెస్ చేశారు? సర్వర్లో ఏదైనా లోపాలున్నాయా? అన్న కోణంలో విచారణ జరుగుతోంది. ఈ ఘటనతో కొద్దిసేపు హైకోర్టు వెబ్సైట్ సేవలు అంతరాయం చెందగా, ఆర్డర్ కాపీలు, కేసు వివరాలు తెరవడంలో అవాంతరాలు ఎదురయ్యాయి. సిస్టమ్ సెక్యూరిటీని బలోపేతం చేయడానికి టెక్నికల్ టీమ్స్ చర్యలు ప్రారంభించాయి. ఈ హ్యాకింగ్ కేసు ప్రస్తుతం పెద్ద చర్చనీయాంశంగా మారింది.




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక ఇండియన్ ఫోటో ఫెస్టివల్ (ఐపీఎఫ్) 11వ ఎడిషన్ నవంబర్ 20 నుండి జనవరి 4 వరకు మాదాపూర్లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ లో జరుగనుంది. ఫోటో జర్నలిజం నుండి లలిత కళ వరకు, డాక్యుమెంటరీ నుండి ల్యాండ్స్కేప్ వరకు కేవలం ఒక్క భారతదేశం మే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అద్భుత ఫోటో,డాక్యుమెంటరీ, దృశ్యాలను ఈ

# 20 నుండి ఇండియన్ ఫోటో ఫెస్టివల్

## వేదికగా హైదరాబాద్ మాదాపూర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ

ఇండియన్ ఫోటో ఫెస్టివల్ లో ప్రదర్శించనున్నారు. ఈ సంవత్సరం హైదరాబాద్ లో నిర్వహించే ఐపీఎఫ్ ఎడిషన్లో సోలో ఎగ్జిబిషన్లు, గ్రూప్ షోకేస్లు, ఆర్టిస్ట్ టాక్స్, వర్క్షాప్లు, డాక్యుమెంటరీ ఫిల్మ్ స్క్రీనింగ్లు ఉంటాయి. ఈ ఫోటో ఫెస్టివల్ ఎడిషన్ కోసం ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల నుండి 820 ఎంట్రీలు వచ్చాయి. వీటిని నిష్ణాతులైన జ్యూరీ సభ్యులు – నికోల్ తుంగ్ (ఫోటో జర్నలిస్ట్, అలాగే గురిందర్ ఒసాన్ (ఫోటో ఎడిటర్, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా), సుకృతి అనా స్టానెలీ (క్రియేటివ్ డైరెక్టర్, ది కారవాన్), మాధవన్ పిళ్లై (ఫోటోగ్రాఫర్ క్యూరేటర్) ఫైనలిస్టులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగే ప్రధాన ఫోటో ఎక్జిబిషన్లలో శాశ్వత ముసుగులు – అలెశాంద్రో సెలాంటే (బ్రెజిల్), రెయిన్ డాగ్స్ – రోహిత్ చావ్లా (భారతదేశం), బెటర్ డేస్ – సెంగు కిమ్ (దక్షిణ కొరియా): "స్లో ఫోటోగ్రఫీ, ముర్కీ వాటర్స్– ది కారవాన్ ఎం. పళని కుమార్ (భారతదేశం), సూడాన్: యుద్ధ సమయంలో – గైల్స్ క్లార్క్ (UK): సూడాన్, లింగరింగ్ షాడోస్ – నజానిన్ అలిపూర్ జెడ్డీ (ఇరాన్), స్లాష్ అండ్ బర్న్ – గ్లోరియానా జిమెండాజ్ (కోస్టా రికా), ఫ్రంట్లైన్స్ ఆఫ్ డిగ్నిటీ, షెడెడ్ స్కిన్స్ మరియు ఇతర ప్రేమ కథలు – మేరీలిస్ విగ్నేయు (ఫ్రాన్స్), నో మ్యాన్స్ ల్యాండ్ – ఎల్కే స్కోలియర్స్ (బెల్జియం), టాబూతో వంట – హృదయ సదానంద్ (భారతదేశం) లచే ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.జెన్నిఫర్ ఆల్ఫోన్స్ దర్శకత్వం వహించిన నాగోబా జాతర తో పాటు అనేక అంశాలపై డాక్యుమెంటరీలు ప్రదర్శన ఉంటుంది. నవంబర్ 20 వతేదీ సాయంత్రం 5:30 గంటలకు స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఐపీఎఫ్ 2025 – ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమమే ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలియ చేశారు. ఈ ప్రతిష్టాత్మక లిఇండియన్ ఫోటో ఫెస్టివల్ లో పాల్గొనేందుకు ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఇండియన్ ఫోటో ఫెస్ట్ . కామ్ (www.indianphotofest.com) అనే వెబ్ సైట్ ను సందర్శించాలని జయేష్ రంజన్ ఒక ప్రకటనలో తెలియచేసారు.

# క్రమశిక్షణ, పట్టుదలను నేర్పే పాఠాలే క్రీడలు

## భారత మహిళా క్రికెటర్ త్రిషా




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : "క్రీడలు అనేవి పతకాలు గెలుచుకోవడమే కాదుక్రమశిక్షణ, పట్టుదల, ఆరోగ్యం నేర్పే పాఠాలు కూడా అని విద్యార్థులు గుర్తించాలని భారత మహిళా క్రికెటర్ త్రిషా జి సూచించారు. శనివారం రామంతపూర్ లోని హైదరాబాదు పబ్లిక్ స్కూల్ (హెచ్పీఎస్) తమ 46వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. వివిధ ఇంటర్-హౌస్ అథ్లెటిక్స్ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రేరణాత్మక సందేశాలతో ఈ వేడుక క్రీడాస్ఫూర్తి, సృజనాత్మకత, దేశభక్తిని అద్భుతంగా ప్రతిబింబించింది. ఈ సందర్భంలో విద్యార్థులు ఆకర్షణీయమైన 'ఖేలో ఇండియా' ప్రదర్శనను, "బెండింగ్ స్ట్రైస్, స్ట్రెచింగ్ హ్యాపినెస్" అనే థీమ్తో యోగా రిథమిక్ డిస్ప్లేను అందించారు. అలాగే 'భారతియం' పేరుతో మేపోలుతో యూరోపియన్ జానపద సంప్రదాయాలకు భారతీయ భావవ్యక్తీకరణను చేర్చి, దేశ వైవిధ్యంలో ఐక్యతను ప్రతిబింబించారు. భారత సాయుధ దళాలకు విద్యార్థులు అంకితభావంతో సమర్పించిన ప్రత్యేక నివాళి అందరి హృదయాలను హత్తుకుంది.మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి ,ప్రముఖ క్రికెటర్ త్రిషా జి., అలాగే పోలాండ్ నుండి వచ్చిన స్టూడెంట్ ఎక్స్చేంజ్ డెలిగేట్లు హాజరై వేడుకకు విశేష రంజకతను తెచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. నర్సింహరెడ్డి మాట్లాడుతూ, "ప్రతి పిల్లవాడిలోను ప్రతిభ ఉంటుందిబీ సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఉంటే వారు ప్రకాశిస్తారు" అని అన్నారు. ఆటగాళ్లకు సందేశమిస్తూ భారత మహిళా క్రికెటర్ త్రిషా జి. మాట్లాడుతూ, "క్రీడలు అనేవి పతకాలు మాత్రమే కాదు%"% క్రమశిక్షణ, పట్టుదల, ఆరోగ్యం నేర్పే జీవనపాఠాలు" అని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి కూడా హాజరై మాట్లాడుతూ, "క్రీడలు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి. తరగతి గది నేర్పలేని పాఠాలను మైదానం నేర్పుతుంది. ఈరోజు బాగా ఆడే పిల్లవాడు రేపు మంచి నాయకుడవుతాడు. క్రీడలలో నేర్చుకున్న పాఠాలు జీవితాంతం మార్గనిర్దేశం చేస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో వివిధ క్రీడా విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు, సర్టిఫికేట్లు ప్రదానం చేయడం జరిగింది. మొత్తం హెచ్పీఎస్ కుటుంబానికి ఈ రోజు చిరస్మరణీయంగా నిలిచింది.

# నేడు జాతీయ పత్రికా దినోత్సవం

## ఘనంగా నిర్వహించుకుందామని ఐ అండ్ పీఆర్, మీడియా అకాడమి పిలుపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేడు ఆదివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ మీడియా అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ ప్రెస్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ పాల్గొంటున్నారు. ప్రముఖ సంపాదకులు దేవులపల్లి అమర్, అదే విధంగా పుర ప్రముఖులు, వర్కింగ్ జర్నలిస్టులు హాజరు కానున్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పనిచేయడం ప్రారంభించిన రోజునే నేషనల్ ప్రెస్ డేగా జరుపుకుంటాము. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఒక ప్రత్యేకమైన సంస్థ, పత్రికా స్వాతంత్ర్యాన్ని ఏకైక సంస్థ. 1956లో ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటును చేస్తూ, జర్నలిజంలో వృత్తిపరమైన నీతిని కాపాడుకోవడానికి ఉత్తమ మార్గంగా పరిగణించబడింది. దీని ద్వారా చట్టబద్ధమైన అధికారం కలిగిన సంస్థను ఉనికిలోకి తీసుకురావడం జరిగింది. కావున వర్కింగ్ జర్నలిస్టులు నేడు ఉదయం 10–30 గంటలకు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నందున అందరు పాల్గొనాలని సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ మీడియా అకాడమి శనివారం నాడొక ప్రకటనలో తెలిపింది.

# ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు ● జోడేఘాట్ నుండి సిపిఐ బస్సు యాత్ర ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా శనివారం జోడేఘాట్ నుండి ప్రారంభమైన సిపిఐ బస్సు యాత్ర ఘనంగా ప్రారంభమైంది.ఈ జాతాను కూనంనేని సాంబశివరావు ప్రారంభించి మాట్లాడుతూ దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటు న్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని, ముఖ్యంగా నిరుపేదలైన అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పోరాటాలతో



పేదలకు భూములు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సిపిఐ వందేళ్ళ ఉత్సవాల జాతీయస్థాయి ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ జరగనుందని వారు తెలిపారు.జాతకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలోని మతోన్మాదాన్ని తరిమికొట్టుటకు, సమ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టులు ఏకం కావాలని అన్నారు. ఈ బస్సు జాతాకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంట రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, నాయకులు లక్ష్మీనారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామడుగు లక్ష్మణ్, సిపిఐ ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి బద్రి సాయి,సహాయ కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి, సీనియర్ నాయకులు బద్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (CII) భాగస్వామ్య సదస్సులో మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు, వ్యవసాయ బలోపేతం ద్వారానే పారిశ్రామిక రంగం అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర GSDPలో 35 శాతం ప్రాథమిక రంగం నుంచే వస్తుందనడం ద్వారా వ్యవసాయ ప్రాధాన్యతకు మరోసారి నిదర్శనం లభించిందని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న విప్లవాత్మక మార్పులతో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఫామ్ మెకనైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ల వినియోగం రైతుల ఖర్చులను భారీగా తగ్గించి, లాభదాయకతను పెంచుతోందని వివరించారు. రసాయనాలు లేని సహజ వ్యవసాయ ఉత్పత్తులకు గల డిమాండ్ పెరుగుతుండటంతో, సహజ వ్యవసాయాన్ని

# న్యాచురల్ ఫార్మింగ్‌లో ఏపీకి ప్రపంచ గుర్తింపు

● పరిశ్రమల అభివృద్ధికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం ● విశాఖపట్నంలో సీఐఐ సదస్సు విజయవంతం
● పెట్టుబడిదారుల విశ్వాసానికి కొత్త ఊపిరి ● వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం ముందుచూపుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన న్యాచురల్ ఫార్మింగ్, నేడు ఆంధ్రప్రదేశ్కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించే ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

**సీఐఐ సదస్సు పెట్టుబడుల ప్రవాహానికి శ్రీకారం**

సీఐఐ సదస్సు విజయవంతం కావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖామాత్యులు నారా లోకేశ్ కీలక పాత్ర పోషించారని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు యూఏఈలో, మంత్రి లోకేశ్ లండన్లో పెట్టుబడిదారులతో చేసిన చర్చలు రాష్ట్ర నమ్మకాన్ని పెంపొందించాయని తెలిపారు. రాష్ట్రం మరియు కేంద్రం మధ్య నెలకొన్న సత్సంబంధాల వల్ల పెట్టుబడులకి మరింత అనుకూల వాతావరణం ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం కూడా పలు నిబంధనలను సడలిస్తూ సహకరిస్తోందని చెప్పారు. »One Call - One Deal' భావనతో ప్రభుత్వం పనిచేస్తుండటం వలన పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 'Speed of Doing Business' విధానాన్ని అమలు చేస్తూ కేవలం 45 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే వ్యవస్థ అమల్లోకి వచ్చిందని తెలిపారు.

**రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు.. పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు**

రెండు రోజుల సీఐఐ సదస్సు ఫలితంగా రాష్ట్రంలో రూ. 13 లక్షల కోట్లు పైబడిన పెట్టుబడులు సమకూరగా, 112 ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగడం రాష్ట్ర పురోగతికి శుభ సంకేతమని మంత్రి చెప్పారు. ఈ పెట్టుబడులు ఏపీ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు సృష్టిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం వంటి రంగాల్లో భారీ పెట్టుబడులు రావడం అభివృద్ధికి నాంది పలుకుతుందని వివరించారు. సదస్సుకు రెండు నెలల ముందుగానే సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేసిన ప్రభుత్వ యంత్రాంగాన్ని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.

# జపాన్ నోట...తెలుగు మాట

● తెలుగు వారికి కృతజ్ఞతలు
● భాగస్వామ్య సదస్సులో జపాన్ రాయబారి తెలుగు ప్రసంగం
● తెలుగులో ఇదే నా మొదటి తెలుగు ప్రసంగం ● ట్విట్టర్ వేదికగా భావోద్వేగాన్ని పంచుకున్న జపాన్ రాయబారి ఓనో కీచ్చి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో జరుగు తున్న పెట్టుబడుల సదస్సు వివిధ దేశాల్లోని పెట్టుబడిదారులను ఆకట్టు కోవడమే కాదు. మన తెలుగు భాష కూడా వారిని ఆకట్టుకుంటోంది. ప రాయి దేశస్తులైనా కొంతమంది తెలు గు భాష మాధుర్యాన్ని చవి చూస్తూ సంబరపడిపోతున్నారు. తమకు కష్టమైనా తమ నోట నుంచి కొన్ని తెలుగు పలుకులు పలికి పరమానంద భరితులవుతున్నారు. ఇక జపాన్ దేశ రాయభారి ఓనో కిచ్చీ అయితే ఏకంగా తెలుగులోనే ప్రసంగం ప్రారంభించి అందర్నీ ఆశ్చర్య చకితుల్ని చేశారు. జపాన్ దేశంతో వాణిజ్య సంబంధాలపైన ఆయన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రసంగిస్తూ తెలుగులో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్య చకితుల్ని చేశారు. శుక్రవారం సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్నందుకు నేను చాలా గౌరవంగా భావిస్తున్నాను. ఈ అద్భుతమైన కార్యక్రమం ద్వారా జపాన్ మరియు భారతదేశం కంపెనీల మధ్య పరస్పర సహకారం అందిపుచ్చుకోవడంపై నేను సంతోషిస్తున్నాను అంటూ తెలుగులో మాట్లాడి అందర్నీ ఆశ్చర్య చకితులను చేశారు. అంతే కాదు తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని ఆయన భావోద్వేగభరితంగా తన ట్విట్టర్ ఖాతా ద్వారా కూడా పంచుకున్నారు.

**నన్ను ఆహ్వానించినందుకు మీకు కృతజ్ఞతలు**

అంటూ తెలుగులో ట్వీట్ చేసి, తెలుగులో ఇదే నా మొదటి ప్రసంగమని తెలిపారు. జపాన్ ఏపీల మధ్య వాణిజ్య సంబంధాలు ఈ సదస్సు ద్వారా మరింత బలోపేతమవుతాయని తెలిపారు. స్టీలు, ఫార్మా, రిన్యూవబుల్ ఎనర్జీ, శ్రీసిటీ , టయోమా ప్రీఫెక్చూర్ లాంటి రంగాల్లో వాణిజ్య సహకారం కొనసాగిస్తున్నామని, ఈ సదస్సు ద్వారా జపాన్ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఈ సహకారం మరింత బలోపేతమై మరింతగా కొనసాగుతుందని తెలిపారు.

# యువత ఆలోచనా విధానంలో మార్పు

● కొత్త కంపెనీలు రావడంలో ఏపీ ప్రథమ స్థానం ● వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్న ఏపీ
● ఇండియాస్ స్కేల్ అడ్వాంటేజ్ బిల్డింగ్ గ్లోబల్ చాంపియన్స్‌పై జరిగిన కార్యక్రమం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతదేశ విస్తృత స్థాయి బలం.. ప్రపంచ స్థాయి సంస్థలను నిర్మించడం.. అనే అంశం పై ఐటీ ఈ అండ్ సీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో యువత ఆలోచనా విధానంలో యువత ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు, వైట్ కాలర్ జాబుల మీద దృష్టి నిలిపేవారన్నారు. ప్రస్తుత రాష్ట్ర యువత ఆలోచన విధానంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఐటి ప్రభావంతో యువత ఆలోచనా విధానంలో మార్పులు వస్తున్నాయన్నారు. ఏపీ లో మౌలిక వసతుల కల్పన, కొత్త కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడంలో దేశంలోనే రాష్ట్రం ముండదుగులో ఉందన్నారు. దీనికి సంబంధించి క్రొత్త స్టార్ట్ పాలఏసీలను తీసుకురావడం వల్ల కంపెనీల స్థాపనకు ముందుకు వస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్రంలో కంపెనీలను స్థాపించే వారికి, స్థాపించడానికి ముందు వస్తున్న వారికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు, రాష్ట్రంలో కంపెనీలు వస్తువులను తయారు చేసి, సర్టిఫికేషన్ కొరకు కంపెనీలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానమైన ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ను తయారు చేసే విధానంతో ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్రంలో భారీ స్థాయిలో డేటా అందుబాటులో ఉందని, దానిని ఆధారంగా అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే అవకాశం, వాటికి కావలసిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. దీనికి ఉదాహరణే కరోనా సమయంలో ఎక్కువ మందికి టీకాలు అందించడం జరిగిందన్నారు. సర్వీస్ సెక్టార్ లో కూడా రాష్ట్రంలో ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో రాష్ట్రంలో తయారయ్యే వస్తువులు, సేవలకు మంచి మార్కెట్ ఉంటుందన్నారు.

**కంపెనీల స్థాపనకు ప్రోత్సాహకాలు**

సిఐఐ ఏపీ శాఖ ప్రెసిడెంట్ జీ. మురళీ కృష్ణ ఈ చర్చా కార్యక్రమానికి మోడరేటర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందు చూపుతో కంపెనీల స్థాపనకు అనేక అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సాహకాలు కూడా అందిస్తుందన్నారు. వాటిని ఉపయోగించుకుని కంపెనీలు స్థాపనకు ముందుకు రావలసిన అవసరం



ఉందన్నారు. కంపెనీలు వస్తువుల తయారీ, సర్టిఫికేషన్ లో కూడా పారదర్శక విధానంతో రాష్ట్రం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్. సత్య చక్రవర్తి పరిశ్రమల స్థాపనలో ప్లానింగ్, అంతర్జాతీయంగా మన వస్తువుల ఎగుమతులపై ముందు చూపుతో ముందుకెళ్లాలన్నారు. తుషార్ సింగ్వీ మాట్లాడుతూ కాపిటల్ ఇన్వెస్ట్మెంట్, సర్వీస్ రిలేటెడ్ బిజినెస్ అంశాల పై మాట్లాడారు.

రోహిత్ సర్కార్ మాట్లాడుతూ ఐవోటీ, సెన్సార్ల పై మాట్లాడారు. ఆలూరి శ్రీనివాసరావు క్వాంటమ్ కంప్యూటింగ్ ఆవశ్యకత పై మాట్లాడారు. డాక్టర్ వెంకట రమణ, అవేర్ సీఈఓ ఎలెక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి, తయారీలో ఉన్న ఇబ్బందులను అవి ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు.

# ఏపీలో పెట్టుబడుల పండుగ...
# ఉద్యోగాల వెల్లువ




**విశాఖ సాగర తీరంలో రెండ్రోజుల పాటు జరిగిన 30వ సిఐఐ -భాగస్వామ్య సదస్సు వాలిడిటరీ సెషన్ ముగుస్తుంది. వివిధ దేశాల నుంచి 30కి పైగా మంత్రులు ఈ భాగస్వామ్య సదస్సుకు హాజరైన ఈ సదస్సులో భాగస్వామ్యాలు, పెట్టుబడులు, ఎంవోయూలు ఇలా 67 సెషన్లను రెండ్రోజుల్లో నిర్వహించారు. దావోస్ తరహాలో జరిగిన ఈ సెషన్లను ద్వారా పెట్టుబడులు మాత్రమే కాదు ఆలోచనల్ని కూడా పరస్పరం పంచుకోగలిగామన్నారు సిఎం చంద్రబాబు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. 700కు పైగా బీటూబీ సమావేశాలు జరిగటం విశేషం మరిన్ని వివరాలలోకి వెళితే....**

**అంచనాలకు మించి విశాఖకు తరలి వచ్చిన పారిశ్రామిక వేత్తలు**
**3 రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు...**
**16,13,188 ఉద్యోగాలు... 613 ఎంఓయూలు**
**1 గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయెన్స్**
**పెట్టుబడులను రాబట్టడంలో ముందంజలో ఉన్న "పవర్"**
**12 రంగాల్లో భారీగా పెట్టుబడులు**
**విశాఖ సమ్మిట్ ను బిగ్ హిట్ చేసిన పారిశ్రామిక వేత్తలు**
**విశాఖ సాగర తీరాన పెట్టుబడుల సునామీ**
**ఫలించిన చంద్రబాబు కృషి... భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషి**
**సీఎం సమక్షంలో రూ. 7,63,210 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు**
**మంత్రుల సమక్షంలో రూ. 5,62,506 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు**

విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి... లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూజు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

**అంచనాలకు మించి 30 శాతానికి మించి అదనంగా పెట్టుబడులు**

కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజులకోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొనసాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది.

దేశానికి ప్రధాని మోదీ లాంటి బలమైన నాయకత్వం ఉందని, కేంద్రంలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాలున్నాయని ధీమా వ్యక్తం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగానే ప్రణాళికల్ని పాలసీలను తయారు చేసుకుంటున్నామని తెలిపారు. గడచిన రెండు రోజులుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని తెలిపారు. కార్మిక, ఆర్థిక, ఇన్?ఫ్రా సంస్కరణల్ని పరిశ్రమలకు అనుకూలంగా మార్చామన్నారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతాను ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తుందన్న చంద్రబాబు, దీనికి ప్రభుత్వ హామీ కూడా ఉంటుందని ప్రకటించారు. వచ్చే ఏడాది కూడా పెట్టబడుల సదస్సుకు మీరంతా హాజరు కావాలని ఆహ్వానం పలుకుతున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్?లో తరచూ పర్యటించాలని పారిశ్రామిక వేత్తలందరినీ కోరారు. భాగస్వామ్య సదస్సుకు హాజరైన అతిథులకు ముఖ్యమంత్రి జ్ఞాపికలు అందించారు.

వివిధ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం : అంతకుముందు సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జర్గెన్స్, సీఎస్ కె.విజయానంద్ పాల్గొన్నారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి సాధించి సరఫరా చేయాలనేది కూటమీ ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగామని తెలిపారు. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలని సీఎం చంద్రబాబు కోరారు.




**తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ :**

6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలనే ఆలోచన సాకారం అయ్యిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశమని అభిప్రాయపడ్డారు. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే వ్యయం కాబట్టి ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేశారని గుర్తుచేశారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పని చేస్తుందని లోకేశ్ వివరించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలను కోరారు.

ఈ కేంద్రం కేవలం టెక్నాలజీ కోసం మాత్రమే కాదు, ఇంధన వ్యవస్థల రక్షణ కోసం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని తెలిపారు. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటు చేసుకుంటున్నామని వెల్లడించారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని జెరెమీ జెర్గెన్స్ తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరం అవుతుందన్నారు.

కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో చంద్రబాబు భేటీ : అలాగే సీఐఐ భాగస్వామ్య సదస్సు లో కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని సీఎం కోరారు. విశాఖ -కాకినాడ-భీమునిపట్నం పోర్టుల నుంచి క్రూయిజ్ టూరిజం సేవలు అందించడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా క్రూయిజ్ టెర్మినల్ సౌకర్యాలు, బీచ్ టూరిజం, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌పై కోర్డెలియా క్రూయిజెస్ ఆసక్తి కనబరిచింది. భేటీలో మంత్రి కందుల దుర్గేష్, అధికారులు పాల్గొన్నారు. విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ ననూభాయ్ సంఘానీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు మేలు చేకూరే విధంగా ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ : ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన చేశారు. జేఎస్‌డబ్ల్యుతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కుపూర్తి సహకారం అందిస్తామనిముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వామి కావాలని సీఎం యున్జోకోను కోరారు.

రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి : గ్లోబల్ హాస్పిటాలిటీ రంగంలో ప్రముఖ సంస్థ అట్మాస్ఫియర్ కోర్ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆ సంస్థ దక్షిణాసియా ఎండీ సౌవాగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితో ముఖ్యమంత్రి చంద్ర బాబు చర్చలు జరిపారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హోటళ్ల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్ఫియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్ఫియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గండికోటలో అడ్వంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు ఆలోచన చేయాలని సూచించారు. బొబ్బిలి- విజయనగరం ప్యాలెస్‌లను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై సూచనలివ్వాలని కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్ఫియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు అజేయ్ జైన్, ఆమ్రపాలిలు పాల్గొన్నారు.

**గొట్టిపాటి నాగేశ్వరరావు, ఏబి బ్యూరో ప్రతినిధి - ఒంగోలు**

## రంగాల వారీగా మూడు రోజుల పెట్టుబడులు

విద్యుత్ రంగం - రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు -%2,66,722 మందికి ఉద్యోగాలు
పరిశ్రమలు - రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు - 5,19,083 మందికి ఉద్యోగాలు
మౌళిక వసతులు - రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు - 3,06,649 మందికి ఉద్యోగాలు
ఐటీఈ అండ్ సీ - రూ. 1,59,467 కోట్ల పెట్టుబడులు - 2,96,315 మందికి ఉద్యోగాలు
ఏపీ సీఆర్డీఏ - రూ. 48,711 కోట్ల పెట్టుబడులు - 41,625 మందికి ఉద్యోగాలు
టూరిజం %-% రూ. 21,036 కోట్ల పెట్టుబడులు - 1,05,804 మందికి ఉద్యోగాలు
ఫుడ్ ప్రాసెసింగ్ - రూ. 13,008 కోట్ల పెట్టుబడులు - 47,390 మందికి ఉద్యోగాలు
పట్టణాభివృద్ధి - రూ. 4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు
టెక్స్ టైల్స్ -%రూ. 4,490 కోట్ల పెట్టుబడులు - 8,450 మందికి ఉద్యోగాలు
వైద్యారోగం - 4,208 కోట్ల పెట్టుబడులు - 24000 మందికి ఉద్యోగాలు
విద్యా రంగం - రూ. 4,359 కోట్ల పెట్టుబడులు - 3,000 మందికి ఉద్యోగాలు
ఇతర శాఖలు - రూ. 50,000 కోట్ల పెట్టుబడులు









**ముఖ్యమంత్రి సమక్షంలోనే**

## సగానికి పైగా పెట్టుబడులకు ఒప్పందాలు




మూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగితే...అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్య మంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు... ఇక చివరి రోజున రూ.48,430 కోట్ల మేర ఎంఓయూలు కుదిరాయి. ఇక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా భారీ ఎత్తునే పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తంగా మంత్రులందరూ కలిసి 490 ఎంఓయూల ద్వారా రూ. 5,62,506 కోట్ల మేర పెట్టుబడులు కుదుర్చుకున్నారు.

## 12 రంగాలు... రూ. 13 లక్షల కోట్లు




మూడు రోజుల పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాలు.. భేటీల్లో అటు ముఖ్యమంత్రి.. ఇటు మంత్రులంతా కలిసి చేసుకున్న ఒప్పందాల ద్వారా 12 రంగాలకు పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడుల్లో టాప్-3లో ఇంధన రంగం, పరిశ్రమలు, మౌళిక వసతుల రంగాలు నిలిచాయి. మొత్తంగా రూ. 13.25 లక్షల కోట్ల మేర పెట్టుబడుల్లో అధిక భాగం ఇంధన రంగానికి వచ్చాయి. ఈ రంగంలో రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తర్వాత పరిశ్రమల రంగానికి రూ. 2,80,384 కోట్లు, మౌళిక వసతుల రంగానికి రూ. 2,01,758 కోట్లు వచ్చాయి. ఇక ఉద్యోగాల కల్పనకు సంబంధించి టాప్-3లో పరిశ్రమలు, మౌళిక వసతులు. ఐటీఈ అండ్ సీ రంగాలున్నాయి.








# విజయం అంచున భారత్



సౌతాఫ్రికాతో తొలి టెస్టులో భారత బౌలర్లు మరోసారి సత్తా చాటారు. ప్రొటీస్ జట్టు తొలి ఇన్నింగ్స్లో టీమిండియా పేసర్లు ప్రభావం చూపితే.. రెండో ఇన్నింగ్స్లో స్పిన్నర్లు తిప్పేశారు. ఫలితంగా అరవై పరుగులకే సగం వికెట్లు కోల్పోయిన సౌతాఫ్రికా.. శనివారం ఆట ముగిసే సరికి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. కాగా రెండు టెస్టుల సిరీస్లో భాగంగా భారత్– సౌతాఫ్రికా () మధ్య శుక్రవారం తొలి మ్యాచ్ మొదలైన విషయం తెలిసిందే. కోల్కతా వేదికగా ఈడెన్ గార్డెన్స్ మైదానంలో టాస్ గెలిచిన ప్రొటీస్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. భారత్ బౌలింగ్ చేసింది. పర్యాటక జట్టును తొలి ఇన్నింగ్స్లో 159 పరుగులకే కుప్పకూల్చింది.తొలి ఇన్నింగ్స్లో టీమిండియా పేసర్ల సత్తా టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్ల చెలరేగి ప్రొటీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించగా.. మొహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లు తీశాడు. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ రెండు, అక్షర్ పటేల్ (ఇఖతీ్రాఫ్వశ్రీ) ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్లో ఓపెనర్లు ఐడెన్ మార్క్రమ్ (31), రియాన్ రికెల్టన్ (23).. వియాన్ ముల్డర్ (24), టోనీ డి జోర్జి (24) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు.ఈ క్రమంలో తొలి రోజే బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమిండియా.. శుక్రవారం ఆట పూర్తయ్యేసరికి వికెట్ నష్టానికి 37 పరుగులు చేసింది. ఇక 37/1 ఓవర్నైట్ స్కోరుతో రెండో రోజు ఆట మొదలుపెట్టిన భారత్.. మరో 152 పరుగులు జతచేసి ఆలౌట్ అయింది.

ఓపెనర్ కేఎల్ రాహుల్ (39) టాప్ రన్ స్కోరర్గా నిలవగా.. వాషింగ్టన్ సుందర్ (29), రిషభ్ పంత్ (27), రవీంద్ర జడేజా (27) ఫర్వాలేదనిపించారు. ఫలితంగా 189 పరుగులు చేసిన టీమిండియా.. తొలి ఇన్నింగ్స్లో సౌతాఫ్రికాపై ముప్పై పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించింది. ప్రొటీస్ బౌలర్లలో సైమన్ హార్మర్ నాలుగు వికెట్లు తీయగా.. మార్కో యాన్సెన్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. కేశవ్ మహరాజ్, కార్బిన్ బాష్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.భారత స్పిన్ దెబ్బకు సఫారీలు విలవిల అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన సౌతాఫ్రికాకు ఆది నుంచే భారత స్పిన్నర్లు చుక్కలు చూపించారు. రియాన్ రికెల్టన్ (11)ను కుల్దీప్ యాదవ్ ఎల్బీడబ్ల్యూ చేసి వికెట్ల వేట మొదలుపెట్టగా... జడ్డూ ఐడెన్ మార్క్రమ్ (4), వియాన్ ముల్డర్ (11)లను వెనక్కి పంపి సఫారీలకు కోలుకోలేని షాకిచ్చాడు.అదే విధంగా.. టోనీ డి జోర్జి (2), ట్రిస్టన్ స్టబ్స్ (5) వికెట్లను కూడా జడ్డూ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక వికెట్ కీపర్ కైలీ వెరెన్నె (9)ను అక్షర్ పటేల్ అవుట్ చేయగా.. కుల్దీప్ యాదవ్.. మార్కో యాన్సెన్ (13)ను పెవిలియన్కు పంపించాడు.

**నాలుగేసిన జడ్డూ :** ఫలితంగా శనివారం నాటి రెండో రోజు ఆట పూర్తయ్యేసరికి సౌతాఫ్రికా 35 ఓవర్లలో ఏకంగా ఏడు వికెట్లు కోల్పోయి కేవలం 93 పరుగులు చేసింది. తద్వారా టీమిండియా కంటే కేవలం 63 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. కెప్టెన్ బవుమా 29, కార్బిన్ బాష్ ఒక పరుగుతో క్రీజులో ఉన్నారు.ఇక మూడోరోజైన ఆదివారం ఆటలో ఆరంభంలోనే మిగిలిన మూడు వికెట్లను భారత బౌలర్లు పడగొట్టారంటే.. టీమిండియా ముందు స్వల్ప లక్ష్యమే ఉంటుందని చెప్పవచ్చు. స్పిన్నర్లు ఇదే జోరు కొనసాగిస్తే.. టార్గెట్ వంద కంటే తక్కువగానే ఉండొచ్చు. ఇదిలా ఉంటే.. సఫారీ జట్టు రెండో ఇన్నింగ్స్లో జడేజా నాలుగు వికెట్లతో చెలరేగగా.. కుల్దీప్ యాదవ్ రెండు, అక్షర్ పటేల్ ఒక వికెట్ దక్కించుకున్నారు. బుమ్రా ఇంకా వికెట్ల ఖాతా తెరవలేదు. సిరాజ్ చేతికి ఇంకా బంతి రానేలేదు.కపిల్ మరియు బోథమ్లతో చేరాడు టెస్ట్ క్రికెట్లో 4000 పరుగులు మరియు 300 వికెట్లతో జడేజా చేరాడు, ఇందులో కపిల్ దేవ్, ఇయాన్ డేనియల్ వెట్టోరి ఉన్నారు.

# 14 ఏళ్ల వైభవ్ మెరుపు సెంచరీ

2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో రాజస్థాన్ రాయల్స్తో అద్భుతమైన సీజన్ ఆడిన తర్వాత, వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాడు. దోహాలోని వెస్ట్ ఎండ్ పార్క్ ఇంటర్నేషనల్ స్టేడియంలో యుఎఇతో జరిగిన రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ మ్యాచ్లో 14 ఏళ్ల ఈ యువ క్రికెటర్ 32 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. అతని అద్భుతమైన ఇన్నింగ్స్ భారతదేశం విజయాన్ని సాధించడంలో సహాయపడటమే కాకుండా, సూర్యవంశీ క్రీజులో స్థిరపడిన తర్వాత, అతను మైదానంలోని అన్ని ప్రాంతాలకు బౌలర్లను దెబ్బతీయడం ప్రారంభించాడు మరియు కేవలం 17 బంతుల్లోనే యాభై పరుగులు పూర్తి చేశాడు. ఆ తర్వాత ఎడమచేతి వాటం బౌలర్ కేవలం 15 బంతుల్లోనే తదుపరి 50 పరుగులు చేశాడు.42 బంతుల్లో 144 పరుగులు చేసిన అతని అసాధారణ శతకం జట్టు 297/4 భారీ స్కోరును నమోదు చేయడంలో సహాయపడింది, జితేష్ శర్మ 32 బంతుల్లోనే అజేయంగా 83 పరుగులు చేశాడు.టి20 క్రికెట్లో భారతదేశం తరపున అత్యంత వేగవంతమైన సెంచరీలు చేసిన వారిలో అతని పేరును కూడా నమోదు చేసింది.సూర్యవంశీ సాధించిన రికార్డులు భారత యువ ఆటగాడు చేసిన 32 బంతుల్లోనే సెంచరీతో టి20లో సెంచరీ సాధించిన రెండవ వేగవంతమైన భారతీయుడిగా అతను నిలిచాడు. 2018లో హిమాచల్ ప్రదేశ్తో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ తరపున ఆడుతున్నప్పుడు 32 బంతుల్లోనే సెంచరీ సాధించిన రిషబ్ పంత్తో అతను ఈ ఘనతను పంచుకుంటాడు.టి20 క్రికెట్లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారత బ్యాట్స్మెన్ జాబితాలో ఉర్విల్ పటేల్ మరియు అభిషేక్ శర్మ సంయుక్తంగా ముందున్నారు, ఎందుకంటే వారు 28 బంతుల్లోనే సెంచరీ చేశారు. తన ఇన్నింగ్స్ తో, 2017లో శ్రీలంకపై 35 బంతుల్లోనే సెంచరీ చేసిన రోహిత్ శర్మ రికార్డును కూడా అతను అధిగమించాడు.టీ20 క్రికెట్లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ పేరు మీద ఉంది, అతను గత సంవత్సరం సైప్రస్పై 100 పరుగులు పూర్తి చేశాడు, ఈ ఘనతను అధిగమించడం చాలా కష్టం.భారత్ ఎ జట్టు 148 పరుగుల తేడాతో విజయం సాధించింది భారత్ ఎ జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది మరియు ప్రియాంష్ ఆర్య (10) రూపంలో ప్రారంభంలోనే దెబ్బతింది, కానీ ఆ తర్వాత ఇన్నింగ్స్ మారణహోమానికి సాక్ష్యంగా నిలిచింది. సూర్యవంశీ క్రీజులో స్థిరపడిన తర్వాత, అతను మైదానంలోని అన్ని ప్రాంతాలకు బౌలర్లను దెబ్బతీయడం ప్రారంభించాడు మరియు కేవలం 17 బంతుల్లోనే యాభై పరుగులు పూర్తి చేశాడు. ఆ తర్వాత ఎడమచేతి వాటం బౌలర్ కేవలం 15 బంతుల్లోనే తదుపరి 50 పరుగులు చేశాడు.42 బంతుల్లో 144 పరుగులు చేసిన అతని అసాధారణ శతకం జట్టు 297/4 భారీ స్కోరును నమోదు చేయడంలో సహాయపడింది, జితేష్ శర్మ 32 బంతుల్లోనే అజేయంగా 83 పరుగులు చేశాడు.భారత్ ఎ జట్టు




యుఎఇని 149/7కి పరిమితం చేసింది, గుర్జప్నీత్ సింగ్ మరియు హర్ష్ దుబే వరుసగా మూడు మరియు రెండు వికెట్లు పడగొట్టారు.

# లక్ష్య సేన్ సెమీస్‌లో నిలిచాడు



శనివారం కుమామోటోలో జరిగిన 475,000 విలువ చేసే కుమామోటో మాస్టర్స్ జపాన్ టోర్నమెంట్లో జపాన్కు చెందిన ప్రపంచ 13వ ర్యాంకర్ కెంటా నిషిమోటో చేతిలో మూడు గేమ్ల సెమీఫైనల్ ఓటమి తర్వాత స్టార్ ఇండియన్ షట్లర్ లక్ష్య సేన్ తన అద్భుతమైన పరుగును చూశాడు. హాంకాంగ్ ఓపెన్లో రన్నరప్గా నిలిచి తిరిగి ఫామ్ను కనుగొన్న ఏడో సీడ్ సేన్, 77 నిమిషాల పోరాటంలో ఆరవ సీడ్ నిషిమోటో చేతిలో 19-21 21-14 12-21 తేడాతో ఓడిపోయాడు. 2021 ప్రపంచ ఛాంపియన్షిప్ కాంస్య పతక విజేత సేన్, 3-2 హెడ్-టు-హెడ్ ఆధిక్యంతో మ్యాచ్లోకి ప్రవేశించాడు కానీ ఈ సంవత్సరం ప్రారంభంలో ఇండోనేషియా మాస్టర్స్లో వారి మునుపటి మ్యాచ్ను కోల్పోయాడు. కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్ ప్రారంభ ఆటలో ఎదురుదెబ్బ నుండి కోలుకుని నిర్ణయాత్మక ఆటగాడిని బలవంతం చేశాడు కానీ మూడవ గేమ్లో పూర్తిగా భిన్నంగా కనిపించాడు.ఇద్దరు సమాన-సరిపోలిక ఉన్న ఆటగాళ్ల మధ్య జరిగిన ఘర్షణలో, ర్యాలీలలో స్థిరంగా ఉండటం మరియు లోపాలను తొలగించడం గురించి. లక్ష్య ప్రారంభంలోనే ఆ విజయాన్ని సాధించి, 8-3 ఆధిక్యంలోకి వెళ్ళాడు, కానీ నిషిమోటో వరుసగా ఏడు పాయింట్లు సాధించి 10-9 ఆధిక్యంలోకి వెళ్ళాడు. జపాన్ ఆటగాడు ఒకసారి గోల్ చేశాడు కానీ సెన్ గోల్ చేయడంతో స్వల్ప ఆధిక్యంలో ఉన్నాడు.నిషిమోటో చేసిన పదునైన స్మాష్లు లక్ష్యను ఇబ్బంది పెట్టాయి, అతను 15-13తో ముందుకు సాగాడు. భారత ఆటగాడు లూజ్ నెట్ షాట్పై దూసుకెళ్లి 14-15తో స్కోరును సాధించి, క్రిస్-క్రాస్ రిటర్న్ చేసి స్కోరును సమం చేశాడు. సెన్ 17-16తో ఆధిక్యంలోకి వెళ్ళాడు, కానీ కొద్దిసేపు నెట్లోకి రెండు షాట్లతో జారిపోయాడు. అతని తదుపరి ప్రయత్నం ఒక విస్కర్ తేడాతో లైన్ను కోల్పోయే ముందు ఉరుములతో కూడిన స్ట్రెయిట్ స్మాష్ 18-18తో నిలిచింది.నిషిమోటోకు రెండు గేమ్ పాయింట్లు లభించాయి. లక్ష్య మళ్ళీ నెట్ కొట్టే ముందు అతను ఒక స్మాష్ను వైడ్ చేశాడు, ప్రారంభ గేమ్ను జపనీస్కు అప్పగించాడు.లక్ష్య 1-5 తేడాతో వెనుకబడిపోయాడు, కానీ ర్యాలీలను నెమ్మదించాడు మరియు నిషిమోటో శారీరకంగా ఇబ్బంది పడటం ప్రారంభించడంతో పాయింట్ల పరుగును కలిపి 8-7 ఆధిక్యంలోకి వెళ్ళాడు. భారత ఆటగాడు చివరి తొమ్మిది పాయింట్లలో ఎనిమిది పాయింట్లను మూడు పాయింట్ల పరిపుష్టితో బ్రేక్లోకి తీసుకెళ్లాడు, పదునైన క్రాస్-కోర్ట్ స్మాష్తో పరుగును ముగించాడు.ఇద్దరు ఆటగాళ్లు ఒకరినొకరు అధిగమించాలని చూశారు మరియు లక్ష్య తన ఆధిక్యాన్ని కొనసాగించాడు, సున్నితమైన నెట్ ప్లే, స్మాష్లు మరియు బలమైన రక్షణ మిశ్రమంతో 16-13కి చేరుకున్నాడు. నిషిమోటో తడబడటంతో, సేన్ 20-14 ఆధిక్యానికి చేరుకున్నాడు మరియు జపనీస్ ఆటగాడు చాలాసేపు ముందుకు సాగడంతో మ్యాచ్ను సమం చేశాడు.కోర్టులో తనకు ఇష్టమైన వైపు తిరిగి వచ్చిన నిషిమోటో పదునైన, దాడి చేసే రిటర్న్లతో తన లయను తిరిగి కనుగొన్నాడు. లక్ష్య జారిపడి డిఫెన్సివ్ రిఫ్లెక్స్ డైవ్ సమయంలో షటిల్ను వైడ్ చేసిన తర్వాత అతను 5-2కి చేరుకున్నాడు. లక్ష్య దానిని తిరిగి పొందే ప్రయత్నంలో పూర్తి పైరౌట్ చేసినప్పటికీ పాయింట్ను కాపాడుకోలేకపోయినప్పటికీ, ఒక అద్భుతమైన బాడీ స్మాష్ నిషిమోటోను 7-3కి నెట్టింది. భారత ఆటగాడు మరో లాంగ్ రిటర్న్తో స్కోరు 9-5కు చేరుకుంది.జపనీయులు గొప్ప వ్యూహాత్మక అవగాహనను ప్రదర్శించారు, విరామంలో ఖచ్చితమైన క్రాస్-కోర్ట్ స్మాష్ను ఉత్పత్తి చేసి నాలుగు పాయింట్ల ఆధిక్యాన్ని సాధించారు.పునఃప్రారంభంలో, లక్ష్య నెట్లోకి ప్రవేశించాడు, నిషిమోటో మరో రెండు స్మాష్లతో ఆధిక్యాన్ని 14-7కి విస్తరించాడు, ప్రతి పాయింట్ను పిడికిలి పంప్తో జరుపుకున్నాడు. మరో బాడీ స్మాష్, తరువాత లక్ష్య లాంగ్ షాట్, నిషిమోటోకు 17-9కి తీసుకెళ్లింది.చివరికి సెన్ నిషిమోటోకు ఎనిమిది మ్యాచ్ పాయింట్లను అందించాడు, అతను మరో క్లీన్ స్మాష్తో ఫైనల్లో తన స్థానాన్ని ఖరారు చేసుకున్నాడు. శుక్రవారం జరిగిన %ఖూణ% 475,000 కుమామోటో మాస్టర్స్ జపాన్లో అగ్రశ్రేణి భారత షట్లర్ లక్ష్య సేన్ మాజీ ప్రపంచ ఛాంపియన్ సింగపూర్కు చెందిన లోహ్ కీన్ యూపై అనూహ్య విజయాన్ని నమోదు చేసి సెమీఫైనల్కు చేరుకున్నాడు. కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్, ఏడో సీడ్ సేన్, 40 నిమిషాల్లో ప్రపంచ 9వ ర్యాంకర్ లోహ్ను 21-13 21-17 తేడాతో ఓడించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, 13 కెరీర్ సమావేశాలలో ఏడవ విజయంతో సింగపూర్కు చెందిన .

# పంత్ జడేజా భారీ ట్రేడ్




సంజు సామ్సన్ మరియు రవీంద్ర జడేజా మధ్య ఆటగాళ్ల మార్పిడిని రెండు ఫ్రాంచైజీలు, చెన్నై సూపర్ కింగ్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ శనివారం ఉదయం ధృవీకరించాయి. ఒప్పందంలో భాగంగా, రవీంద్ర జడేజా మరియు ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ సామ్ కుర్రాన్ కోసం తమ సేవలను అందిస్తారు, నవంబర్ 15న జరిగే రిటెన్షన్లకు ముందు సంజు సామ్సన్ను కొనుగోలు చేస్తుంది. ముఖ్యంగా, మొత్తం ఎనిమిది మంది ఆటగాళ్ళు తమ జట్లను మార్చుకోబోతున్నారని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు శనివారం ఉదయం ధృవీకరించింది.ఈ సందర్భం వాణిజ్య చరిత్రలో అతిపెద్ద ఆటగాళ్ల కదలికను సూచిస్తుంది, ఎందుకంటే సామ్సన్ చెన్నైకి రూ. 18 కోట్లకు తరలివెళతాడు, ఇది వ్యాపారంలో అతిపెద్ద మొత్తం. గతంలో ముంబై ఇండియన్స్ నుండి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి మారిన కామెరాన్ గ్రీన్కు ట్రేడ్లో చెల్లించిన అత్యధిక మొత్తం 17.5 కోట్లు.11 సీజన్లలో 4,027 పరుగులు చేసిన సామ్సన్, 2024లో 531 పరుగులతో తన కెరీర్లో అత్యుత్తమ సీజన్ను నమోదు చేయడం ద్వారా చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ విభాగానికి మరింత ఊతం ఇస్తుంది. 143 వికెట్లు తీసిన జడేజా, ఈ మూడు టైటిల్ విజేతలకు తన వంతు సహకారాన్ని అందిస్తున్నాడు.ఇతర ధృవీకరించబడిన ట్రేడ్లు లక్నో సూపర్ జెయింట్స్కి మహ్మద్ షమీ: రాబోయే సీజన్లో 10 కోట్లకు భారత పేసర్ మొహమ్మద్ షమీ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడనున్నాడు. 2013లో అరంగేట్రం చేసినప్పటి నుండి ఐదు ఫ్రాంచైజీలలో 119 మ్యాచ్లు ఆడిన ఈ సీనియర్ పేసర్ అనుభవ సంపదను తెచ్చుకున్నాడు. చేరడానికి ముందు, షమీ గుజరాత్ టైటాన్స్ సెటప్లో అంతర్భాగంగా ఉన్నాడు మరియు 2023లో 17 మ్యాచ్లో 28 వికెట్లతో పర్పుల్ క్యాప్ను కైవసం చేసుకున్నాడు.కోల్కతా నైట్ రైడర్స్ నుండి విజయవంతమైన ట్రేడ్ తర్వాత లెగ్-స్పిన్నర్ మయాంక్ మార్కండే తన మాజీ ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ కి తిరిగి వస్తాడు. 30 లక్షలకు కొనుగోలు చేసిన మార్కండే, తన ప్రస్తుత ఫీజుతోనేో చేరతాడు.

# 2026 రిటెన్షన్ గడువు సమీపంలో




డిసెంబర్లో జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 మినీ-వేలానికి ముందు పది ఫ్రాంచైజీలు తమ జట్లను నిర్మించుకోవడానికి సిద్ధమవుతున్నాయి. రాబోయే పోటీ ఎడిషన్ కోసం జట్లు తమ నిలుపుకున్న మరియు విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాలను ప్రకటించడానికి నవంబర్ 15ని గడువుగా పాలక మండలి ప్రకటించింది.టోర్నమెంట్ కోసం వేలం డిసెంబర్ 15న అబుదాబిలో జరగనుంది. గడువు దగ్గర పడుతున్నందున, జట్లు తమ ఆటగాళ్లను నిలుపుకోవడానికి లేదా విడుదల చేయడానికి ఎంపిక చేసుకుంటున్నాయి. దానికి ముందు, ప్రతి జట్టుకు నిలుపుకునే ప్రక్రియ, నియమాలు మరియు వేలం పర్స్ గురించి మీరు తెలుసుకోవలసిన అన్ని వివరాలను ఈ కథనం అందిస్తుంది.ఒక జట్టుకు ఎంత మంది ఆటగాళ్లను నిలుపుకోవడానికి అనుమతి ఉంది మెగా వేలం వలె కాకుండా, ఒక ఫ్రాంచైజ్ తనకు నచ్చినన్ని మంది ఆటగాళ్లను నిలుపుకోవచ్చు లేదా విడుదల చేయవచ్చు. జట్టును నిర్మించడానికి జట్లు తమ ప్రాధాన్యత ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని తమ జట్లను మార్చుకోవచ్చు. ప్రతి ఫ్రాంచైజీ జీతం పర్స్ పరిమితి రూ. 120 కోట్లలోపు ట్రేడ్లు చేయాలి. ప్రతి జట్టు గరిష్టంగా ఎనిమిది మంది విదేశీ ఆటగాళ్లతో సహా 25 మంది విదేశీ ఆటగాళ్లతో కూడిన జట్టును ఏర్పాటు చేసుకోవచ్చు. వాణిజ్య నియమాలు జట్లు ఇతర ఫ్రాంచైజీలతో ఆటగాళ్లను ఒకే లేదా వేర్వేరు విలువలతో ఆటగాళ్ల మార్పిడి రూపంలో వర్తకం చేయవచ్చు. విలువలు మారుతున్న సందర్భంలో, అత్యధిక విలువైన ఆటగాళ్లను స్వీకరించే ఫ్రాంచైజ్ ఆ మొత్తాన్ని సమతుల్యం చేయడానికి కొంత మొత్తాన్ని చెల్లించాలి.రుసుముకు బదులుగా ఒక ఆటగాడిని ఇతర ఫ్రాంచైజీకి మార్పిడి చేసే మొత్తం నగదు ఒప్పందాలు కూడా జరగవచ్చు.ట్రేడ్ విండో వ్యవధి సాధారణంగా సీజన్ ముగిసిన వెంటనే ట్రేడ్ విండో తెరుచుకుంటుంది, ఇది వేలం షెడ్యూల్ చేయడానికి ఒక వారం ముందు వరకు ఉంటుంది. రెగ్యులర్ సీజన్ ప్రారంభానికి ఒక నెల ముందు విండో తిరిగి తెరవబడుతుంది. ముఖ్యంగా, 2026 మినీ-వేలంలో జట్లు కొనుగోలు చేసిన ఆటగాళ్లను వర్తకం చేయలేము. 2026 రిటెన్షన్ లైవ్ స్ట్రీమింగ్ వివరాలు నవంబర్ 15, శనివారం స్టార్ స్పోర్ట్స్లో జరిగే ప్రత్యక్ష కార్యక్రమంలో పది ఫ్రాంచైజీల అన్ని జట్ల అధికారిక నవీకరించబడిన జాబితా ఆవిష్కరించబడుతుంది. దీని ప్రత్యక్ష ప్రసారం చూపబడుతుంది.



అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ సాయిలు కంపాటి.

– మాది వరంగల్ జిల్లా. చిన్నప్పటి నుంచే సినిమాల మీద ఆసక్తి ఉండేది. అప్పుడు 16 టీన్స్, సంపంగి ఇలాంటి మూవీస్ చూసి సినిమాల పట్ల ఆకర్షితుడిని అయ్యాను. సినిమా డైరెక్టర్ ఎవరు, టెక్నీషియన్స్ ఎవరు, వాళ్లు గతంలో ఏ సినిమాలకు వర్క్ చేశారు. ఇలా ప్రతి విషయం గమనించి గుర్తుపెట్టుకునే వాడిని. మా ఊరికి చెందిన స్నేహితుడు ఒకరు అప్పటికే ఇండస్ట్రీకి వచ్చారు. ఆయన నాగార్జున గ్రీకువీరుడు సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో వర్క్ చేసేవారు. సినిమాల పట్ల నా ఆసక్తిని గమనించి ఎంకరేజ్ చేశారు.

# మన నేటివ్ లవ్ స్టోరీతో తెరకెక్కించిన "రాజు వెడ్స్ రాంబాయి"

– బీటెక్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల ప్రయత్నాలు చేసినా, నా మనసంతా సినిమాల వైపే ఉండేది. కొన్ని స్క్రిప్ట్ రెడీ చేసుకోవడం మొదలుపెట్టా. మొదట్లో కమర్షియల్ స్క్రిప్ట్స్ గురించి ఆలోచించినా, ఆ తర్వాత మనదైన నేటివిటీ, మన ఆత్మ ఆ మూవీలో కనిపించాలి అనిపించింది. ఆ తరహా స్క్రిప్ట్స్ రాయడం ప్రారంభించా. డైరెక్టర్స్ వేణు ఊడుగుల, శ్రీకాంత్ అడ్డాల గారి దగ్గర డైరెక్షన్ డిపార్ట్ మెంట్‌లో వర్క్ చేశా. ఒకరోజు వేణు ఊడుగుల అన్నకు "రాజు వెడ్స్ రాంబాయి" కథ చెప్పాను. ఆయనకు బాగా నచ్చింది. ఆ తర్వాత ఒక డెమో షూట్ చేసుకుని రమ్మన్నారు. అది చేశాక. సినిమా అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత ఈటీవీ విన్ వాళ్లు కూడా మా ప్రాజెక్ట్ లో జాయిన్ అయ్యారు.

– ఇది పరువు హత్యకు సంబంధించిన కథ కాదు. కానీ అలాంటిదే. రాజు తన ప్రేయసి రాంబాయిని పెళ్లి చేసుకున్నట్లే ఊహించుకుని రాజు వెడ్స్ రాంబాయి అని రాస్తుంటాడు. ఈ కథలో ప్రేమికులకు ఏం జరిగింది అనేది మాత్రం తెరపైనే చూడాలి. నేను చిన్నప్పుడు ఈ ఘటన గురించి విన్నాను. అప్పట్లో మా దగ్గర సొసైటీలో ఎవరికైనా ఏదైనా గొడవ జరిగితే అన్నలు వచ్చి కొట్టి, బెదిరించి ఆ ఇష్యూను సెటిల్ చేసేవాళ్లు. ఈ కథలో బాధిత కుటుంబం వాళ్లను కలిసి ఇలా సినిమా చేస్తున్నానని అడిగితే, సినిమా చేయి గానీ మా పేర్లు, ఫొటోస్ బయటకు రాకుండా చూడమని కోరారు. 2004లో ఈ ఘటన జరిగింది.

– హీరో అఖిల్ మా వరంగల్ జిల్లా అతనే. ఒక స్నేహితుడి ద్వారా అతని ప్రొఫైల్ చూశాను. రాజు క్యారెక్టర్ కు కావాల్సిన ఈజ్ అఖిల్ లో కనిపించింది. రాంబాయి క్యారెక్టర్ కోసం మాత్రం హీరోయిన్స్ చాలా వెతకాల్సివచ్చింది. హీరోయిన్ ఫాదర్ రోల్ కోసం చైతన్య జొన్నలగడ్డను తీసుకున్నాం. ఆయన మా ఆఫీస్ కు వచ్చినప్పుడు యూఎస్ నుంచి తిరిగివచ్చారు. స్టైల్‌గా ఉన్నా, ఆయనలో ఒక సైక్ లుక్ కనిపించింది. హీరోయిన్ తండ్రిది దివ్యాంగుడి పాత్ర. చైతన్యతో అప్పటికప్పుడు ఒక చిన్న శాంపిల్ సీన్ చేయించాం. బాగా చేశాడు. తీసుకున్నాం. కొన్ని వర్క్ షాప్స్ తర్వాత ఆ క్యారెక్టర్ ను పర్ఫెక్ట్ గా చేశాడు.

# మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు"

## – నిర్మాత మధుర శ్రీధర్

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని సెంటర్స్ నుంచి ఈ సినిమాకు సూపర్ హిట్ టాక్ వస్తోంది. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించారు. "సంతాన




ప్రాప్తిరస్తు" సినిమా బాక్సాఫీస్ సక్సెస్ అందుకున్న నేపథ్యంలో ఈ మూవీ టీమ్ ప్రెస్ మీట్ ద్వారా తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ – మా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అంటూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. ఒక ఎంటర్ టైనింగ్ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతగా ఎదురుచూస్తున్నారో మా సినిమా సక్సెస్ తో అర్థమైంది. ఆయ్, లిటిల్ హార్ట్స్ తర్వాత అలాంటి హోల్ సమ్ ఎంటర్ టైనర్ మా మూవీ అని అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఏరియాల నుంచి మంచి టాక్ ఉంది. నైజాంతో పాటు విజయవాడ, విశాఖ, రాజమండ్రి, ఒంగోలు..ఇలా ప్రతి ఏరియా నుంచి డిస్ట్రిబ్యూటర్స్ ఫోన్స్ చేసి సినిమా బాగుందని చెబుతున్నారు. క్రిటిక్స్ నుంచి రివ్యూస్ చాలా పాజిటివ్ గా వచ్చాయి. ప్రతి రివ్యూలో నటీనటుల గురించి, టెక్నీషియన్స్ పనితనం గురించి ప్రశంసిస్తూ చెబుతున్నారు. విక్రాంత్, చాందినీ చౌదరి కెమిస్ట్రీ బాగుందని, మురళీధర్ గౌడ్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, తాగుబోతు రమేష్..ఇలా మెయిన్ కాస్ట్ అంతా తమ నటనతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాతో నాకు అజయ్ అరసాడ రూపంలో మరో టాలెంటెడ్ టెక్నీషియన్ దొరికాడు. ఆయన ఈ సినిమాకు ఇచ్చిన బీజీఎం ఆకర్షణగా మారింది. సినిమాకు ఎంత పర్ఫెక్ట్ గా ప్రీ ప్రొడక్షన్ చేసుకుంటే ఔట్ పుట్ అంత బాగా వస్తుందని మా "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ మరోసారి ప్రూవ్ చేసింది. వచ్చే మంగళవారం లేదా సక్సెస్ మీట్ ఏర్పాటు చేస్తాం అన్నారు.

# సంగీత్ శోభన్, పల్నాటి సూర్యప్రతాప్ కాంబో

మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ మూవీస్‌తో యూత్ ఆడియెన్స్‌లో తనకుంటూ ఓ స్పెషల్ ఫాలోయింగ్ సంపాదించుకున్న యంగ్ ప్రామిసింగ్ హీరో సంగీత్ శోభన్, ఇటీవల గర్ల్ ఫ్రెండ్ తో సూపర్ హిట్ అందుకున్న నిర్మాత ధీరజ్ మొగిలినేని, న్యూ యాస్పరెంట్ ప్రొడ్యూసర్ గిరిబాబు వల్లభనేని, టాలెంటెడ్ డైరెక్టర్ పల్నాటి సూర్యప్రతాప్ కాంబోలో ఓ క్రేజీ మూవీ రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవంలో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ స్క్రిప్ట్ అందజేయగా , నిర్మాత ఎస్ కేఎన్ ఫస్ట్ క్లాప్ ఇచ్చి మూవీ టీమ్ కు తమ బెస్ట్ విషెస్ అందించారు.ఓ సరికొత్త ట్రెండీ లవ్ స్టోరీతో ఈ సినిమా తెరకెక్కనుంది. ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.3 గా ఈ సినిమా నిర్మాణం కానుంది. ఈ చిత్రాన్ని లక్ష్మీ భూపాల్ రైటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రేజీ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు.






# సనాతన హిందూ ధర్మం శక్తి పరాక్రమం 'అఖండ2'

## – నందమూరి బాలకృష్ణ

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్–ది తాండవం ప్రోమోకు అద్భుతమైన స్పందన వచ్చింది. ముంబైలోని జుహూలోని PVR మాల్‌లో జరిగిన ఈవెంట్ లో పూర్తి పాటను లాంచ్ చేశారు. బాలయ్యకు హై–వోల్టేజ్ సౌండ్ ట్రాక్‌ల అదించే ఎస్.థమన్ 'అఖండ 2' కోసం మరోసారి డివైన్ ఫుల్ సాంగ్ ఇచ్చారు. ఈ పాటలో బాలకృష్ణ అఘోర అవతారంలో, అఘోర మంత్రాలతో దద్దరిల్లుతున్న భారీ ఆలయ ప్రాంగణంలో శివ తాండవం చేయడం గూస్ బంప్స్ తెప్పించింది. ప్రతి ఫ్రేమ్‌లోని డివైన్ ఇంటెన్సిటీ థమన్ ట్రేడ్‌మార్క్ పెర్కషన్– స్కోర్‌తో అదిరిపోయింది. శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ పవర్ ఫుల్ వోకల్స్ పాటకు డివైన్ వైబ్ ని యాడ్ చేశాయి. లిరిసిస్ట్ కళ్యాణ్ చక్రవర్తి శివుని మహోన్నత శక్తిని పదాల్లో అద్భుతంగా మలిచారు. వినగానే గూస్‌బంప్స్ తెప్పించేలా ఈ పాట ఈ ఏడాది అత్యంత ప్రభావవంతమైన డివోషనల్ సాంగ్‌గా నిలిచింది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సి.రాంప్రసాద్, సంతోష్ D Detakae సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, తమ్మిరాజు ఎడిటర్. ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. అఖండ 2: తాండవం డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. నాకు ధన్యమైన జన్మనిచ్చినటువంటి నా తల్లిదండ్రులకు ముందుగా ప్రణామాలు. వారి ఆశీర్వాదంతోనే నేను ఈరోజు మీ ముందు నిలబడి ఉన్నాను. మా నాన్నగారి అడుగుజాడల్లో ముందుకు వెళుతున్నాను. హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందిస్తున్నాను. బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతోమందికి ఉచితవైద్యం అందించడం జరుగుతోంది. ఇంతమంది అభిమానుల్ని పొందడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. 50 ఏళ్లుగా సినీ పరిశ్రమలో కథానాయకుడిగా ఉన్నాను. సెకండ్ ఇన్నింగ్స్ అనేది నా డిక్షనరీలో లేదు. హిందూ సనాతన ధర్మం శక్తి పరాక్రమం అఖండ2లో సినిమాలో చూస్తారు. ధర్మంగా బ్రతకండి సత్యం మాట్లాడండి అన్యాయానికి తలవంచకండి..ఇది అఖండ తాండవం. బోయపాటి గారితో మూడు సినిమాలు చేశాం. సింహ లెజెండ్ అఖండ.. మూడు హ్యాట్రిక్స్. ఇది నాలుగో సినిమా. బోయపాటి నేను ఒకటే వేవ్ లెంత్ లో వర్క్ చేస్తాం. తమన్ తో అఖండ వీరసింహారెడ్డి నేలకొండ భగవంత కేసరి డాకు మహారాజ్ ఇప్పుడు అఖండ2. మాది అద్భుతమైన కాంబినేషన్. కైలాష్ ఖేర్, శంకర్ మహదేవన్ హిందూ సనాతన ధర్మానికి సంబంధించిన ఈ పాటని ఎంతో అద్భుతంగా ఆలపించారు. ప్రతిఒక్కరు తమ పిల్లల్ని తీసుకెళ్లి ఈ సినిమాని చూపించాలి. మన హిందూ సనాతన ధర్మం ఏమిటో చెప్పాలి. బజరంగ్ భాయిజాన్ తర్వాత హర్షాలి ఈ సినిమా చేసింది. ఈ సినిమాలో తనది చాలా కీలకమైన పాత్ర. ఆది పినిశెట్టి అద్భుతమైన నటుడు. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా అనిపించింది. ఆచంట రామ్ గోపి నిర్మాణంలో నాకు ఇది రెండో సినిమా. చాలా మంచి సినిమాలు తీయాలి ఇండస్ట్రీకి కాంట్రిబ్యూట్ చేయాలని తపనతో ఉండే ప్రొడ్యూసర్స్.జార్జియా, మధ్యప్రదేశ్ ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్ లో షూట్ చేసిన సినిమా ఇది. సినిమాని ప్రజెంట్ చేస్తున్న నందమూరి తేజస్విని మా అమ్మాయి. నేను హోస్టుగా చేసిన అన్ స్టాపబుల్ ఇండియాలో నెంబర్ వన్ షో. ఆ షోకి మా అమ్మాయి క్రియేటివ్ కన్సల్టెంట్ గా వర్క్ చేశారు. అఖండ2 చాలా అద్భుతమైన సినిమా. డిసెంబర్ 5న మీ ముందుకు వస్తుంది. ముంబై ఈవెంట్‌లో ఈ సాంగ్‌ని లాంచ్ చేయడం ఇక్కడి నుంచి ప్రమోషన్స్ మొదలు పెట్టడం చాలా ఆనందంగా ఉంది. అందరికీ థాంక్యు. జైహింద్.. జై భారత్.. జై హైందవ సనాతన ధర్మం.

# విజయ్ బుల్గానిన్ కాంబోలో విజన్ సినిమా హౌస్ ప్రొడక్షన్ నెంబర్ 3

కోలీవుడ్‌లో రీసెంట్‌గా 'జో' అంటూ బ్లాక్ బస్టర్ హిట్‌ను అందించిన నిర్మాణ సంస్థ విజన్ సినిమా హౌస్. ఈ సంస్థ నుంచి తదుపరి ప్రాజెక్ట్ ప్రొడక్షన్ నెంబర్ 3ని ప్రారంభించారు. తెలుగు–తమిళ్ అంటూ ద్విభాషా చిత్రంగా రూపు దిద్దుకుంటోంది. 'కోజిపన్నై చెల్లదురై', 'కానా కానమ్ కాలంగల్' వంటి వాటిలో అద్భుతమైన నటనను కనబర్చి



అందరినీ ఆకట్టుకున్న ఏగన్, 'కోర్ట్' చిత్రంతో అందరినీ ఆకట్టుకున్న శ్రీదేవీ, 'మిన్నల్ మురళి' ఫేమ్ ఫెమినా జార్జ్ ఈ చిత్రంలో ప్రముఖ పాత్రల్ని పోషించనున్నారు. ఈ చిత్రం గురించి మేకర్స్ ఈరోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు రీసెంట్ సెన్సేషన్ విజయ్ బుల్గానిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. 'బేబీ', 'కోర్ట్' అంటూ వరుసగా బ్లాక్ బస్టర్, చార్ట్ బస్టర్ మ్యూజిక్‌ను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు మ్యూజిక్ ఇవ్వనున్నారు. 'ఆహా కళ్యాణం' దర్శకత్వం వహించిన యువరాజ్ చిన్నసామి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. 'జో' విజయం తర్వాత విజన్ సినిమా హౌస్ మంచి సబ్జెక్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్ని అందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతుంది. ఈ క్రమంలోనే నిర్మాతలు డా. డి. అరుళనందు, మాథ్యూయో అరుళనందు క్వాలిటీ కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే సినిమాకు సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు.

# '12A రైల్వే కాలనీ' నా క్యారెక్టర్ గుర్తుండిపోతుంది

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12A రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కామాక్షి భాస్కర్ల ఈ సినిమా విశేషాలు పంచుకున్నారు.

**అనిల్ గారు చేసిన ప్రతి సినిమాలో మీరు ఉంటున్నారు కదా?**

పొలిమేరతో మా జర్నీ స్టార్ట్ అయింది. నిజానికి నాకు యాక్టింగ్ తో పాటు రైటింగ్ కూడా ఇష్టం. పొలిమేర జరుగుతున్నప్పుడే డైరెక్షన్ డిపార్ట్మెంట్లో వర్క్ చేస్తానని ఆయనని రిక్వెస్ట్ చేశాను. అలా ఆయన ప్రతి సినిమాలో జర్నీ కొనసాగుతుంది.

పొలిమేర సినిమాలో నా పెర్ఫార్మెన్స్ ని అందరూ అభినందించారు. ప్రత్యేకంగా నాకోసం ఒక పేరాగ్రాఫ్ రాశారు. మంచి పర్ఫార్మెన్స్ ఉన్నప్పుడు ఎందుకు పాత్రలు ఇవ్వకూడదనేది అనిల్ ఉద్దేశం. ఇప్పుడు వరకు చేసింది రెండే సినిమాలు. ఆ రెండు సినిమాల్లో కూడా నేను ఉన్నాను.

**ఈ కథ అనిల్ రాశారు కదా మరి ఎందుకు ఆయన డైరెక్షన్ చేయలేదు?**

పొలిమేర తర్వాత ఆయన కొన్ని ప్రాజెక్ట్స్ కమిట్మెంట్ అయ్యారు. డైరెక్టర్ నాని గారితో పొలిమేర నుంచే మంచి జర్నీ వుంది. అనిల్ గారి సూపర్విజన్ లో నాని డైరెక్ట్ చేయడం జరిగింది. సినిమాని అద్భుతంగా తీశారు.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నరేష్ గారికి జోడిగా కనిపిస్తాను. నా క్యారెక్టర్ పేరు ఆరాధన. నా క్యారెక్టర్ ఎక్కడ నుంచి వచ్చింది ఏం చేస్తుందనేది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. తన పని మీదే శ్రద్ధ పెట్టే క్యారెక్టర్. అలాంటి లైఫ్ లో వచ్చిన ప్రేమ స్టోరీ ఎలా ముందుకెళ్ళింది అనేది చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది.ఆరాధన క్యారెక్టర్ ఈ సినిమాకి చాలా ఇంపార్టెంట్. తన క్యారెక్టర్ లేకపోతే ఈ కథ లేదు. సినిమా చూసిన తర్వాత నా క్యారెక్టర్ గుర్తుండిపోతుంది. అల్లరి నరేష్ గారితో నటించడం అనేది నా కెరియర్‌కి చాలా మైలేజ్ ఇస్తుంది. ఇది మంచి గ్రిప్పింగ్ థ్రిల్లర్ నెక్స్ట్ ఏం జరగబోతుందని ఎక్సైట్మెంట్ ఆడియన్స్‌లో ఉంటుంది.

# 'ఘంటసాల ది గ్రేట్'

## విజయం సాధించాలని కోరుకుంటున్నాను

సినీ సంగీత ప్రపంచంలో ఘంటసాల వేంకటేశ్వరరావు (ఘంటసాల)వారి చరిత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆయన జీవిత చరిత్రను ఆధారంగా చేసుకుని 'ఘంటసాల ది గ్రేట్' అనే మూవీని అన్యుక్త్ రామ్ పిక్చర్స్ సమర్పణలో శ్రీమతి సి.హెచ్. ఫణి గారు నిర్మాణ సారథ్యంలో సి.హెచ్. రామారావు రచన, దర్శకత్వంలో తెరకెక్కించారు. ఈ సినిమాలో కృష్ణ చైతన్య ఘంటసాలగా, మృదుల ఘంటసాల సావిత్రమ్మగా, చిన్న ఘంటసాలగా తులసి మూవీ ఫేమ్ అతులిత నటించగా.. సుమన్ ముఖ్య పాత్రను పోషించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 12న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో శనివారం నాడు ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను ముఖ్య అతిథిగా హాజరైన ఆదిత్య హాసన్ లాంచ్ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో.. దర్శకుడు రామారావు మాట్లాడుతూ .. "నా శిష్యుడు ఆదిత్య హాసన్ నా చిత్ర కార్యక్రమానికి వచ్చి టీజర్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. పాట అని అనగానే అందరికీ ఘంటసాల గుర్తుకు వస్తారు. సింగర్‌గా కంటే ఆయన వ్యక్తిత్వం గురించి అందరికీ తెలియాలని ఈ సినిమాను తీశాను. ఘంటసాల వారి పాత్రను పోషించమని చాలా మంది స్టార్లను అడిగాను. స్వరాభిషేకంలో కృష్ణ చైతన్య గారిని చూసిన తరువాత ఘంటసాల వారిలా కనిపించారు. ఈ మూవీ ప్రివ్యూ చూసిన ప్రతీ ఒక్కరూ భావోద్వేగానికి లోనయ్యారు. డిసెంబర్ 12న ఈ చిత్రం రాబోతోంది. ఈ మూవీ బయటకు రాకుండా చేయాలని కొంత మంది ప్రయత్నిస్తున్నారు. కానీ వారి ప్రయత్నాలన్నీ విఫలం కావాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నాను. ఎన్ని శక్తులు అడ్డ పడినా కూడా డిసెంబర్ 12న ఈ సినిమాను రిలీజ్ చేస్తాను' అని అన్నారు.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044